# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528



ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం, 21 జూలై 2024 | సంపుటి: 17 | సంచిక: 78 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఆషాఢ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 06:00 AM , సూర్యాస్తమయం : 06:51 PM. దిన ఆనందాది యోగము : చత్ర యోగము, ఫలితము: స్త్రీ లాభము, మర్యాద మన్ననలు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## మైక్రోసాఫ్ట్ విండోస్ సమస్యపై" స్పందించిన సత్యనాదెళ్ల

క్రౌడ్ స్ట్రైక్ అప్‌డేట్ చేయడంవల్లే సాంకేతికసమస్యతలెత్తింది

సమస్యను గుర్తించి,సంబంధించి క్రౌడ్ స్ట్రైక్ తోకలిసిపనిచేస్తున్నాం!

టెలికమ్యూనికేషన్,బ్యాంకింగ్‌మీడియా రంగాలపై ఈప్రభావం

ప్రముఖవ్యాపారవేత్తలుకూడా ఈ సమస్యపైఅసంతృప్తివ్యక్తం

సోషల్ మీడియాలోనెటిజన్లు విండోస్ సమస్యపైవిమర్శలు

ప్రముఖ వ్యాపారవేత్తలు కూడా ఈ సమస్యపై అసంతృప్తి వ్యక్తం



ప్రత్యేక ప్రతినిధి ప్రజాజ్యోతి :
మైక్రోసాఫ్ట్ విండోస్ లో తలెత్తిన సాంకేతిక సమస్య కారణంగా ప్రపంచ వ్యాప్తంగా అనేక సేవలు తాత్కాలికంగా నిలిచిపోయిన విషయం తెలిసిందే! కంప్యూటర్లలో బ్లూ స్క్రీన్ ఆఫ్ డెత్ ఎర్రర్ కనిపించడంతో సిస్టంలు షట్‌డౌన్/రీస్టార్ట్ అయ్యాయి. ఈ క్రమంలో క్రౌడ్ స్ట్రైక్ అప్‌డేట్ చేయడంవల్లే సాంకేతిక సమస్య తలెత్తినట్లు మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. ఈ విషయంపై తాజాగా, మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల స్పందించారు. నిన్న క్రౌడ్ స్ట్రైక్ విడుదల చేసిన

మిగతా 12లో..



# రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం

### సివిల్స్ అందుకునే వారికోసం చేయూత

రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం ప్రారంభం

సింగరేణి ఆర్థిక సాయంతో అభ్యర్థులకు భరోసా

ఇకనుంచి ఏటా జూన్‌లో జాబ్ క్యాలెండర్

డిసెబర్ కల్లా అపాయింట్‌మెంట్లు

నిరుద్యోగులకు అండగా నిలవడమే మా లక్ష్యం

సిఎం రేవంత్‌రెడ్డి వెల్లడి



హైదరాబాద్,జూలై 20:
తెలంగాణ ప్రభుత్వం మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. సివిల్స్ అభ్యర్థులకు చేయూతనిచ్చేలా ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందించనున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం'పథకాన్ని ప్రజాభవన్‌లో శనివారం ప్రారంభించారు. ఇందులో భాగంగా సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులకు సింగరేణి సంస్థ ద్వారా రూ.లక్ష ఆర్థిక సాయం అందించనున్నారు. నియామకాల కోసమే తెలంగాణ పోరాటం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. త్యాగాల పునాదులపై తెలంగాణ ఏర్పడిందన్నారు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడ మే ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. అందుకే అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 30వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామన్నారు.

మిగతా 2లో..

## రాజకీయాల్లో ఎన్టీఆర్ ట్రెండ్ సెట్టర్

### సంకీర్ణ రాజకీయాలకు ఆయనే ఆద్యుడు

కష్టాన్ని నమ్ముకునే వారే కమ్మవారు

అమ్మలాగా అన్నం పెట్టి ఆదుకునే గుణం వారిసొంతం

తెలంగాణ అభివృద్ధిలో వారు భాగస్వామ్యం కావాలి

వారికి అన్నివిధాలుగా అండగా ఉంటామన్న సిఎం రేవంత్



హైదరాబాద్,జూలై 20:
రాజకీయాల్లో ఎన్టీఆర్ ఒక బ్రాండ్ క్రియేట్ చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ వల్లనే దేశంలో సంకీర్ణ రాజకీయ శకం మొదలయ్యిందన్నారు. ఎందరో ఆయన నీడలో రాజకీయ జీవితాన్ని పొందారని అన్నారు. హైదరాబాద్ కమ్మ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ దేశానికి సంకీర్ణ రాజకీయాలు ఎన్టీఆర్ నేర్పించారన్నారు. ఎంతో మందిని రాజకీయాలకు పరిచం చేసిన వ్యక్తని అన్నారు. పది మందిని ఆదుకునే

మిగతా 2లో..

# నేడు ఢిల్లీకి సిఎం రేవంత్

రేంద్రోజులపాటు ఢిల్లీలోనే మకాం

కాంగ్రెస్ అగ్రనేతలో చర్చలు

మరోమారు పలువురు కేంద్రమంత్రులతో భేటీ

మంత్రివర్గ విస్తరణపై చర్చ జరిపే అవకాశం

కొత్త పీసీసీ చీఫ్ ఎంపికపై చర్చ!



హైదరాబాద్,జూలై20:
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజుల ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. ఆది, సోమవారాల్లో ఆయన హస్తినలో ఉ ఒడనున్నారు. ఆదివారం మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి రేంవత్ రెడ్డి ఢిల్లీ చేరుకుంటారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనే తలతో పాటు.. పలువురు కేంద్రమంత్రులను రేవంత్ రెడ్డి కలవనున్నారు. ముఖ్యంగా మంత్రివర్గ విస్తరణతో పాటు కొత్త పీసీసీ

మిగతా 12లో..

# మా ఎమ్మెల్యేలను బెదిరించి చేర్చుకుంటున్నారు

## రాష్ట్రంలో రాజ్యాంగంపై దాడి జరుగుతోంది

## నిరుద్యోగ హామీలను తుంగలోతొక్కారు

### గవర్నర్‌కు ఫిర్యాదుచేసిన కేటీఆర్ బృందం



హైదరాబాద్,జూలై 20:
మా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను భయపెట్టి కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్న సంగతి గురించి గవర్నర్‌కు తెలిపామని భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ ఫిరాయింపులు, నిరుద్యోగులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చని అంశంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. కెటిఆర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు శనివారం గవర్నర్ రాధాకృష్ణన్‌ను కలిశారు. ఆ తర్వాత కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగంపై జరుగుతున్న దాడి, ఇతర అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. నిరుద్యోగ యువత, విద్యార్థులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా తుంగలో తొక్కుతోందో ఆయనకు వివరించాం. హామీలు అమలు చేయాలన్న విద్యార్థుల అరెస్టులు, అక్రమ కేసులతో భయానక వాతావారణం సృష్టిస్తున్నారని వివరించామని అన్నారు. గవర్నర్ చాలా సీరియస్‌గా ఈ అంశాలపై స్పందించారు. హోంశాఖ కార్యదర్శిని పిలిచి వివరాలు అడుగు తానని చెప్పారు. మా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను భయపెట్టి కాంగ్రెస్‌లో చేర్చుకున్న సంగతి గురించి

మిగతా 2లో..

## నేడు ఉజ్జయినీ మహంకాళి బోనాలు

అత్యతంత సుందరగా ఆలయ అలంకరణ

భారీగా ఏర్పాట్లుచేసిన అధికారులు

సిసి కెమెరాల ఏర్పాటు..

పటిష్ట బందోబస్తు

హైదరాబాద్,జూలై 20:
ఆదివారం జరుగనున్న సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి బోనాల ఉత్సవాల నేపథ్యంలో ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. గత రెండు మూడు రోజులుగా పలువురు మహిళలు బోనాలతో తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్నారు. తెలంగాణ దశాబ్ది బోనాల

మిగతా 12లో..

# వరద ఉధృతి

### వాయుగుండం ప్రభావంతో విస్తారంగా వర్షాలు

భారీ వర్షాలతో కృష్ణా, గోదావరి నదుల్లో వరద ఉధృతి

ప్రాజెక్టులకు భారీగా వచ్చి చేరుతున్న నీరు

పలు ప్రాంతాల్లో సింగరేణి బోగ్గు ఉత్పత్తికి అంతరాయం

పలు ప్రాంతాల్లో రాకపోకలకు తీవ్ర అంతరాయం

అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు సిఎస్ ఆదేశం

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండం తీరం వైపునకు కదులుతోంది. పూరీ తీరానికి 40 కిలో మీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రకృతమైందని వాతావరణ అధికారులు వెల్లడించారు. ఒడిశా- ఛత్తీస్ గఢ్ మధ్య తీరం దాటే అవకాశం ఉందని వెల్లడించారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.

క్రమంగా పెరుగుతున్న గోదావరి

ఎగవనుంచి భారీగా వస్తోన్న వరదనీరు

లోతట్టు ప్రాంతాల ప్రజల అప్రమత్తం

శ్రీరాం సాగర్‌లోకి భారీగా వరదనీరు

మత్తడి వాగులోకి చేరుతున్న వరద

తాలిపేరు పోటెత్తిన వరద.. భారీగా చేరిన వరదనీరు

జంగటనగరాల్లో ముసురు

అధికారులను అప్రమత్తం చేసిన మేయర్

హైదరాబాద్,జూలై20:
తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణా, గోదావరి నదుల్లో వరద ఉధృతి పెరుగుతూ వస్తోంది. తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురవడంతో వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ప్రాణహిత నది వరద ప్రమాద స్థాయిని దాటి ప్రవాహిస్తోంది. భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. గోదావరి వద్ద నీటమట్టం 30.5 అడుగులకు చేరుకోవడంతో మూడో ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. చర్లలోని తాలిపేరు ప్రాజెక్టు 20 గేట్లు ఎత్తి 66900 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేశారు.

మిగతా 12లో..



## రుణమాఫీపై ఆందోళన వద్దు

అర్హులైన ప్రతిఒక్కరికీ అందచేస్తాం

మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

హైదరాబాద్,జూలై20: ంణమాఫీపై రైతులకు ఎలాంటి అపోహలు వద్దని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. రైతులందరికీ రుణమాఫీ జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి రైతు అకౌంట్ నంబర్లు తమ దగ్గర ఉన్నాయని తెలిపారు. రుణమాఫీ కాని వారికి ఎందుకు కాలేదో..ఎప్పుడు అయితుందో క్లారిటీ ఇస్తామన్నారు. రూ. 2లక్షల రుణమాఫీ అందరికీ అవుతుందని తెలిపారు. ప్రతి రైతు కుటుంబాన్ని రుణవిముక్తి చేస్తామన్నారు. రుణమాఫీపై కొందరు అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. చారిత్రాత్మకమైన కార్యక్రమంపై బురద జల్లొద్దని చెప్పారు.

మిగతా 12లో..

## పాఠశాల పనివేళల్లో మార్పులు

ఉదయం 9నుంచి సాయంత్రం 4.15వరకు టైమింగ్స్

హైదరాబాద్,జూలై 20: తెలంగాణ విద్యాశాఖ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల పని వేళలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు విద్యాశాఖ పనివేళల మార్పు గురించి ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు పని చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇప్పటి వరకు

మిగతా 12లో..

## 23నుంచి బడ్జెట్ సమావేశాలు

అధికారులతో సిఎస్ శాంతికుమారి సమీక్ష

25న కేబినేట్ భేటీ.. బడ్జెట్‌కు ఆమోదముద్ర!



హైదరాబాద్,జూలై20:
ఈ నెల 23 నుంచి బడ్జెట్ సమావేశాలకు ప్రారంభం కానున్న నేపథ్యంలో తెలంగాణ సీఎస్ శాంతికుమారి ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యేలు లేవనెత్తే అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచరంతో సమాధానాలు పంపాలని అధికారులకు

మిగతా 12లో..

# నిరుద్యోగ భృతిపై మోసం

### జాబ్‌క్యాలెండర్ ఊసేలేదు: యువమోర్చా ధర్నాలో కిషన్‌రెడ్డి



హైదరాబాద్,జూలై 20:
నిరుద్యోగ భృతి ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. హైదరాబాద్‌లోని ధర్నా చౌక్‌లో భాజపా యువ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన నిరుద్యోగ మహా ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. రేవంత్‌రెడ్డి జాబ్ క్యాలెండర్ విషయమే మరిచిపోయారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలన్నీ విస్మరించారన్నారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేకతను కూడగట్టుకుంటోందని.. ఆ పార్టీకి ప్రజలందరూ స్వస్తి చెబుతారన్నారు. 'కాంగ్రెస్ నాయకులు ఎవరికి దొరికినంత వారు దోచుకుంటున్నారు. రాష్ట్రంలో విస్తారంగా అవినీతి కొనసాగుతోంది. అధికారాన్ని దుర్వినియోగం చేయడంలో మాత్రమే రాష్ట్రంలో మార్పు వచ్చింది. హామీలన్నీ వంద రోజుల్లో ఎందుకు

మిగతా 12లో..

# సంపాదకీయం

## బడ్జెట్ సమావేశాలు ఆదర్శంగా సాగాలి !

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కాబోతున్నాయి. బడ్జెట్ కేటాయింపులు ఎలా ఉండబోతున్నాయన్న ఆసక్తి నెలకొంది. అయితే గతంలో కన్నా ఇప్పుడు ఏకపక్ష నిర్ణయాలకు ఆస్కారం ఉండకపోవచ్చు. ఇకపోతే ఎన్‌డిఎ భాగస్వాములుగా ఉన్న టిడిపి, బీహార్ జనతాదళ్ వంటి పార్టీలు ప్రజల సంక్షేమం దృష్ట్యా తమ ప్రభావం చూపగలగాలి. మోడీ ఏకపక్ష నిర్ణయాలను అడ్డుకోగలగాలి. ఈ క్రమంలో ఈ సారయినా ప్రజా సమస్యలపై చర్చిస్తారా అన్నది చూడాలి. విపక్షాలు కూడా ఏ మేరకు ప్రతిభావంతంగా సమస్యలపై చర్చకు అవకాశం వచ్చేలా చేస్తాయో చూడాలి. ఇందిరాగాంధీ,పివి నరసింహా రావు, వాజ్‌పేయి హయాంలో సమస్యలపై చర్చించే వారు. గత పదేళ్లుగా ఆ ఆనవాయితీని మోడీ దెబ్బ తీసారు. సమగ్ర చర్చ అన్నదానికి అవకాశం లేకుండా పోయింది. బయట పెద్దపెద్ద మాటలు మాట్లాడు తున్న ప్రధాని మోడీ కూడా మణిపూర్ తదితర అంశాలపై చర్చించాలి. మణిపూర్ దారుణాలతో పాటు,అధిక ధరలు, జిఎస్టీ, రూపాయి పతనంపై చర్చించాలి. నిజానికి ప్రభుత్వాలు చేయాల్సిన పనులు సక్రమంగా చేస్తే సమస్యలు రావు. అలాంటి పనులు చేయడం లేదు. ప్రజల గురించి ఆలోచించడం నేర్చుకోవాలి. ధరల పట్టికలను ముందరేసుకుని, దానిపై పడుతున్న జిఎస్టీ భారాలను చంద్రబాబు, నితీశ్ తదిత రులు చర్చించాలి. సమస్యలను చూస్తే విషయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల తీరు మారాలి. ఏం చేస్తే దేశం బాగుపడుతుందో ఆలోచించే నేతలు లేకుండా పోయారు.పాలకుల్లో చిత్తశుద్ది లోపించింది. రాజకీయంగా తమకు అనుకూలంగా ఉండే నిర్ణయాలు తీసుకోవడంలో చూపించే శ్రద్ద ప్రజల బాగు గురించి ఆలోచన చేయడం లేదు. గత పార్లమెంట్ సమావేశాల తీరు ఇందుకు నిదర్శనంగా చెప్పుకోవాలి. కనీసం ఇప్పుడైనా సమస్యలపై చర్చించాలి. మరింత పట్టుదలగా పనిచేస్తానంటున్న మోడీ ఇప్పుడు సహచర మిత్రులు సలహాలతో ముందుకు సాగాలి. ఏకపక్ష నిర్ణయాలు పక్కన పెట్టాలి. గతంలో కేంద్రంలో ఏ పార్టీ ప్రభుత్వం ఉన్నా సమస్యలపై సమగ్ర చర్చ జరిగేది. సమస్య తీవ్రత దేశానికి తెలిసి వచ్చేది. కానీ గత దశాబ్ద కాలంలో అలాంటి అవకాశం రాకుండా ప్రభుత్వం నిరంకుశంగా ముందుకు సాగింది. బడ్జెట్ కేటాయింపులు మొదలు, చర్చల్లోనూ నిరంకుశంగానే వ్యవహరించారు. ఈ క్రమంలో నిర్మలా సీతారామన్ రాష్ట్రాల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్నారా లేదా అన్నది బడ్జట్ పద్దుల్లో తేలనుంది. విపక్షాలు వివిధ అంశాలపై ఆందోళనకు దిగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఉభయ సభలు వాయిదా పడుతూ వస్తున్న ఆనవాయితీని ఈ సారైనా పక్కన పెడతారా అన్నది చూడాలి. ప్రభుత్వం అన్ని సమస్యలను చర్చిస్తామని అంటున్నందున చర్చలకు అవకాశం ఇవ్వాలి. ప్రధానంగా ధరల పెరుగుదల,జిఎస్టీ వడ్డింపులు,ద్రవ్యోల్బణం పై చర్చకు అవకాశం ఇవ్వాలి. అయితే పార్లమెంట్ రూల్స్ మేరకు ఏ సమస్య అయినా ఓ ఆర్డర్‌లో చర్చించాల్సి ఉంటుంది. ఏదో ఒక రూల్ కింద మాత్రమే సమస్యను ప్రస్తావించాలి. అయితే విపక్షాలు ఆ పనిచేయకుండా గందరగోళంతో బయటకు రావాలని, ఆ పూటకు తమ డ్యూటీ అయిపోయిం దన్న రీతిలో ప్రవర్తించరాదు. విపక్షాలు కూడా రాజకీయ విన్యాసాలు పక్కన పెట్టి సమస్యలపై చర్చకు సహకరించాలి. ప్రభుత్వం కూడా అత్యవసర సమస్యలను గుర్తించి చర్చకు సహకరించడం అలవాటు చేసుకోవాలి. లేకపోతే ప్రభుత్వమే చర్చకు ముందుకు రావాలి. నిర్ణయం ఏదైనా చర్చించి ఎందుకు ఈ నిర్ణయాలు తీసుకున్నామో ప్రజలకు చెప్పాలి. ప్రధానంగా జిఎస్టీతో కలుగుతున్న దుష్పరిణామాలను సమగ్రంగా చర్చించాలి. ఇందుకు విపక్షాలు చర్చకు సన్నద్దంగా ఉండాలి. ఆదాయం కోసం ఇబ్బడిముబ్బడిగా వసూళ్లకు తెగించిన మోడీ సర్కార్ సామాన్యుల గురించి, పేదల గురించి, దేశం గురించి ఆలోచించడం లేదు. నిజంగా సమస్యలను చర్చించి అమలు చేయాలన్న సదాశయం కూడా మోడీలో కానరావడం లేదు. పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టడంలో కేంద్రం ఘోరంగా విఫలం అయ్యిందనడం లో ఎలాంటి సందేహం అక్కర్లేదు. దీని కారణంగా దేశ ప్రజల జీవితాలు అస్తవ్యస్తం అవుతోంది. మోడీ ప్రభుత్వ అసమర్థత నిర్ణయాల కారణంగా దేశంలో నిత్యవసర వస్తువుల ధరలకు రెక్కలు వచ్చాయి. బ్లాక్ మార్కెట్ పెరగింది. బ్యాంకులు దివాళా తీస్తున్నాయి. ఆర్థికరంగం దివాళతో సామాన్యులు సతమతమవు తున్నారు. బ్యాంకుల తీరు కారణంగా సామాన్యులకు సక్రమమైన సేవలు అందడం లేదు. ఎగవేతదారులకు పెద్దపీట వేస్తున్నారు. రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు డబ్బుల పందేరంతో ఖజానాలను దివాళా తీయిస్తున్నారు. దేశంలో ఆహారాధాన్యాల ధరలు పెరుగుతుంటే.. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలోనూ మోడీ ప్రభుత్వం చిత్తశుద్దితో వ్యవహరించడం లేదు.

ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి నిరంకుశంగా వ్యవహరించడం ఏరకమైన పాలన అంటరో తెలియ చేయాలి. ఉత్తరాది రాష్ట్రాల్లో వరదలు ముంచెత్తాయి. యుమునా నది ఉప్పొంగి ఢిల్లీ నగరం వరదలో మునిగి పోయింది. ఇలాంటి సమస్యలను గుర్తించి చర్చించ డం ద్వారా ప్రత్యామ్నాయం ఆలోచన చేయాలి.పెట్రోల్, డీజెల్ ధరలను అదేపనిగా పెంచేయడం ద్వారా సాధారణ ప్రజల జీవితాలను దుర్భరం చేసిన ప్రధాని మోడీ ప్రభుత్వం బియ్యం,పెరుగు వంటి పదార్ధాల పైనా వస్తు, సేవల పన్ను (జిఎస్‌టి) ను విధించి వారిపై అసాధారణమైన జీవన భారాన్ని మోపింది. ఇవన్నీ చర్చనీయ అంశాలే. తాము అద్భుత పాలన అందిస్తున్నామని ప్రకటించు కుంటున్న మోడీ గణం ఇవన్నీ చర్చకు వచ్చేలా చేయాలి. పార్లమెంట్ సమావేశాల ప్రారంభంతో విపక్షాలు సమస్యలపై గళమెత్తడం మొదలెట్టాయి. మోడీ సర్కార్‌కు నిజాయితీ ఉంటే, ఉభయసభల్లో విపక్షాలకు చర్చించే అవకాశం ఇవ్వాలి. కేంద్రం ప్రతిపక్షాల సమస్యలు విని పరిష్కరించడం అలవాటు చేసుకోవాలి. ఎవరు అధికారంలో ఉన్నా చేయాల్సింది ఇదే.

# రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం



మొదటిపేజీ తరువాయి..

గత పదేళ్లలో నిరుద్యోగులకు తీరని నష్టం జరిగిందని అన్నారు. యూపీఎస్సీ తరహాలో టీజీపీఎస్సీని మార్పులు చేశామని తెలిపారు. గ్రూప్స్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించామన్నారు. అంతకుముందు సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి




కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి, సింగరేణి సీఎండీ బలరామ్ పాల్గొన్నారు. ఉద్యోగ నియామకాల కోసమే రాష్ట్రాన్ని సాధించుకున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. విద్యార్థుల త్యాగాలతో రాష్ట్రం ఏర్పడింది. 90 రోజుల్లో 30 వేల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశాం. ఏళ్ల తరబడి ప్రభుత్వ ఉ ద్యోగాలకు ప్రిపేర్ అవుతున్నారు. నిరుద్యోగుల బాధలు మాకు తెలుసు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్స్ ఇచ్చాం. టీజీపీఎస్సీని పునర్‌వ్యవస్థీకరించాం. పరీక్షలు మాటిమాటికి వాయిదా పడటం మంచిదికాదు. అభ్యర్థుల సమస్యలను అర్థం చేసుకుని గ్రూప్-2ను వాయిదా వేశాం. నిరుద్యోగుల సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యం అని సిఎం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తాం. ప్రణాళిక ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తున్నాం. జూన్ 2న నోటిఫికేషన్, డిసెంబర్ 9 లోపు ఉ ద్యోగాలిచ్చేలా జాబ్ క్యాలెండర్ రూపొందిస్తాం. సివిల్స్ అభ్యర్థులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం తరఫున సాయం చేస్తున్నాం.

మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులు కచ్చితంగా జాబ్ సాధించాలి. సివిల్స్ సాధించి మన రాష్ట్రానికే రావాలి. ఐఏఎస్, ఐపీఎస్‌లు మన వారైతే రాష్ట్రానికి మంచి జరుగుతుంది.నోటిఫికేషన్ ఇచ్చి సమయానికి పరీక్షలు నిర్వహించిన దాఖలాలు గత పదేళ్లలో లేవు. అందుకు కారణమేదైనా యువత ఉజ్వల భవిష్యత్ ఆగమైంది. దురదృష్టవశాత్తూ కొన్నేళ్లుగా తెలంగాణలో యువత ఉద్యోగాలకు సన్నద్ధమయ్యేదానికంటే.. పరీక్షల్లో జరిగే నిర్వహణ లోపాలపై కొట్లాడేందుకే వారి సమయం వృథా అయ్యింది. యూపీఎస్సీ ఎప్పుడు పరీక్షలు నిర్వహించినా.. వాటిపై ఆరోపణలు లేవు. అందుకే మేం గతంలో యూపీఎస్సీ ఛైర్మన్‌ను కలిశాం. యూపీఎస్సీ తరహాలో కొన్ని మార్పులు చేసి వెంట వెంటనే నోటిఫికేషన్లు ఇస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. డీఎస్సీ పరీక్షలు కొనసాగుతున్నాయన్నారు.

నిరుద్యోగుల ఇబ్బందులను గుర్తించి గ్రూప్-2 పరీక్ష వాయిదా వేశామని చెప్పారు. ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడమే అని తెలిపారు. పకడ్బందీ ప్రణాళికతో పరీక్షలు సమర్ధవంతంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అసెంబ్లీ సమావేశాల్లోనే జాబ్ క్యాలెండర్ ప్రవేశపెట్టనున్నామని తెలిపారు. ఇక నుంచి ప్రతీ ఏటా మార్చిలోగా అన్ని శాఖలలో ఖాళీల వివరాలు తెప్పించుకుంటామన్నారు. జూన్ 2 లోగా నోటిఫికేషన్ వేసి డిసెంబర్ 9లోగా నియామక ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. మంచి కార్యక్రమాన్ని చేపట్టిన సింగరేణి సంస్థకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. సివిల్స్ అభ్యర్థులను ప్రోత్సహించడానికి ప్రభుత్వ తరఫున సాయం చేస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే జాబ్ క్యాలెండర్ ప్రవేశపెట్టనున్నాం.

మరోవైపు, తెలంగాణ స్కిల్స్ యూనివర్శిటీ ఏర్పాటుపై ఈ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టేందుకు సిద్ధంగా ఉండాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థినీ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగావకాశాలు కల్పించే లక్ష్యంతో ఈ వర్శిటీని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర పరిశ్రమల విభాగం ఢిల్లీ, హర్యానాలో ఉన్న స్కిల్ యూనివర్శిటీలను పరిశీలించి.. స్కిల్ వర్శిటీ నమూనా ముసాయిదా తయారుచేసినట్లు పేర్కొన్నారు. ఫార్మా, కన్‌స్ట్రక్షన్స్, బ్యాంకింగ్ ÷నాన్స్ సర్వీసెస్, ఈ కామర్స్ అండ్ లాజిస్టిక్స్, రిటైల్, యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ గేమింగ్ అండ్ కామిక్స్.. తొలుత ఆరు రంగాల్లో ఉపాధి అవకాశాలున్న కోర్సులు ప్రవేశపెడతారని అన్నారు. తొలి ఏడాది 2 వేల మందితో ప్రారంభించి క్రమంగా ఏడాదికి 20 వేల మందికి ఈ కోర్సుల్లో అడ్మిషన్లు కల్పిస్తారని వివరించారు.

# రాజకీయాల్లో ఎన్టీఆర్ ట్రెండ్ సెట్టర్

మొదటిపేజీ తరువాయి..

జగుణం కమ్మవారిదని చెప్పారు. వారు తమ సమజమైన ఆదుకునే గుణంతో మరింతగా ఎదగాలని ఆకాక్షించారు. తెలంగాణ అభివృద్ధిలో హైదరాబాద్ పురోభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. కష్టపడేతత్వం కమ్మవారిదని, అలా ఎన్నో రంగాల్లో వారు రాణిస్తున్నారని అన్నారు. కమ్మల కష్టానికి గుర్తింపు అవకాశాలు ఉంటాయని చెప్పారు. మట్టి నుంచి బంగారం తీయగల శక్తి కమ్మవారికి ఉందన్నారు. ఎన్టీఆర్ రాజకీయాలకు ఒక బ్రాండ్ అని లీడర్ షిప్ కు ఒక కబ్రాండ్ అని అని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కమ్మ కుటుంబ సభ్యులను ఒక్క దగ్గర చేర్చడం అభినందనీయమని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 2023కి ముందే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయాలని సంకల్పించినట్లు చెప్పారు. ఎన్నికలు, ఇతర పరిస్థితుల వల్ల సాధ్యం కాలేదని పేర్కొన్నారు. 90 రోజుల్లోనే అన్ని



ఏర్పాట్లు చేసుకుని కార్యక్రమం ఘనంగా నిర్వహించారని వివరించారు. కమ్మ అంటే అమ్మలాంటి వారు. అమ్మ బిడ్డ కడుపు చూస్తుంది.. కమ్మవారు వ్యవసాయం చేసి పదిమందికి అన్నం పెడుతున్నారు. వారు కష్టపడి పంటలు పండించాలి..

పది మందికి ఉపయోగపడాలి అనుకుంటారు. నేను ఎక్కడ ఉన్నా... వారు నన్ను ఎంతో ఆదరిస్తారు. అనర్గళంగా మాట్లాడటం ఎన్టీఆర్ నుంచే నేర్చుకున్నా. ఎన్టీఆర్ లైబ్రరీలో చదివిన చదువు మమ్మల్ని ఉన్నత స్థానాలకు తెచ్చిందని రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో కమ్మ భవనం నిర్మాణానికి కేటాయించిన భూమిని అప్పగిస్తామని, నిర్మాణానికి సహకరిస్తామని చెప్పారు.


వివిధ వ్యాపార, వాణిజ్య రంగాల్లో ఉన్నవారు హైదరాబాద్ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు.ఇకపోతే జాతీయ రాజకీయాల్లో తెలుగువారి ప్రభావం పూర్తిగా తగ్గిందని అన్నారు. జైపాల్ రెడ్డి, వెంకయ్యనాయుడు లాంటి వారు లేకపోవడంతో లోటు కొట్టొచ్చినట్లు కనిపిస్తోందన్నారు. ఈ విషయంలో తెలుగు వారంతా నాయకత్వం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి, సీతక్క, నటుడు మురళీ మోహన్ , కాంగ్రెస్ నేత జటట్ఇ కుసుమ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధే ప్రధాన అజెండాగా పోటీపడి పనిచేయాలి

### సమన్వయంలో సమస్యల సాధనకు కృషి
### అమరావతి, పోలవరం సాధనకోసం గట్టిగాపట్టు
### పార్లమెంటరీ పార్టీ సమావేశంలో చంద్రబాబు

అమరావతి,జూలై20( :

ఏపీ అభివృద్ధే ప్రధాన అజెండాగా పోటీపడి పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. ఈనెల 22 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. మంత్రుల నుంచి వివిధ శాఖలకు చెందిన సమాచారం తీసుకుని కేంద్రంతో సంప్రదింపులు జరపాలని సీఎం బాబు సూచించారు. అవసరాన్ని బట్టి రాష్ట్ర మంత్రులను వెంటబెట్టుకుని ఆయా శాఖలకు చెందిన కేంద్ర మంత్రులను కలవాలని ఆదేశించారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టుకు రావాల్సిన నిధులపై భేటీలో చర్చించారు. దిల్లీలో జగన్ ధర్నా చేయనున్నారన్న అంశం భేటీలో ప్రస్తావనకు వచ్చినట్టు సమాచారం. జగన్, అతని పార్టీ గురించి ఆలోచన చేయాల్సిన అవసరం లేదని పలువురు ఎంపీలు అన్నట్టు తెలుస్తోంది. జగన్ గురించి ఒక్క క్షణం ఆలోచించే సమయాన్ని కూడా రాష్ట్రాభివృద్ధి కోసం వెచ్చించాలని ఓ మంత్రి అన్నట్టు తెలిసింది. దిల్లీలో జగనేం చేస్తారో ముఖ్యం కాదని, మనమేం చేయాలనేదే ముఖ్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. కేంద్రంలోని వివిధ మంత్రిత్వ శాఖల నుంచి తెచ్చుకోవాల్సిన నిధులు, వివిధ కేంద్ర పథకాల ద్వారా మరింత ప్రయోజనం పొందేందుకు చేయాల్సిన కృషిపై సీఎం చంద్రబాబు సూచనలు చేశారు. అమరావతి, పోలవరం వంటి ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వ సాయం వంటి అంశాలపై విస్తృత సమన్వయంపై చర్చించారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం కోసం ఒక్కో ఎంపీకి ఇప్పటికే కొన్ని శాఖలు చొప్పున బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. నేటి సమావేశంలో మంత్రులను కూడా ఎంపీలకు సీఎం జతచేయనున్నారు. పార్లమెంటు సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఎంపీలకు చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. జలజీవన్ మిషన్, క్రిషి సించాయీ యోజన కింద మెరుగైన సాయంపై మాట్లాడారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో వివిధ ప్రాజెక్టులకు భూముల కేటాయింపునకు సంబంధించిన పెండింగ్ అంశాల పరిష్కారంపై చర్చించారు. విశాఖ స్టీల్‌ప÷-లాంట్‌ను మళ్లీ గాడిన పెట్టేందుకు చేపట్టాల్సిన చర్యలు, విభజన హామీల్లో భాగంగా రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన వివిధ సంస్థలకు అవసరమైన పూర్తి సదుపాయాలు కల్పించడం తదితర అంశాలపై చంద్రబాబు కీలక సూచనలు, సలహాలు ఇచ్చారు.



# మా ఎమ్మెల్యేలను బెదిరించి చేర్చుకుంటున్నారు

మొదటిపేజీ తరువాయి..

గవర్నర్‌కు తెలిపాం. దీనిపై న్యాయపోరాటం చేస్తున్నామని.. స్పీకర్‌కు కూడా ఫిర్యాదు చేశామని ఆయనకు వివరించాం. ప్రొటోకాల్ ఉల్లంఘనలను కూడా గవర్నర్‌కు వివరించాం అని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు భారాస అండగా అండగా ఉ ంటుందని.. వారికి కాంగ్రెస్ ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చే వరకూ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. కేటీఆర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ ప్రజాప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. రెండు ముఖ్యమైన అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాం. అసెంబ్లీ ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ నేతలు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను గవర్నర్‌కు తెలియజేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను తుంగలో తొక్కుతూ.. అప్రజాస్వామికంగా విద్యార్థులపై దాడులు చేసి కేసు పెడుతున్నట్లు చెప్పాం. విద్యార్థులపై లాఠీలు ఝులిపిస్తూ.. భయానక వాతావరణం సృష్టించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నెలకొన్న ఉ ద్రిక్త పరిస్థితులను యూనివర్సిటీల్లో చూస్తున్నామని కేటీఆర్ తెలిపారు. మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. జాబ్ క్యాలెండర్ అని చెప్పి ప్రకటనలు ఇచ్చారని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాం. కేసీఆర్ హయాంలో జారీ అయిన గ్రూప్-1, 2, 3 నోటిఫికేషన్లు రద్దు చేసి పోస్టుల సంఖ్య పెంచుతామని కాంగ్రెస్ ఇచ్చిన హామీని గుర్తు చేశామన్నారు. ఇప్పటి వరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదు. ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని గవర్నర్‌కు చెప్పామని కేటీఆర్ తెలిపారు. మెగా డీఎస్సీ అని చెప్పారు కానీ వేయలేదు. నిరుద్యోగ భృతి 4 వేలు ఇవ్వలేదు. అన్నింటికి మించి సిటీ సెంట్రల్ లైబ్రరీలో చదువుకుంటున్న విద్యార్థులను బయటకు ఈడ్చుకొచ్చి హింసించారు. ఉస్మానియా యూనివర్సిటీలో హాస్టల్ ఉన్న విద్యార్థులపై దాడులు చేసి అప్రజస్వామికంగా వ్యవహరించారని వివరించి చెప్పామని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎమ్మెల్సీలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్ మీద గెలిచి.. కాంగ్రెస్ టికెట్‌పై పార్లమెంట్‌కు పోటీ చేశారు. మ్మెల్యేలు, ఎమ్మెల్సీల ప్రోటోకాల్ విషయంలో జరుగుతన్న అగౌరవాన్ని కూడా వివరించాం. ఈ విషయంలో ప్రభుత్వానికి లేఖ రాస్తానని గవర్నర్ చెప్పారు. ప్రజాప్రతినిధుల గౌరవానికి భంగం వాటిల్లకుండా చూస్తానని చెప్పారు. భవిష్యత్‌లో ఎలాంటి సమస్యలు వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని గవర్నర్ చెప్పారు. ఇక్కడితో ఆగకుండా రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉండే పెద్దలను కలిసి కాంగ్రెస్ పార్టీ నిర్వాకాన్ని వివరిస్తాం. రాష్ట్రపతిని కూడా కలిసి చెబుతాం. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునే వరకు, గ్రూప్-2, 3 పోస్టులు పెంచేదాకా, నిరుద్యోగులకు న్యాయం జరిగేదాకా ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని, నిరుద్యోగులకు అండగా ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, తలసాని, కాలె వెంకటేశ్,గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ తదితరులు కెటిఆర్ వెంట ఉన్నారు.

## భారీ వర్షాలతో ప్రభుత్వం అప్రమత్తం

### మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి

అమరావతి,జూలై20 :ఏపీలో ఎడతెరపిలేకుండా వర్షాలు కురుస్తున్నాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అల్లాడిపోతున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. మరోవైపై రాష్ట్రంలో భారీగా వర్షాలపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ఎంత విపత్తు వచ్చినా సమర్థవంతంగా ఎదుర్కోవాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తున్నామని మంత్రి తెలిపారు. ఎక్కడా ప్రాణ నష్టం గానీ, ఆస్తి నష్టం గాని జరగకూడదన్నారు. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలోనే మకాం వేసి ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవాలని ఆదేశించారు. బియ్యం, నిత్యవసర సరుకులు, కూరగాయలు, గ్యాస్ తదితర సామాగ్రి సిబ్బందితో రెవెన్యూ అధికారులు సిద్ధం చేసుకోవాలన్నారు. తీర ప్రాంతాలలో, లోతట్టు ప్రాంతాలలో తుఫాన్ రక్షిత భవనాలను సిద్ధం చేసుకుని అవసరమైన బోట్లను సిద్ధం చేస్తున్నామన్నారు. పాము కాటు,విష జ్వరాలు, డయారియా వంటి వాటితో పాటు అన్ని రకాల మందులతో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.పడవలు, వలలు ఇతర పనిముట్లు భద్రపరుచుకోవడంతో పాటు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా మత్స్యశాఖ అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. ముంపు ప్రాంతాల్లో నెలలు నిండిన గర్భిణీ స్త్రీలను, దీర్ఘవ్యాధిగ్రస్తులను గుర్తించి దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రికి చేర్పించేలా ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఏటి గట్ల పటిష్టతకు ఇసుక బస్తాలు, సర్వే బాదులు సామాగ్రిని ముందుగానే సిద్ధం చేసుకోవాలని అధికారులను మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు.

# ఎడతెరిపి లేకుండా వర్షం

పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు

ప్రకాశం బ్యారేజీ నుంచి నీటి విడుదల

పలు జిల్లాల్లో ప్రత్యక్ష చర్యల్లో కలెక్టర్లు

వర్షాలతో పునరావాస గ్రామాల్లో ఆందోళన

వరద ఉధృతి వస్తుందన్న భయంతో జీవనం

అమరావతి,జూలై20( :

గత రెండ్రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు ఏపీలోని పలు జిల్లాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఉమ్మడి విశాఖ జిల్లాను భారీ వర్షాలు ముంచెత్తాయి. విశాఖ జిల్లాలో భారీ వర్షాల కారణంగా విద్యాసంస్థలకు కలెక్టర్ సెలవు ప్రకటించారు. అనకాపల్లి జిల్లాలో కల్యాణపులోవ జలాశయం నీటిమట్టం గరిష్ఠ స్థాయికి చేరింది. జలాశయం రెండు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. తాండవ జలాశయం ప్రస్తుత నీటిమట్టం 365 అడుగులుగా ఉంది. మరోవైపు తాడిగిరి వంతెన పైనుంచి వరద ప్రమాదకరంగా ప్రవహిస్తోంది.

దీంతో 10 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వర్షానికి అనకాపల్లి జిల్లాలో వరినాట్లు కొట్టుకుపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలపై కలెక్టర్ స్వప్నిల్ దినకర్‌తో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడారు. అధికారులంతా అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మత్స్యకారులెవరూ చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. సహాయ చర్యలకు ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని వినియోగించుకోవాలని సూచించారు. ఉమ్మడి విజయనగరం జిల్లాల్లో ఎడతెరిపి లేని వర్షం కురుస్తోంది. భారీ వర్షాలతో పలు ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. జిల్లాలోని విద్యా సంస్థలన్నింటికి సెలవు ప్రకటించారు. అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం రామరాజుపాలెం వద్ద వంతెనపై వరద ప్రవహిస్తోంది. దీంతో కేడీపేట-చింతపల్లి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.రాజవొమ్మంగి మండలం ఎర్రంపాడు వద్ద వరద ఉధృతి పెరిగింది. మరోవైపు వట్టిగెడ్డ జలాశయం పొర్లుకాలువ ఉధృతంగా ప్రవహిస్తోంది. చింతూరు-కుయుగురు మధ్య వంతెన పై నుంచి వాగు ప్రవహిస్తుండటంతో..ఏపీ, ఒడిశా మధ్య రాకపోకలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో ప్రకాశం బ్యారేజ్‌కు భారీగా వరద పోటెత్తింది. బ్యారేజ్ నుంచి కాల్వల ద్వారా 3 వేల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. వర్షాల కారణంగా కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. పులిచింతల ప్రాజెక్టుకు క్రమంగా వరద పెరుగుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 175 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం వంద అడుగులకు చేరుకుంది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు వరి పంట నీటిలోనే నానుతోంది. కోనసీమ, కాకినాడ జిల్లాల్లో 12 వేల హెక్టార్లకుపైగా వరి నాట్లు నీటమునిగాయి. రాజమహేంద్రవరం వద్ద గోదావరిలో వరద ప్రవాహం నిలకడగా ఉంది. ధవళేశ్వరం కాటన్ ఆనకట్ట వద్ద 7.8 అడుగుల నీటిమట్టం కొనసాగుతోంది. తూర్పు, మధ్య, పశ్చిమ డెల్టా కాల్వలకు 1800 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సముద్రంలోకి 3 లక్షల 9 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. తూర్పు గోదావరి జిల్లాలోని గండి పోచమ్మ అమ్మవారి ఆలయం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. అమ్మవారి ఆలయం గోపురం వరకు వరద నీరు చేరింది. అమ్మవారి ఆలయం వద్ద ఇళ్లు పూర్తిగా నీట మునిగాయి. వరద పెరుగుతున్న నేపథ్యంలో అమ్మవారి దర్శనాలు పూర్తిగా నిలిపివేశారు. ఆ ఆలయం నుంచి పాపికొండల విహారయాత్ర నిలిచి పోయింది. గోదావరి, శబరి నదుల ప్రవాహ ఉధృతికి పోలవరం నిర్వాసిత మండలాలైన విఆర్.పురం, చింతూరు, ఎటపాక, కూనవరంలో గ్రామాల ప్రజలు ఆందోళనలో ఉన్నారు. వరద పెరిగితే గతేడాది లాగే మళ్లీ జలదిగ్బంధం తప్పదన్న ఆందోళనలో ఉన్నారు. వరదలకు పోలవరం నిర్మాణంలో లోపాలే కారణమని అంటున్నారు. గతేడాది ఎగువన కురిసిన భారీ వర్షాలకు ఉ ప్పొంగిన గోదావరి పోలవరం నిర్వాసిత మండలాలను నిలువునా ముంచేసింది. గతంలో ఎంత వరద వచ్చినా త్వరగానే తగ్గిపోయేదని ప్రస్తుతం తెలియని పరిస్థితి ఉందని ఎటపాక వాసులు వాపోయారు. వరద ప్రభావం ఇంతలా పెరగడానికి ప్రణాళిక లేని పోలవరం నిర్మాణమే కారణమని బాధితులు అంటున్నారు. ప్రభుత్వం నుంచి అందే సహకారం అంతంత మాత్రంగానే ఉందని ముంపు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి వరద ప్రాంతాల్లోని ముంపుకు గురైన లంక గ్రామాలు, పునరావాస కేంద్రాల్లో సహాయక చర్యలు తీసుకోవాల్సి ఉంది. వరదల కారణంగా అల్లాడుతున్న వారిని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



## రసవత్తరంగా సాగుతున్న రాష్ట్రస్థాయి తైక్వాండో క్రీడా పోటీలు...

బెల్లంపల్లి,జూలై 20(ప్రజా జ్యోతి)

మంచిర్యాల జిల్లా :బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామపంచాయతీలో గల ఆర్ పి గార్డెన్ లో తైక్వాండో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు శనివారం రసవత్తరంగా కొనసాగాయి.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జిల్లపల్లి వెంకటస్వామి ఆధ్వర్యంలో



నిర్వహిస్తున్న పోటీలకు రాష్ట్రంలోని 33జిల్లాలు నుండి వివిధ విభాగాలకు చెందిన సుమారు740మంది క్రీడాకారులు అదేవిధంగా100మంది కోచ్ లు క్రీడ పోటీలను విజయవంతం చేశారు.అండర్ 18,21,22 విభాగాల్లో రెండో రోజు క్రీడాకారులు పోటీల్లో తలపడ్డారు.క్రీడా పోటీలకు హాజరైన క్రీడాకారులకు,కోచ్ లకు అధికారులకు జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత భోజన వసతి సౌకర్యాలు కల్పించారు.ఆదివారం పోటీలు బహుమతుల ప్రధానోత్సవానికి బెల్లంపల్లి,చెన్నూరు ఎమ్మెల్యేలు గడ్డం వినోద్,గడ్డం వివేక్ లు హాజరై బహుమతులు అందజేయనున్నారు.అదేవిధంగా రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఈనెల 27నుండి 31వరకు జార□ండ్ లో జరిగే జాతీయస్థాయిలో పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

## ముదిరాజ్ మహాసభ డిమాండ్

బెల్లంపల్లి,జూలై 20(ప్రజా జ్యోతి)

బెల్లంపల్లి తాసిల్దార్ కార్యాలయం నందు తెలంగాణ ముదిరాజ్ మహా సభ సంఘం ఆధ్వర్యంలో బెల్లంపల్లి తాసిల్దార్ కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్



ప్రజలు 48 లక్షల మంది జనాభా కలిగి ఉన్నారు వీరి ఆర్థిక స్థితిగతులపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇనుముల రేవంత్ రెడ్డి అప్పటి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులుగా ఉన్నప్పుడు అభయ హస్తం ఎన్నికల మేనిఫెస్టోలో ముదిరాజ్ కులాన్ని బిసి డి నుంచి బిసి, ఏ లోకి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మారుస్తామని హామీ ఇవ్వడం జరిగింది అందులో భాగంగా శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కేంద్ర మండల కార్యాలయంలో సంబంధిత అధికారులకు వినతి పత్రాలు అందించడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ముదిరాజ్ కులాన్ని బీసీడీ నుంచి ఏలోకి మార్చగలరని ముదిరాజ్ మహాసభ ద్వారా బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు నెల్లి రమేష్ డిమాండ్ చేస్తున్నారు అని అన్నారు,ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సాదు శ్రీధర్ పోలు కొమురయ్య పోలు రమేష్ మత్తమారి ఉమా మహేష్ ముదిరాజ్ బాంధవులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి, నాణ్యమైన విద్యను అందించాలి

బెల్లంపల్లి,జూలై 20(ప్రజా జ్యోతి)

తాండూర్ మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల తాండూర్ నందు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ మరియు మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ పాల్గొనడం జరిగింది.



శనివారం రోజున తల్లిదండ్రులు అందరూ కలిసి సమావేశంలో చర్చించారు. అదేవిధంగా పాఠశాలకు ప్రహరీ గోడ, గేటు లేనందువలన అత్యవసరంగా గేటు రెండు రోజులలోగా ఏర్పాటు చేయుటకు ఎంపీడీవో , ఎంఈఓ స్వయంగా విరాళాలు ఇచ్చి తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల నుండి విరాళాలు సేకరించి రెండు రోజులలోగా కొత్త గేటును ఏర్పాటు చేయుటకు చేయుటకు తీర్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు సహకరించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలిత, విద్యా కమిటీ చైర్మన్ మరియు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మరియు పంచాయతీ కార్యదర్శి తపస్ పాల్గొన్నారు.

## కోలాస్ కిడ్స్ స్టూడియోను ప్రారంభించిన కౌన్సిలర్ జైచందర్

కొమురం భీం జూలై 20 ప్రజా జ్యోతి

కొమరం భీం జిల్లా కేంద్రంలోని సిర్పూర్ కాగజ్ నగర్ ముంజంపల్లి గ్రామానికి చెందిన కోల కిష్టయ్య కుమారుడు కోల సాయి మరియు స్థానిక కౌన్సిలర్ కాపువాడ లోని అరుణోదయ విద్యాలయం ముందు ఉన్న స్టేషన్ రోడ్డు లోనీ కోలాస్ కిడ్స్ స్టూడియోను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపిన కాపువాడ స్థానిక కౌన్సిలర్ పిర్సింగుల జైచందర్ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నల్ల సతీష్,కొమరంభీం జిల్లా ప్రధాన కార్యదర్శి నీలి సతీష్,కాగజ్‌నగర్ ఫోటో వీడియో అధ్యక్షుడు అనుమల్ల రాధకృష్ణ,ప్రధాన కార్యదర్శి కుందారపు రాజు,ట్రెజరీ జుపాక నారాయణ కిరణ్ లలీత్ కాగజ్ నగర్ పట్టణ ఫోటో గ్రాఫర్స్ మిత్రులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు





# బెల్లంపల్లి రైల్వేస్టేషన్‌లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

బెల్లంపల్లి,జూలై 20(ప్రజా జ్యోతి)

నేరాలు నియంత్రణ, గంజాయి అక్రమ రవాణా, వినియోగం నియంత్రణ ముందస్తు చర్యల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్., (ఐజి), మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ పర్యవేక్షణ లో బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలోద్దీన్ , బెల్లంపల్లి 2 టౌన్ ఎస్ఐ రమేష్, తాళ్ళగురిజాల ఎస్ఐ నరేష్ కుమార్, ఆధ్వర్యంలో శనివారం రోజున బెల్లంపల్లి రైల్వేస్టేషన్‌లో నార్కోటిక్ ట్రైనింగ్ స్నిఫర్ డాగ్ తో అధికారులు తనిఖీలు చేపట్టారు. స్టేషన్ పరిసరాలు, అనుమానాస్పద వస్తువులను పరిశీలించి తనిఖీలు నిర్వహించారు. సందర్భంగా పలువురు ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేసి వారి వివరాలను తెలుసుకున్నారు. పార్సిల్ ఆఫీస్, ఎంట్రీ, ఎగ్జిట్ గేట్ ఏరియా తదితర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. రైల్వేస్టేషన్‌లో ఆగిన రైలు లలో మరియు స్టేషన్ పరిధిలో ఉన్న హోటళ్లు తనిఖీ చేసి వివరాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా పరిధిలో గంజాయి అనేది పూర్తి స్థాయిలో నిర్మూలన చేయడంలో భాగంగా ప్రత్యేక నిఘా ఉంటుంది అని దానిలో భాగంగానే ఈరోజు రైల్వే స్టేషన్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని సిఐ తెలిపారు. గంజాయ్, డ్రగ్స్ వాడడం వల్ల వ్యక్తి నియంత్రణ కోల్పోయి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయడానికి అవకాశం ఉంటుంది కొంతమంది వ్యసనాలకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకుంటూ మత్తు కోసం అడ్డదారులు తొక్కుతూ జల్సా జీవితం కోసం సులభంగా డబ్బులు సంపాదించాలని అక్రమ మార్గంలో గంజాయి అక్రమ రవాణాకు



పాల్పడుతూ అమాయక యువతను చెడు మార్గాల వైపు మళ్ళించి గంజాయి కి బానిసలుగా చేస్తున్నారన్నారు. అలాంటివై వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు.ఇట్టి తనిఖీల్లో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ జీఆర్పి సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు : పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్

బెల్లంపల్లి,జూలై 20(ప్రజా జ్యోతి)

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా కమిషనరేట్ పరిధిలోని ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) శనివారం రోజున ఒక ప్రకటనను విడుదల చేశారు. పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేసారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే, స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరని తెలిపారు. అధికారుల సూచనలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.



భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు ఈ జాగ్రత్తలు తీసుకోవాలి

పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది కావున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని సీపీ తెలిపారు. ఎడతెరపీ లేకుండా వర్షాలు కురుస్తున్నందున రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజల భద్రత మరియు ప్రాణా రక్షణ ను దృష్టిలో పెట్టుకొని డ్యామ్స్ మరియు పర్యాటక ప్రాంతాలను తాత్కాలికంగా మూసివేయడం జరిగింది అని సాధారణ పరిస్థితి వచ్చే వరకు అక్కడికి ఎవరు ప్రజలు వెళ్లకూడదని సూచించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ప్రజలు పోలీసు వారి సూచనలు సలహాలు పాటిస్తూ సహకరించాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు,కాలువలు,నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్ళరాదు.చెట్ల కింద,పాడైన భవనాలు కింద, శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదు. విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ముట్టుకోరాదు. ఎవ్వరు కూడా ఎట్టిపరిస్థితుల్లో కూడా చెరువులోకి,నాలాలు , డ్యామ్స్, వాటర్ ఫాల్స్ లేదా చేపల వేటకు గాని వెళ్ళరాదు. అత్యవసరమైతేనే ఇంటి నుండి బయటకు రావాలి. స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, విద్యుత్, ఆర్%డ%బి, వైద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడైనా రోడ్ల పై వరద ఉ ధృతితో రోడ్లు తెగిపోయినా, ఉధృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లకుండా, రెండు దిక్కులా ప్లాస్టిక్ కోన్స్, బారిగేడ్స్, హెచ్చరిక గల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి పోలీస్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల అలుగుల దగ్గర, ప్రధాన రహదారులపై ప్రవహించే వాగులు, వంకల దగ్గర నీటి ప్రవాహం గురించి ముందస్తు సమాచారం తెలుసుకొని, ప్రత్యేక్షంగా వెళ్లి పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.వరద నీటికి చెరువులు, కుంటలు నిండి చెరువు కట్టలు తెగి పోయే ప్రమాదం ఉంటుంది. కావున ప్రజలు అప్రమత్తం గా ఉ ండగలరు.వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించండి. వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి, గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది. కావున జాగ్రత్తగా, నెమ్మదిగా చూసుకొని ప్రయాణించండి.వర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జి ల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయరాదు అని సూచించారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న పెన్గంగ పరిశీలిస్తున్న అధికారులు.

సిర్పూర్-టి ప్రజాజ్యోతి జులై 21

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆర్ శ్రీనివాస్ అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నదులు వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి ఇంకను భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారి చేసింది. అందుకు గాను మండలంలోని వెంకటరావు పేట గ్రామ సమీపంలోని ఉధృతంగా ప్రభిస్తున్న పెన్గంగ నదిని పరిశీలించారు.





పెన్గంగ నది పరివాహక ప్రాంతాలలోని గ్రామ ప్రజలు ఎవరు కూడా చేపల వేటకు వెళ్ళకూడదని ఉద్రుత్తముగా ప్రవహించుచున్న వాగులు కాలువలు, నదులు దాటుటకుప్రజలు ప్రయత్నము చేయకూడదు.భారీ వర్షాలకారణ%శీ%గా అత్యవసరం అయితే తప్ప ఎవరు కూడా ఇంటి నుండి బయటకు వెళ్ళకూడదనీ.రైతులు పొలాల వద్దా అమర్చిన విద్యుత్ మోటరుల వద్ద జాగ్రత్తగా వుండాలనీవర్షాలు పడేటప్పుడు విద్యుత్ స్తంభాలు గాని వైర్లను గాని మోటర్లను గాని చేతితో ముట్టరాదు.తాకరదాని పిల్లలు యువకులు ప్రవహిస్తున్న నదులు, మరియు కాలువలు ఒర్రేలయందు వాగులయందు ఈత కొట్టడం మరియు సేల్ఫిలు దిగడం గాని చేయరాదనీ తల్లి తండ్రులకు ముందస్తు జాగ్రత్త వహించి ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. శిథిలావస్థ లో ఉన్న ఇండ్లలో భవనాలలో ఉండకూడదు అని సూచించారు. హుడ్కుల్లి, గ్రామస్తులు పెను గంగ బ్యాక్ వాటర్ వలన రోడ్డు దిగ్బందనము అయినపుడు రోడ్డు దాటుటకు ప్రయత్నించకుడదని తెలియజేశారు. తహసిల్దార్ ఆర్ శ్రీనివాస వెంట మండల ప్రజా పరిషత్ అధికారి సత్యనారాయణ మరియు సబ్ ఇన్స్పెక్టర్ దికొండ రమేష్ పరిశీలించి ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగింది ఇట్టి విషయములో ఏమైనా ప్రమాదములు సంభవించినచో సంబంధిత అధికారులకు వెంటనే తెలియజేయాలని తెలిపారు.

## భారీ వర్షాల నేపథ్యంలో బజార్‌హథ్నూర్ మండల ప్రజలకు పోలీస్ వారి సూచనలు

బజార్హత్నూర్ (ప్రజా జ్యోతి) జూలై 20/2024

ఆదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ మండల ప్రజలకు భారీ వర్షాల నేపథ్యంలో



ప్రజలకు సూచనలు వాగులు,వంకలు, నదుల వద్ద వరద ప్రభావం అధికంగా ఉంటుంది కావున వాగులు పొర్లుతున్న సమయంలో వాహనాలు వాగులో నుండి తీయడానికి ప్రయత్నించ కండి, ప్రజలు కూడా చిన్న చిన్న కాలువలు వాగులు పారుతున్న సమయంలో ఎవరు వెళ్ళవద్దు.రైతులు పొలాల్లో విద్యుత్ మోటర్ల వద్ద జాగ్రత్తగా ఉండాలి. వర్షాలు పడేటప్పుడు స్తంభాలకు గానీ వైర్లకు గానీ చేతులతో తాకవద్దు.జలాశయాలు, చెరువులు, వాగులు, ప్రాజెక్టుల వద్దకు మత్స్యకారులు, ప్రజలు ఎవరు కూడా చేపల వేటకు వెళ్ళకూడదు.ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, నదులు, రిజర్వాయర్లు చెరువులు వద్దకు వెళ్ళరాదు. వర్షంలో వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించండి వర్షానికి రోడ్లు



కొట్టుకుపోయి గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణా నష్టం జరిగే ప్రమాదం ఉంది కావున జాగ్రత్తగా నెమ్మదిగా చూసుకొని ప్రయాణించండి ముఖ్యంగా బజార్హత్నూర్ పరిధిలోని చిన్న చిన్న గ్రామాలకు వెళ్లి ప్రజలు చిన్నచిన్న బ్రిడ్జిల వద్ద కల్వర్టు వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలు గాని ప్రజలు గాని దాటడానికి సాహసం చేయరాదు పరిమిత వేగంతో నడపాలి. భారీ వర్షాల కారణంగా అత్యవసరమైతెనే ఇంటి నుంచి బయటికి వెళ్ళాలి. పిల్లలు, యువకులు వాగుల దగ్గరకు సెల్ఫీలు తీసుకోవడానికి, ఈతలు కొట్టడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలి.భారీ వర్షాల ఉన్నందందున శితిలావస్థలో మరియు రిపేర్లు ఉన్న ఇండ్లలో ఎవరు కూడా ఉండవద్దు.భారీ వర్షాలు ఉన్నందున కనకాయ జలపాతానికి సందర్శించే పర్యాటకులు తగిన జాగ్రతలు తీసుకోవాలి, ఫోటోలు,సెల్ఫీలు తీసుకోవడానికి జలపాతం వద్దకు వెళ్ళకూడదు. విపత్కర సమయంలో సహాయం కోసం డయల్ 100 కి లేదా బోథ్ సిఐ ఫోన్ నంబర్- 87126 59917 మరియు బజార్‌హథ్నూర్ ఎస్సై ఫోన్ నంబర్ 87126 59934 లకు సమాచారం అందిస్తే తక్షణ సహాయ చర్యలు చేపడతాము.

## న్యాయ విజ్ఞాన సదస్సు అవగాహన కార్యక్రమం

బజార్హత్నూర్( ప్రజా జ్యోతి) జూలై 20/2024,

ఆదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు అవగాహన కార్యక్రమంను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు నూతన న్యాయ చట్టాలపై అవగాహన, లోక్ అదాలత్, ఈవ్ టీజింగ్,నాన్ వాయిలెన్స్ , మత్తు పానీయాలు సేవించడం, తల్లిదండ్రులను గౌరవించడం, పెద్దలను మర్యాదపూర్వకంగా మాట్లాడటం, అధికారులతో వినయంగా మాట్లాడడం, తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయ సలహాదారులు, పోలీస్ సిబ్బంది ఉ పాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



## సరస్వతీ శిశు మందిర్ పాఠశాల లో గురు పూర్ణిమ ఆషాఢమాసం గోరింటాకు పండగ

ఇచ్చోడా జులై 20 (ప్రజా జ్యోతి ):-

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడా మండలం లోని సరస్వతీ శిశు మందిర్ పాఠశాల లో గురు పూర్ణిమ మరియు ఆషాఢమాసం గోరింటాకు పండగ ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మిట్టపల్లి నాగమణి , విశ్రాంత ఉ పాధ్యాయులు బొడ్డు భోజన్న ,కమిటీ సభ్యులు సామంపెల్లి సుదర్శన్ పాల్గొన్నారు. భోజన్న విద్యార్థులకు,ఆచార్యులకు గురు పూర్ణిమ, వ్యాస పూర్ణిమ విశిష్టత గురించి వివరించారు, వ్యాస మహర్షి చిత్ర పటానికి పూజలు జరిపిన అనంతరం ఆచార్యులు విద్యార్థులకు ఆషాఢమాసం లో వర్షాలు పడుతున్నాయి. కాబట్టి వాతావరణం చల్లబడి సూక్ష్మ క్రిములు చేతులను అంటి మనం రోగాల బారిన పడకుండా గోరింటాకును చేతులకు పట్టించే







పండగ గురించి విద్యార్థులకు వివరించారు. విశ్రాంత ఉపాధ్యాయులు బొజన్న , నాగమణి గురు పూర్ణిమ సందర్భంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో ప్రదానాచార్యులు మరాఠీ సంతోష్ కుమార్,ఆచార్యులు,పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇచ్చోడ లో ఫోటో ఎక్స్పో పోస్టర్ల ఆవిష్కరణ

ఇచ్చోడా జులై 20 (ప్రజా జ్యోతి):

అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో ఫోటో అండర్ వీడియో గ్రాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటో ఎస్ ఫోర్ స్టార్ లను ఇచ్చోడ సిఐ భీమేష్ శనివారం ఆవిష్కరించారు. ఇచ్చోడ సిఐ భీమేష్ మాట్లాడుతూ ఈనెల 26 27 28 తేదీలలో హైదరాబాద్ ఎల్బీనగర్ కే.బి.ఆర్ కన్వర్షన్ హాల్లో ఫోటో ఎక్స్పో జరుగుతుందని ఈ మంచి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాల్సిందిగా కోరారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు అజయ్ మండల ఉపాధ్యక్షులు దయాకర్,ట్రెజరర్ మహేష్ పాల్గొన్నారు.



## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఇచ్చోడా ఎస్ఐ నరేష్

ఇచ్చోడా జులై 20 (ప్రజా జ్యోతి):

ఇచ్చోడా మండలంలో భారీగా వర్షాలు కురుస్తున్న. నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ నరేష్ తెలిపారు. అలాగే చెట్ల కింద, నిలబడడం గాని పాడైన భవనాల కింద, గాని శీథిలావస్థలో ఉన్న భవనాల్లో ఉ ండరాదన్నారు అలాగే వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు అప్రమత్తంగా ఉ ండాలని కరెంటు తీగలు వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని కరెంటు స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్స్ దూరంగా ఉండాలని సూచించారు వాగులు కాలువలు చెరువులు నిండి ప్రవరిస్తున్నాయని వాటికి దూరంగా ఉండాలని అటువైపు వెళ్ళరాదని ఇచ్చోడా ఎఐ నరేష్ తెలిపారు.



## ధర్మారంలో అంగన్వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం

నిర్మల్ / లక్ష్మణ చందా / జులై 20 ( ప్రజా జ్యోతి )

లక్ష్మణ చందా మండలం ధర్మారం గ్రామం లోని అంగన్వాడి కేంద్రంలో ఐదవరోజు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సరస్వతి దేవి అమ్మవారి చిత్రపటానికి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ శ్రీ గీత మాట్లాడుతూ రెండున్నర సంవత్సరములు దాటినా పసిపిల్లలను అంగన్వాడీ కేంద్రం లో చేర్పించాలని కోరారు. అంగన్వాడీ కేంద్రం లో ఆహారం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.సి. డి. ఎస్ అంగన్వాడి సూపర్వైజర్ భాగ్యలక్ష్మి, ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం. హేమలత,ఆయా మమత చిన్నారులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ను మర్యాదపూర్వకంగా కలసిన బిఆర్ఎస్ నాయకులు

వనపర్తి టౌన్, జులై 20 (ప్రజా జ్యోతి):

వనపర్తి జిల్లాకు నూతనంగా బదిలీపై వచ్చిన ఎస్పి రావుల గిరిధర్ ను వనపర్తి జిల్లా బీఆర్ఎస్ నేతలు ఎస్పీ కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శు



భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లా శాంతిభద్రతల విషయంలో నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ తరపున అన్ని విధాలుగా తమరికి సహకారం ఉంటుందని బీఆర్ఎస్ నాయకులు ఎస్పీకి తెలిపారు. ఎస్పీని కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, కంచె రవి, మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్, నాయకులు స్టార్ రహీమ్, తోట శ్రీను ఉన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో నలుగురికి జైలు

## -డ్రంక్ అండ్ చేస్తే ఇకనుంచి జైలుకే

## -ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

-నాగర్ కర్నూల్ (ప్రజాజ్యోతి) జూలై 20:

లినాగర్ కర్నూలు జిల్లాలో మద్యం సేవించి వాహనం నడిపిన వారికి ఇకనుంచి కచ్చితంగా జైలుకు పంపిస్తామని జిల్లా ఎస్పీ



గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు.నాగర్ కర్నూలు జిల్లా కలువకుర్తి ప్రాంతంలో మద్యం సేవించి వాహనం నడిపిన నలుగురికి కల్వకుర్తి న్యాయమూర్తి జైలు శిక్ష తో పాటు 100 రూపాయల జరిమానా విధించారని ఎస్పీ తెలిపారు.కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన అర్జున్ కు 3 రోజుల జైలు 100 రూపాయల జరిమానా,ఎల్లికల్ తండాకు చెందిన నబావత్ మన్య కు 2 రోజుల జైలు 100 రూపాయల జరిమానా,తాడూరు మండలం పోలమూరు గ్రామానికి చెందిన అంగోత్ శ్రీను కు రెండు రోజుల జైలు 100 రూపాయల జరిమానా,కల్వకుర్తి మండలం ముకురాల గ్రామానికి చెందిన బత్తుల పర్వతాలు కు 2 రోజుల జైలు తో పాటు 100 రూపాయల జరిమానా విధించబడ్డారని,2024 సంవత్సరంలో ఇప్పటివరకు 15 మంది కి జైలు శిక్ష పడిందని ఎస్పీ తెలిపారు.

# ఆటోలకు ట్రాఫిక్ పోలీసుల నెంబర్ ల కేటాయింపు

మహబూబ్ నగర్ జూలై 20 ( ప్రజా జ్యోతీ బ్యూరో )

జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్ ఆదేశాల మేరకు మహబూబ్ నగర్ టౌన్ లో ఉన్న ఆటో యజమానులకు మరియు డ్రైవర్లకు



మహబూబ్ నగర్ టౌన్ లో ఉన్న ప్రతి ఆటోకి ట్రాఫిక్ నెంబర్ ఇవ్వడం జరుగుతుందని అదేవిదంగా అందరూ అటోకి సంబంధించిన ఆర్సి, డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డు తీసుకోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో 21.07.2024 నుండి 25.07.2024 నమోదు చేసి నంబర్ పొందాలని శని వారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాచారం నిమిత్తం 8712659317 కి సంప్రదించాలని సూచించారు.

# రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలి

## -విస్తరణ అధికారి మార్కండేయులు

-నాగర్ కర్నూలు(ప్రజాజ్యోతి)జూలై 20:

పెద్దాపూర్,గుడిపల్లి,బొందపల్లి,శ్రీపూర్ గ్రామాల రైతులు18 నుండి 59 సంవత్సరాల వయసు గల ప్రతి ఒక్కరు రైతు భీమా కు



దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి మార్కండేయులు తెలిపారు.రైతు భీమా పథకంలో నమోదు చేసుకోవడం వల్ల రైతుకు ఏ కారణం చేత అయినా మరణం సంభవిస్తే ప్రభుత్వం రైతు భీమా కింద రైతు కుటుంబ సభ్యునికి(నామినీ)కి ఐదు లక్షల రూపాయల బీమా అందిస్తుందన్నారు.రైతు భీమాకు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులైన రైతులు రైతు భీమా దరఖాస్తు ఫారం తో పాటు పట్టాదారు పాసు బుక్కు జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్,నామిని ఆధార్ కార్డు జిరాక్స్ లను స్వయంగా తీసుకువచ్చి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- శిథిలావస్థలో ఉన్న ఇండ్లను అధికారులు గుర్తించాలి
- చెరువు కట్టలు తెగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ జులై 20 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ప్రభావంతో గత మూడు రోజులుగా నాగర్ కర్నూల్ జిల్లాలో వర్షాలు నిర్విరామంగా కురుస్తున్నాయని, రానున్న



మూడు రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున రెవిన్యూ మరియు అత్యవసర శాఖల అధికారులు అవసరమైన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత శాఖల అధికారులకు శనివారం స్పష్టమైన ఆదేశాలు ఆదేశించారు.వాతావరణ శాఖ అధికారులు ముందస్తు హెచ్చరికలు జారీచేసిన నేపథ్యంలో రానున్న మరో రెండు రోజులు జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున, నిరంతర వర్షాల కారణంగా జిల్లాలో ప్రాణ మరియు %ఎ%ఆస్తి నష్టాలు జరగకుండా అధికారులు నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని చెరువు కట్టలు తెగిపోకుంట అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆర్డీవోలు, తాహసిల్దార్లు, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండి శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి అందులో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లేటట్లు చర్యలు చేపట్టాలన్నారు.విద్యుత్ స్తంభాల వద్ద ప్రజలు దూరంగా ఉండాలని, కరెంటు షార్ట్ సర్క్యూట్ కారణంగా పశువులకు, ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా చూడాలని సూచించారు. వర్షాలు కురుస్తున్నందున దోమలు, వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో ప్రతి శుక్రవారం డ్రైడేనునిర్వహించి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గ్రామాలలో తాగునీరు వర్షాల కారణంగా కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. పైప్ లైన్ లీకేజీలు వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. ముఖ్యంగా ప్రజలు శిథిలావస్థలో ఉండి కూలిపోయే పరిస్థితిలో ఉన్న ఇండ్లలో ఉండేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నేడు ఒక ప్రకటనలో సూచించారు

# అధిక వర్షాల కారణంగా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.జయచంద్ర మోహన్

వనపర్తి, జులై 20 (ప్రజా జ్యోతి):

వనపర్తి జిల్లా ప్రజలు వర్షాలు పడుతున్న కారణంగా అప్రమత్తంగా ఉండాలని పలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్ర మోహన్ అన్నారు. జిల్లాలో కురుస్తున్న వర్షాలకు ముఖ్యంగా గ్రామాలలో దగ్గు, జలుబు, గొంతు నొప్పి, జ్వరం, కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు, శ్వాసకోశ సమస్యలు, తిన్న ఆహారం జీర్ణంకాక పోవడం వంటివి సీజనల్ వ్యాధులుగా చెప్పుకోవచ్చని తెలిపారు. వర్షాకాలంలో వచ్చే మరి కొన్ని వ్యాధులు ఇన్ఫ్లుఎంజా, మలేరియా, డెంగ్యూ జ్వరం, టైఫాయిడ్ జ్వరంతో పాటు హెపటైటిస్- ఏ. ఈ వ్యాధులు ప్రధానంగా వెలుగు చూస్తుంటాయని అన్నారు. ఈ వ్యాధులు బారిన అన్నీ వయసుల వారు పడుతుంటారనీ



కానీ చిన్న పిల్లలు, వృద్ధుల్లో ఈ వ్యాధుల వలన ఎక్కువ హానీ ఉంటుందని, అందరూ ఇళ్లలో ఆహార పదార్థాలపై మూతలు ఉంచుకోవాలని నీటిని కాచి వడపోసి త్రాగాలని పరిశుభ్రతను పాటించాలని సూచించారు. భోజనానికి ముందు, మరుగుదొడ్డికి వెళ్లి వచ్చిన అనంతరం సబ్బుతో చేతులు కడుకోవాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఓఆర్ఎస్ డిపోలను ఏర్పాటు చేసి అత్యవసర మందులతో ఇంటింటి ఫీవర్ సర్వే చేస్తున్నారని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఆశా కార్యకర్తలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న వైద్యాధికారులు సిబ్బందితో ఏఎన్ఎం లు, హెల్త్ సూపర్వైజర్లతో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి ఎవరికైనా వైద్యం నందు ఇబ్బందులు ఉన్న వారిని తక్షణమే 108 సహాయంతో జిల్లాకు పంపాలని డాక్టర్ జయ చంద్ర మోహన్ తెలిపారు.

# సర్పంచ్,వార్డ్ మెంబర్ స్థానాలకు రిజర్వేషన్ కల్పించాలి

## అధికారులకు వినతి పత్రం అందజేసిన కంసాన్ పల్లి గ్రామస్తులు

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూలై 20:

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కంసాన్ పల్లి గ్రామంలో స్వాతంత్రం వచ్చినప్పటినుండి ఇప్పటివరకు కంసాన్ పల్లి గ్రామ సర్పంచ్ పదవికి ఒక్కసారి కూడా ఎస్సీ రిజర్వేషన్ కల్పించలేదు, అలాగే మా గ్రామంలో మొత్తం 12 వార్డులు ఉండగా ఒక వార్డుకు మాత్రమే ఎస్ సి రిజర్వేషన్ కల్పిస్తున్నారు,కావున నూతన ఓటర్ జాబితా ప్రకారం ఎస్సీ కాలనీ ఓటర్ల సంఖ్య మొత్తం 350 కి పైచిలుకు ఉన్నాయి కావున దయచేసి రాబోయే గ్రామపంచాయతీ ఎలక్షన్లో మాకు సర్పంచి పదవికి ఎస్సీ రిజర్వేషన్ కల్పించి మరియు మాకు మరల రెండు వార్డ్ మెంబర్ స్థానాలకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించి లేదా 2 నూతన వార్డులు ఏర్పాటు చేసి రాజకీయపరంగా మమ్మల్ని అభివృద్ధి పరిచగలరని కోరుతూ నేడు జిల్లా అధికారులు అయినటువంటి డిపిఓ,మండల స్థాయి అధికారులైన ఎమ్మార్వో ఎంపీడీవో లకు గ్రామస్థాయి అధికారైన గ్రామ పంచాయతీ కార్యదర్శి కి మా యొక్క వినతి



పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యమ్ ఎన్ ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ చక్రవర్తి మరియు సభ్యులు పి బాలప్ప,హెచ్ నారాయణ, బాలు మరియు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పెద్దలు చిన్న వెంకటప్ప, పెద్దమలప్ప, పెంటప్ప, వెంకటేష్, జగదీష్,రాములు,సాయిలు చంద్రప్ప, హనుమంతు,నర్సప్ప బలరాం,మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఫేక్ కాల్స్ తో అప్రమత్తంగా ఉండాలి:మద్దూర్ ఎస్సై రామ్ లాల్

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూలై 20:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీని అదునుగా చేసుకోని సైబర్ నేరస్తులు బ్యాంకుల లోగోలతో వాట్సాప్ చేస్తూ వివరాలు ఆడుగుతారని అలంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రామ్ లాల్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... బ్యాంకు లోగో బ్లూ కలర్లో కొన్ని మోసపూరితమైన లింకులు పంపి మోసాలకు పాల్పడుతున్నారని,వీరిపై ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ లింక్



లను టచ్చేసిన, లేక డౌన్లోడ్ చేసుకున్న వాట్సాప్ సైబర్ నేరగాళ్ల కంట్రోల్‌లోకి వెళ్తుందన్నారు. గుర్తు తెలియని బ్లూలింక్లను లేదా ఏపీకే ఫైల్ కానీ డౌన్ లోడ్ చేసుకుంటే సైబర్ నేరస్తులు మీ గూగుల్,ఫోన్ పే యూపీఐ ఐడీల ద్వారా మీకు తెలికుండానే డబ్బులను దోచేస్తారని అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ గారు తెలిపారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. ఎవరైనా అనుమానితులు ఫొచ్చేస్తే తమకు సమాచారమివ్వాలని తెలిపారు.సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930కి కాల్ చేయాలన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-నాగర్ కర్నూల్(ప్రజాజ్యోతి)జూలై 20:

లిసైబర్ నేరాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇప్పుడున్న డిజిటల్ యుగంలో జరుగుతున్న సైబర్ నేరాల పై జిల్లా ప్రజలకు చేయవలసిన చేయకూడని పనులపై దిశా నిర్దేశం చేసారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి ఎవరికి ఎలాంటి విషయాలు చెప్పకుండా జాగ్రత్తగా ఉండాలని,సైబర్ నేరాల పట్ల మోసపోకుండా ఉండాలంటే స్ట్రాంగ్ మరియు పొడవైన పాస్వర్డ్ లను ఉపయోగిస్తూ వాటిని తరచుగా




మార్చాలని,సోషల్ మీడియా ఖాతాలలో డేటా గోప్యత సెట్టింగ్ ఉపయోగించాలని,ఉపయోగంలో లేనప్పుడు మీ కంప్యూటర్లను,మొబైల్ ఫోన్ లను లాక్ చేయాలని,మీ యొక్క ఆన్లైన్ ఖాతాల కోసం రెండు దశల ప్రమాణీకరణ 2%ఖీూ% ఉపయోగించాలని,మొబైల్ అప్లికేషన్లను ఇన్స్టాల్ చేస్తున్నప్పుడు కాల్స్ కాంటాక్ట్ లు మెసేజ్ లు మీడియా మరియు లొకేషన్ లను యాక్సిస్ అనుభతించే ముందు ఆలోచించుకోవాలని అన్నారు...అదేవిధంగా అపరిచితులు పంపిన లింకులు వెబ్సైట్లలో యాప్స్ ను క్లిక్ చేయవద్దని అపరిచితులకు సి వి వి తో సహా వ్యక్తిగత సమాచారం ఓటిపి క్రెడిట్ డెబిట్ కార్డు సమాచారాన్ని చెప్పవద్దని,తప్పుడు సూచనలు చేస్తూ మొబైల్స్ లో పోర్న్ సైట్లు వీక్షించవద్దని,మీకు వచ్చే సందేశాలను నమ్మవద్దని,స్నేహితులు,బంధువులు లేదా పై అధికారుల యొక్క వాట్సాప్ డీపీ లతో డబ్బును అడిగినట్లయితే నమ్మవద్దని,కంప్యూటర్ లేదా మొబైల్లో అసురక్షిత ఆన్ వెరిఫైడ్ ప్రోగ్రాం లను ఇన్స్టాల్ చేసుకోవద్దని తదితర విషయాలపై అవగాహన కలిగి,జీవితంలో ఎలాంటి సైబర్ నేరాల పట్ల బారిన పడకుండా ఉంటారని దిశా నిర్దేశం చేశారు.

### శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి దేవాలయంలో భక్తుల పూజలు

గద్వాల జూలై20(ప్రజాజ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో గట్టు మండలం ఆరగిద్ద గ్రామానికి చెందిన విరుపాక్షి రెడ్డి దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ధీరేంద్ర దాస్, శశాంకదాస్, చంద్రశేఖర్ రావు, శేషంపల్లి తిమ్మారెడ్డి,తాటికుంట మధుసూదన్ రెడ్డి,పెద్దపల్లి సీతారామరెడ్డి,చంద్రశేఖర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆషాడ శుద్ధ పౌర్ణమి సందర్భంగా ఆదివారం స్వామివారి కల్యాణాన్ని ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు దేవాలయ నిర్వాహకులు తెలిపారు. కళ్యాణం చేయించు వారు కార్యాలయంలో సంప్రదించి గోత్రనామాలు,వివరాలు నమోదు చేయించి రసీదు పొందాలన్నారు.

# మందు బాబులకి అడ్డాగా మారిన:తనగాల జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి ) జులై 20: జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండల పరిధిలోని తనగల గ్రామంలో ఈ సంఘటన చోటు చేసుకుంది విద్యార్థులు చదువుకునే స్కూళ్లలో మందుబాబులు ఇలా తప్ప తాగి సీసాలు పగలగొట్టడంతో విద్యార్థులు తీవ్ర



ఇబ్బందులకు గురవుతున్నారని వారి తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. ఇలా విద్యార్థులు చదువుకునే స్కూళ్లలో మందుబాబులు .తనగల గ్రామ జడ్పీ హై స్కూల్,పిఎస్ స్కూల్ లో మందు బాబులకు అడ్డా గా మారింది,చదువుల గుడిలో,డ్రింకర్స్ ఈ విధంగా చేయడం చాలా దారుణం దయచేసి ఈ అంశాన్ని నాయకులు ఖండించాలని,అలాగే రాత్రి సమయంలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఇలాంటి సంఘటనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

# జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన యం. ఫిరంగి

నాగర్ కర్నూల్ జులై 20( ప్రజా జ్యోతి ప్రతినిధి)

సాధారణ బదిలీపై నాగర్ కర్నూల్ జిల్లాకు వచ్చిన జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి యం. ఫిరంగి శనివారం కలెక్టరేట్ లోని తమ కార్యాలయంలో డిటిడబ్ల్యూఓ గా నూతనంగా



బాధ్యతలు స్వీకరించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న యం ఫిరంగి సాధారణ బదిలీల్లో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లాకు బదిలీపై వచ్చారు.ప్రస్తుతం ఏటిడబ్ల్యూఓ కమలాకర్ రెడ్డి డిటిడబ్ల్యూఓ గాఅదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న కమలాకర్ రెడ్డి నుండి ఫిరంగి టీటీడబ్ల్యువో గా బాధ్యతలు స్వీకరించారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## -గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

## -పార్టీని ప్రతిష్టపరిచే బాధ్యత నాయకులదే

## -ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి

-నాగర్ కర్నూల్ (ప్రజాజ్యోతి)జులై 20:

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని,గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని,పార్టీని పటిష్ట పరిచే బాధ్యత నాయకులదేనని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ల



రాజేష్ రెడ్డి అన్నారు.శనివారం బిజినపల్లి మండలానికి చెందిన ఎండి.ముఖ్తియార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితుడైన సందర్భంగా ఎమ్మెల్యే సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాపాలనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని గ్రామాల అభివృద్ధి తో పాటు విద్యా, వైద్యం,వ్యవసాయంతో పాటు అన్ని రంగాలకు ప్రధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని ప్రజలలోకి తీసుకెళ్లే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తల పై నాయకులపై ఉందని అన్నారు.పార్టీ పటిష్ట కొరకు,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు నాయకులు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు...

- గ్రామంలో ఉన్న పైపు లైన్ లీకేజీ లను గుర్తించి వెంటనే మరమ్మతులు చేయించాలి
- ఆశలను పిలిపించి గ్రామములో ఉన్న జ్వర పీడిత బారిన పడిన వారి యొక్క పేర్లు నమోదు చేయించాలి
- పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు చేరువలో ఉండాలి
- ఎలాంటి ఇబ్బందులు ఎదురైన అధికారులు ఎంపీఓ శ్రీనివాస్, ఎంపిడిఓ శంకర్ లకు తెలపండి



పర్వతగిరి, జులై 20 (ప్రజాజ్యోతి) భారీ వర్షాల దృష్ట్యా డీపీ ఓ, సిఇఓ ఆదేశాల మేరకు పర్వతగిరి మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో ఎంపీడీవో శంకర్, ఎంపీ ఓ శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో 33 గ్రామ పంచాయతీల కార్యదర్శులకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు, సలహాలు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో చేయవలసిన ముఖ్యమైన పనులపై పూర్తి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. 1) గ్రామంలో పిచ్చి మొక్కలు లేకుండా చూడాలి. 2) నీటి గుంతలను గుర్తించి వాటిని పూడ్చే విధముగా ప్లాన్ చేసుకోవాలి. 3)గ్రామంలో ఉన్న పైపు లైన్ లీకేజీ లను గుర్తించాలి వెంటనే మరమ్మతులు చేయించాలి. 4) పారిశుధ్య పనులు ఎక్కడ కూడా మురికి నీరు నిల్వ లేకుండా చూడాలి. మురికి కాలువల వెంబడి పిచ్చి మొక్కలు,ప్లాస్టిక్ కవర్లు లేకుండ ప్లాన్ చేసుకొని ఎంపీడబ్ల్యూ సిబ్బందిని ఎప్పటికప్పుడు పనులు చేయించాలి. 5) వాటర్ ట్యాంక్ ల పరిసరాలు శుభ్రం చేయించాలి. 6) మీ గ్రామంలో ఉన్న ఆశలను పిలిపించి గ్రామములో ఉన్న జ్వర పీడిత బారిన పడిన వారి యొక్క పేర్లు తీసుకొని ఆ ఏరియా సందర్శించి అక్కడ పారిశుధ్య పనులు ఎలా ఉంది గుర్తించి శుభ్రం చేయించాలి. 7) గ్రామపంచాయతీ లో అందుబాటులో బ్లీచింగ్ పౌడర్ ఉండేలా చూసుకోండి 8) వర్షాకాలం దృష్ట్యా ఈగలు,దోమలు బెడద ఎక్కువగా ఉంటుంది కనుక వాటిని నివారించే ప్రయత్నం చేయాలి. 9) నీటి ట్యాంకులు శుభ్రం చేయించాలి అన్నారు. పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు చేరువలో ఉండి సకాలంలో అన్ని పనులు అయ్యేలా చూడాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైన అధికారులు ఎంపిఓ, ఎంపిడిఓ లకు తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అన్ని గ్రామల పంచాయతీ కార్యదర్శి లు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఆషాడం మాస బోనాల సంబరాలు

✻ పాఠశాల కరస్పాండెంట్ రవిచందర్



రాయపర్తి మండలం జులై 20 ప్రజా జ్యోతి. మండల కేంద్రంలోని లహరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం ఆషాడ మాసం సందర్భంగా విద్యార్థులతో బోనాల సంబరాలను ఘ నంగా నిర్వహించారు. సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు బోనాలను ఎత్తుకొని సాంప్రదాయ దుస్తులను ధరించుకొని దుర్గామాత , పోతరా జులవేషధారణతో వివిధ విచిత్ర వేషధారణ ధరించి పలువురుని ఆనందపరిచారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ రవిచంద్ర మాట్లా డుతూ ఆషాడ మాసం సందర్భంగా రాష్ట్ర రాజధానిలో నిర్వహిస్తున్న ఆషాడం మాస బోనాల సంబరాలను విద్యార్థులకు అవగాహన అయ్యే రీతి గా కార్యక్రమాన్ని రూపొందించి చూపెట్టడం జరిగిందన్నారు ఈ కార్యక్రమానికి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయు లు ఉపాధ్యాయులకు తన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో హెచ్ఎం ఉమారాణి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యా ర్థులు దేవాంశ సిద్ధార్థ బాలనాయక్ పోతరాజులుగా వాసుకి, ఐశ్వర్య ,నీదిశ్రీ, నక్షత్ర, రశ్మిత ,నిత్యశ్రీ, రుధిర రాజేశ్వరి వేదశ్రీ, సబితా ,అన్న పూర్ణ ,రవళి, అనురాధ స్వర్ణ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి వైద్యానికి ఆర్థిక సహాయం అందించిన వెంకటేశ్వర పెల్లి యూత్



రాయపర్తి మండలం జులై 20 ప్రజా జ్యోతి. మండలంలోని సన్నూరు శివారు వెంకటేశ్వర పెల్లి గ్రామపంచాయతీ కార్మికుడు చిన్న పాక యాకయ్య మనమడు (కుమారుని కొడుకు) రెండు సంవత్సరాల వయసు గల బాబు ఆడుకుంటూ వెళ్లి ప్రమాదవశాత్తు గేటు మీద పడగా తీవ్రంగా దెబ్బలు తగలడంతో అతని వైద్య ఖర్చుల నిమిత్తం వెంకటేశ్వర పెల్లి యూత్ సభ్యులు సానుకూలంగా స్పందించి మానవతా దృక్పథంతో 13 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రామపంచాయతీ కార్మికుడి కుటుంబానికి అందించారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే బాధిత రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి

✻ ఎకరానికి కోటి రూపాయలు నష్టపరిహారం అందించేలా చూడాలి

✻ గ్రీన్ ఫీల్డ్ హైవే బాధిత రైతుల డిమాండ్



పర్వతగిరి, జులై 20 (ప్రజాజ్యోతి): పర్వతగిరి మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయ సందర్శనకు వచ్చిన అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణికి మర్యాదపూర్వకంగా పుష్పగుచ్చం అందించి ఆహ్వానం పలికిన రెవెన్యూ కార్యాలయ సిబ్బంది. అనంతరం తహసిల్దార్ ఆఫీస్ లో ఏనుగల్, చింత నెక్కొండ గ్రీన్ ఫీల్డ్ హైవే బాధిత రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, తహసిల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్, ఎంపీ ఓ శ్రీనివాస్ ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, మార్కెట్ వాల్యూ ప్రకారం నష్టపరిహారం అందించేలా చూస్తానని, రైతులు ప్రభుత్వానికి సహకరించాలని అన్నారు. కాగా ఎకరానికి కోటి రూపాయలు నష్టపరిహారం అందించేలా చూడాలని రైతులు అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి ని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటస్వామి, డిప్యూటీ తాసిల్దార్ హారతి, సీనియర్ అసిస్టెంట్ బి. కస్నా , ఆర్ఐ భారతి, ఎంపీ ఎస్ ఓ శ్రవణ్, సర్వేయర్ శ్యామ్లాల్, జూనియర్ అసిస్టెంట్లు వీరేష్, శంకర్, రమేష్ , చైతన్య, నజ్మా , సుమతి, కంప్యూటర్ ఆపరేటర్ శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తి గ్రామపంచాయతీని ఆకస్మికంగా సందర్శించిన జడ్పీ సీ.ఈ.వో రామ్ రెడ్డి

గ్రామపంచాయతీ సిబ్బంది అందుబాటులో ఉండాలి

రాయపర్తి మండలం జులై 20 ప్రజా జ్యోతి. జిల్లాలో గత రెండు మూడు రోజులుగా భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా గ్రామపంచాయతీ కార్మికులను అందుబాటులో ఉంచి గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ,పారిశుధ్య కార్యక్రమాలను, సిబ్బంది పని తీరును, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలోసీజన్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి పారిశుధ్య కార్యక్రమాలను చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. నీటి నిలువలను లేకుండా చూడాలని మురికి కాలువలను శుభ్రం చేయాలని దోమలు ఈగలు రాకుండా చూడాలని దోమలు ఈగలు బారిన పడకుండా వీధులను శుభ్రంగా ఉంచాలని మురికి కాలువలను శుభ్రం చేయాలని అన్నారు . గ్రామంలో గతంలో చేసిన పనులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రజాపాలన సేవ కేంద్రాన్ని సందర్శించారు.ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అత్యవసర సేవలు అందేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.పీ.వో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యపు అంధకారంలో మానసపల్లి



✻ వెలుగని వీధిలైట్లు, పేరుకుపోయిన చెత్త,ప్రబలుతున్న వ్యాధులు

✻ జాతీయ మానవ హక్కుల కమిషన్ మండల అధ్యక్షుడు గంపల శివకుమార్

ఏటూరు నాగారం, జూలై 20 (ప్రజా జ్యోతి): మండల కేంద్రము లోని మానసపల్లి దళిత వాడ లో ప్రజలు అంధకారంలో బిక్కుబిక్కుమంటు జీవనం గడుపుతున్నారు.20 రోజులుగా వీధిలైట్లు వెలగడం లేదు. దీంతో రాత్రి 7 గంటలకే గ్రామం మొత్తం చీకటిగా అంధకారంలో ఉండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం కావడంతో పాములు, తేళ్లు సంచరిస్తున్నాయి. ఈ సమస్యల పరిష్కారం కోసం గ్రామ పెద్దలు, యువత పలుమార్లు గ్రామపంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ గ్రామపంచాయతీలో నిధులు లేవు. వీధిలైట్లు కొనుగోలు చేయలేదు. అంటూ కుంటి సాకులు చెబుతు న్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వ్యాధుల ముప్పు పొంచి ఉండడంతో కొన్ని ప్రాంతాలలో అధికంగా జ్వర పీడితులు కనిపిస్తున్నారు. ఆస్పత్రులు రోగులతో నిండిపోతున్నాయి.ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు తీసుకొని చర్యలు చేపట్టాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ గ్రామీణ ప్రాంతాలలోని అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ జాగ్రత్త పడటం లేదు. వర్షాకాలం వ్యాధుల సీజన్లో అప్రమత్తత కోరవడింది. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో సీజన్ వ్యాధులు ముసురుకుంటున్నా యి. ఆయా గ్రామాల స్పెషల్ అధికారులు ఎలాంటి ప్రణాళికలు లేకపోవడం. దోమల మందు పిచికారి చేయకపోవడం, పారిశుద్ధ్యం లోపించడం, మురుగు కాలువలో నీరు నిల్వ ఉండడంతో దోమలు పెరుగుతున్నాయి.

**దళిత వాడలో హ్యూమన్ రైట్స్ డే ఏర్పాటు చేయాలి**

దళిత వాడలలో ప్రతి నెల అధికార యంత్రాంగం హ్యూమన్ రైట్స్ డేను ఏర్పాటు చేసి దళిత వాడలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉన్నప్పటికీ అధికార యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగా దళితులపై వివక్ష రోజుకు పెరిగిపోతుండడంతో దళిత వాడలపై అధికారులు పట్టించుకోకపోవడంతో అభివృద్ధికి దూరంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రతి నెల దళితవాడల్లో హ్యూమన్ రైట్ డే నిర్వహించాలని. దళితవాడలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని. గత 20 రోజులుగా మానసపల్లి కాలనీ అంధకారంలో ఉండి వీధిలైట్లు అధికారులు ఏర్పాటు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



పర్వతగిరి, జులై 20 (ప్రజాజ్యోతి): పర్వతగిరి మండలంలోని మృతులకు పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ మండల నాయకులు. శనివారం రోజు మండల కేంద్రంలోని మెరుగు వెంకటేశ్వర్లు తల్లి ఎల్లమ్మ. చౌటపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మట్టపల్లి వెంకటేశ్వరరావు తండ్రి అనారోగ్యంతో మృత్యువాత పడ్డారు, దేవిలాల్ తండ గూగులోత్ మాన్య కూతురు ఇటీవల మృతి చెందిన విషయం విదితమే. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరుపున వారి కుటుంబాలకి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, పర్వతగిరి టౌన్ అధ్యక్షులు కుసం రాంచందర్,చౌట పల్లిగ్రామ పార్టీ అధ్యక్షులు జనార్ధన్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ పిన్నింటి సునీల్ రావు, మాజీ ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, సదానందం, సీనియర్ నాయకులు కుమార్ రావు, మాజీ ఉపసర్పంచ్ రంగు జనార్ధన్, బొట్ల వీరస్వామి, జూలపెల్లి సురేందర్ రావు, సతీష్ రావు, అజయ్ రావు , పాపారావు, పోకల శంకర్, మండ రవి, రమేష్, సాయి, గరుగు రాజు, దారం పూర్ణచందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిజేవైఎం మహాధర్నాకు వెళ్ళకుండా ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి): బిజెపి యువ మోర్చా ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్యలపై హైదరాబాద్ లో జరిగే మహాధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా శనివారం ములుగు జిల్లాలో బిజేవైఎం నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం జరిగింది.ఈ సందర్భంగా యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాయంచు నాగరాజు మాట్లాడుతూ.. ప్రభుత్వం మహాధర్నాకు అనుమతి ఇచ్చిన కూడా మళ్ళీ ముందస్తు అరెస్టులు చేయించడం అనేది ప్రభుత్వ దివాలాకోరు తనానికి నిదర్శనమని అన్నారు.నేడు జరిగే మహాధర్నా కూడా శాంతియుతంగా జరిగేదానికి కూడా ప్రభుత్వం ఇంతలా భయపడడం అనేది వాళ్ళ చేసిన తప్పులను ఒప్పుకుంటున్నట్లు అర్థం అవుతున్నదని,అదేవిధంగా గతంలో అధికారంలోకి రాకముందు ఇదే రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు ధర్నాలు చేసే హక్కు లేదా అని ప్రశ్నించారని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ముఖ్యమంత్రి అయ్యాక ఇలా ప్రశ్నించే వారిని అనగాదొక్కాలని చూడడం సిగ్గు చేటని అన్నారు. రాజ్యాంగం గురించి మాట్లాడే కాంగ్రెస్ నాయకులు ఆ రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్నారని అన్నారు.నిరుద్యోగులకు అండగా ఉంటామని, ప్రభుత్వం ఏర్పడగానే జాబ్ నోటిఫికేషన్లు,నిరుద్యోగ భృతి 4వేల రూపాయలు ఇస్తామని చెప్పి అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట నీటి మూటగానే మిగిల్చిందని అన్నారు.ఇప్పటికైనా సిఎం రేవంత్ రెడ్డి మూసుకున్న కళ్ళు తెరిచి నిరుద్యోగ సమస్యలు తీర్చాలని, ఉద్యోగాలు వస్తాయని ఏండ్ల తరపడి కష్టపడుతూ చదువుకుంటున్న యువతీ యువకులను మోసం చేస్తూ ప్రభుత్వం పబ్బం గడుపుకుంటుందని అన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి 25 వేల పోస్టులతో డిఎస్సీ నోటిఫికేషన్ వేయాలని,అలాగే గ్రూప్ 1లో 1:100 పద్ధతినా సెలెక్ట్ చేయాలని,గ్రూప్ 2, గ్రూప్ 3 లో 3000 పోస్టులను చొప్పున పెంచి నోటిఫికేషన్ ఇవ్వాలని,ప్రభుత్వం ఏర్పడక ముందు ఇచ్చిన హామీ ఏదైతే ఉందో 2లక్షల ఉద్యోగాలు భర్తీ ప్రక్రియను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.అదే విధంగా జిఓ. 317 వల్ల ములుగు జిల్లాలో కూడా ఇక్కడి స్థానికులకు ఉద్యోగ అవకాశలు పోతున్నాయని, ఇక్కడ ఉన్న మంత్రి సీతక్క దృష్టి కేంద్రికరించి జిఓ 317 తీసివేసేవిధంగా కృషి చేసి ఇక్కడ ఉన్న వారికే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. లేనియెడల బిజేవైఎం ఆధ్వర్యంలో వణుకుపుట్టేలా ఇంకా కార్యాచరణ ఏర్పాటుచేసి ప్రభుత్వం మెడలు వంచి తీరుతామని హెచ్చరించారు. నిరుద్యోగుల సమస్యలు తీరే వరకు బిజెపి యువ మోర్చా ఎల్లపుడు అండగా ఉంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా ములుగు జిల్లాలోనే ములుగు,మంగపేట,వాజేడులో ఉన్న బిజేవైఎం నాయకుల అక్రమ అరెస్టులు చేయడం,ఇక్కడ ఉన్న మంత్రికి ఎంతలా భయం కలుగుతున్నదో అర్థం అవుతున్నదని అన్నారు. ఈ అక్రమ అరెస్టులతో ఉద్యమ్మాన్ని ఆపలేరని, ఇలా చేయడం వలన ప్రభుత్వం దిగజారుడు తనానికి నిదర్శనం అవుతుందే తప్ప వేరొకటి కాదని అన్నారు.అక్రమ అరెస్టులు చేసినంతమాత్రాన హైదరాబాద్ లో జరిగే మహాధర్నాను ఆపలేరని నిరుద్యోగులే విజయవంతం చేస్తారని అన్నారు.అరెస్టైన వారిలో బిజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కల్లెపు ప్రవీణ్, జిల్లా కార్యదర్శులు బోగిరి రాకేష్,ఇనుముల మహేష్, నాయకులు ఎల్కతుర్తి శివ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ



రాయపర్తి మండలం జూలై 20 ప్రజా జ్యోతి. మండలంలోని మైలారం గ్రామంలో ఇటీవల అనారోగ్యం తో మరణించిన ఓరుగంటి సారయ్య కుటుంబాన్ని శనివారం పరామర్శించి, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి 25 కేజీల బియ్యం, నూనె సామాను అందించిన చిర్ర వేణు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఐరెడ్డి ఎల్లారెడ్డి ముఖ్య నాయకులు దూరిశెట్టి రాజు, సంధి మహేందర్ రెడ్డి, బొమ్మినేని గౌతమ్ రెడ్డి, చిర్ర వినయ్, గుంజల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పరివాహక ప్రాంతాలలో కలెక్టర్, ఎస్పీ పర్యటన



భూపాలపల్లి బ్యూరో జూలై 20 (ప్రజా జ్యోతి) మహారాష్ట్ర చతిస్గడ్ సరిహద్దు గోదావరి పరివాహక ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ఎస్పీ కిరణ్ కారే తో కలిసి వరద సహాయక క్షేత్ర స్థాయిలో తెలుసుకోవడానికి మారుమూల గ్రామాలలో పర్యటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. అంబటిపల్లి శివారులోని పెద్దాంపేట వాగు వంతెనను పరిశీలించి అక్కడి నుండి జిల్లాలో అత్యవసర పరిస్థితులలో ఉపయోగించే వాటర్ బోట్ పనితీరును పరిశీలించి గోదావరిలో బోటులో ప్రయాణించి గోదావరి వరద ఉధృతిని పరిశీలించారు.

అక్కడి నుండి మారుమూల గ్రామమైన దమ్మూరులో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విస్తృతంగా కురుస్తున్న వర్షాల వల్ల క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి మారుమూల ప్రాంతాలలో పర్యటించడం జరిగిందని అన్నారు.విస్తారంగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పలిమెల మండల కేంద్రంలో అధికారుల నివాసాల నిర్మాణాలకు స్థల సేకరణ చేసి ప్రతిపాదనల పంపాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ**

ఆత్యధిక వర్షపాతం నమోదవుతుందనీ జిల్లాలో గోదావరి నది తో పాటు ఇతర వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లాలో 10 మంది సుశిక్షితులైన సిబ్బందితో వాటర్ బోట్ ఏ ర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ రాం మోహన్ రెడ్డి, తహసిల్దార్ హేమ, ఎంపిడిఒ శ్రీనివాస్, పంచాయితి రాజ్ డి.ఈ సాయిలు, ఎస్.ఐ లు పవన్ ,తమాషా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను అందర్నీ అంగన్ వాడి కేంద్రాలలో చేర్పించాలి

✻ సి.డి.పి.ఓ డెబోరా.



రాయపర్తి మండలం జులై 20 ప్రజా జ్యోతి. మండలంలోని మొరిపిరాల. ఆర్ .అండ్ .ఆర్ .ఎస్సీ కాలనీ.అంగన్వాడి సెంటర్ల లో శనివారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట సి . డి.పి.ఓ డెబోరా పాల్గొని మాట్లాడుతూ. రెండున్నర సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల లోపు బాలబాలికలను అంగన్వాడి కేంద్రములకు పంపివ్వాలి వారికి అంగన్వాడి సెంటర్లో ఎల్కేజీ యూకేజీ అంగన్వాడీ టీచర్లు బోధిస్తారు. గర్భిణీలకు బాలింతలకు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందిస్తున్నటువంటి పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు... ఈ యొక్క కార్యక్రమంలో మురిపిరాల సర్కిల్ సూపర్వైజర్. మాధవి లత. రాయపర్తి సూపర్వైజర్.సత్యవతి. మరియు.అంగన్వాడీ టీచర్స్ నాగపురి అరుణ. చెడుపాక శశికళ. పద్మ అంగన్వాడి ఆయాలు. ఆశా కార్యకర్తలు. విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలి

– ములుగు జిల్లా కలెక్టర్ దివాకర



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి): జిల్లా కేంద్రంలో నూతన మెడికల్ కళాశాల,సమీకృత కలెక్టరేట్ భవనాల నిర్మాణ పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర జిల్లాకేంద్రం లోని నూతన మెడికల్ కళాశాల,సమీకృత కలెక్టరేట్ భవనాల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నిర్మాణ పనులలో వేగం పెంచాలని, అవసరమైతే అదనపు వర్కర్స్ తో షిఫ్టుల వారిగా పనులు చేయించాలని నాణ్యత ప్రమాణాలు లోపించకుండా వేగంగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నిర్మాణ పనులు నిర్ణీతకాలంలో డిసెంబర్ మాసంలోపు పూర్తి చేసి అధికారులకు అందించాలని ,నూతన కలెక్టరేట్ కు వచ్చే రహదారి కూడా వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట ములుగు మండల తహశీల్దార్ తదితరులు ఉన్నారు.

## శ్రీశైలం ప్రాజెక్టుకు భారీవరద!

### -జూరాల గేట్లు ఎత్తిన అధికారులు
### -క్రమంగా పెరుగుతున్న నీటిమట్టం..

నిడమనూరు, జూలై 20(ప్రజాజ్యోతి):

కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలల్లో భారీ వర్షాల కారణంగా కృష్ణానది ఉప్పొంగడంతో కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులు నిండుకుండలా మారాయి. శ్రీశైలం వైపు కృష్ణమ్మ



వడివడిగా ఉరకలేస్తుంది. ఆల్మట్టి, నారాయణపూర్, జూరాల ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో నిండాయి. జూరాల ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 318.516 మీటర్లు కాగా ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం 317.420 మీటర్లు. పూర్తిస్థాయి నీటి నిల్వ 9.657 టీఎంసీలకు గాను ప్రస్తుతం 7.498 టీఎంసీల నీరు ఉంది.
దాంతో జూరాల ప్రాజెక్టులోని ఐదు గేట్లను ఎత్తి శ్రీశైలంకు నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల రిజర్వాయర్ స్పిల్ వే నుంచి 19,615 క్యూసెక్కులు, జల విద్యుత్ ద్వారా 37,250 క్యూసెక్కులు మొత్తం 56,865 క్యూసెక్కుల నీటిని శ్రీశైలంకు వదులుతున్నారు. దాంతో శ్రీశైలం ప్రాజెక్టుకు భారీ వరద రావడంతో ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులకు గాను ప్రస్తుతం 810.90 అడుగులకు చేరింది. మరో రెండు రోజులపాటు ఇవే వర్షాలు కురిసే అవకాశం ఉంది.

## మంటిపల్లి నరసింహ మృతదేహానికి నివాళులు అర్పించిన వేముల వీరేశం

నార్కట్ పల్లి జులై 20( ప్రజా జ్యోతి)
శుక్రవారం సాయంత్రం ప్రమాదవశాత్తు మరణించిన నార్కట్ పల్లి మండలం పల్లె పహాడ్ గ్రామానికి చెందిన



కాంగ్రెస్ పార్టీ నాయకులు మంటిపల్లి నరసింహ మృతదేహానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొని, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తక్షణ సహాయం కింద 50వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జేరిపోతుల భరత్ గౌడ్, దూదిమెట్ల సత్తయ్య యాదవ్, ఐత రాజు యాదయ్య, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, పాశం శ్రీనివాస్ రెడ్డి, బత్తుల ఉషయ్య, సట్టు సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన పెయింటర్ అసోసియేషన్ సభ్యులు

భువనగిరి,జులై 20 (ప్రజాజ్యోతి)

శ్రీ వినాయక పెయింటర్స్ అసోసియేషన్,తరపున కార్మికుడు,జేరిపోతుల మల్లేష్ దశదినకర్మకు,16వేల,రూ,ఆర్థిక సహాయాన్ని,వారి



కుటుంబ సభ్యులకు అసోసియేషన్ సభ్యులు, అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కరకాల,రమేష్ మాట్లాడుతూ తోటి కార్మికుడు, చనిపోతే మానవత్వం తో ఆర్థిక సహాయం అందజేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. ఈకార్యక్రమంలో మాటూరు,శ్రీనివాస్,ఆంజనేయులు,గోపి,శివకుమార్ సిరిపంగ నాగరాజు,బర్రె పాండు,రాజు,దర్గాయ్ శ్యామ్, బందెల బిక్షపతి,పాశం నరేష్, కాశపాక, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవ తో

### దామరచర్ల లో మెడికల్ క్యాంప్ ఏర్పాటు

మిర్యాలగూడ, జులై 20,( ప్రజా జ్యోతి ):
సీజనల్ వ్యాధులతో అల్లాడుతున్న దామరచర్ల మండల కేంద్రంలో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ చొరవ తో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. మేజర్ మండల కేంద్రమైన దామరచర్ల లో విష జ్వరాలు విజృంభించి ఇంటికో పేషెంట్ అన్న చందంగా మారాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్నప్పటికీ గ్రామానికి దూరంగా ఉండటంతో



ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానిక మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్న యాదవ్ ఎమ్మెల్యే బిఎల్ఆర్ దృష్టికి తీసుకుపోవటంతో స్పందించిన ఆయన వైద్యశాఖ అధికారులతో మాట్లాడి గ్రామపంచాయతీ కార్యాలయంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలంటూ కోరారు. మండల వైద్యాధికారి డాక్టర్ నాగేశ్వర రావు ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి రోగులకు పరీక్షలు జరిపి,మందులు ఉచితంగా అందజేశారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా:

### -జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్ రెడ్డి

హుజూర్ నగర్ జూలై 20(ప్రజా జ్యోతి)

హుజూర్ నగర్ న్యాయస్థానాలలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్



రెడ్డి హామీ ఇచ్చారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా శనివారం ఆయన న్యాయస్థానాన్ని సందర్శించిన సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఎనిమిది వేలకు పైగా కేసులు పెండింగ్ లో ఉన్నాయని అట్టి కేసులను ఒకే ఒక్క న్యాయమూర్తి పరిష్కరించటం చాలా ఇబ్బందికరంగా ఉంటుందని అంతేకాకుండా కక్షిదారులకు కాలయాపన జరగడంతో పాటు సత్వర న్యాయం జరగడం సాధ్యం కాదని చెప్పారు. అందువల్ల హుజూర్ నగర్ కు అదనపు జూనియర్ సివిల్ చేసి కోర్టును మంజూరు చేయడం జరిగిందనీ, అయినప్పటికీ పెండింగ్ కేసుల భారం తీవ్రంగా ఉండటంతో మరొక అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరి కొరకు హైకోర్టుకు ప్రతిపాదనలు పంపుతానని తెలిపారు. ఇప్పటికే మంజూరైన అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ఆగస్టు నెలలో హైకోర్టు న్యాయమూర్తులు ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని ఆయన తెలిపారు. రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తిగా మరియు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తిగా పూర్తి కాలపు న్యాయమూర్తులను నియమించేందుకు హైకోర్టుకు నివేదిక పంపుతామన్నారు. స్థానిక న్యాయస్థానంలో తాగునీటి సమస్య, సిబ్బంది కొరత తదితర ఇతర కారణాలు తన దృష్టికి వచ్చాయని వాటిని త్వరలోనే పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభోత్సవ ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం నూతన న్యాయస్థానాల భవన సముదాయం, న్యాయమూర్తుల నివాస గృహ భవన సముదాయాలు నిర్మాణాల కొరకు కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని ఆయన పరిశీలించి వాటి నిర్మాణాల కొరకు అంచనా వ్యయాల నివేదికను అందజేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. అట్టి నివేదికను హైకోర్టుకు నివేదిస్తామన్నారు. తనకు ఆప్యాయంగా స్వాగతం పలికి తనను ఘనంగా సత్కరించిన ఆర్ అసోసియేషన్ న్యాయవాదులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్,జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సాముల రాంరెడ్డి, జక్కుల వీరయ్య, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, నట్టే సత్యనారాయణ, అంబటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసుల రవికుమార్, జక్కుల నాగేశ్వరరావు, ఎంఎస్ రాఘవరావు, ధూళిపాళ శ్రీనివాసరావు, కొట్టు సురేష్, కమతం నాగార్జున, వి జి కె మూర్తి, సురేష్, నాయక్, శంకర్ నాయక్, వెంకటేష్ నాయక్, సైదులు, కృష్ణయ్య, మీసాల అంజయ్య, నాగేష్ రాథోడ్, మహిళా న్యాయవాదులు శ్రీనివాసుల రేణుకాదేవి, కోలా రమాదేవి, సుంకరి ప్రదీప్తి, మంత్రిప్రగడ దీపిక, జుట్టుకొండ సంధ్య, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దటంలో పేరెంట్స్,టీచర్ల పాత్ర కీలకం

మిర్యాలగూడ, జులై 20,( ప్రజా జ్యోతి ):
విద్యార్థుల భవితవ్యానికి పేరెంట్స్,టీచర్లే మార్గదర్శకులుగా నిలవాలని పలువురు అన్నారు. శనివారం బకల్వాడి పాఠశాలలో జరిగిన 'భాగస్వాములుగా తల్లిదండ్రులు' అన్న అంశం పై ప్రధానోపాధ్యాయులు ఏ.కరుణాకర్ రెడ్డి అధ్యక్షతన పేరెంట్స్, టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఇంటి వద్ద విద్యార్థిని విద్యార్థులు చదువుకోవడానికి స్టడీ కార్నర్స్ ఏర్పాటు చేయాలని, టీవీ, సెల్ ఫోన్ తో కాలక్షేపం చేయకుండా తల్లిదండ్రులు గమనించాలని ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పాఠశాల భౌతిక వనరుల పెంపుదలకు తల్లిదండ్రులు భాగస్వాములుగా పాటుపడాలని కోరారు. సమావేశంలో పాల్గొన్న పిల్లల తల్లిదండ్రులు పాఠశాల వనరులు వసతులు విద్యారంగ విషయాల మీద చర్చించారు. చినిగిన ప్యాంట్లు,చింపిరి జుట్లు విద్యార్థుల వేషధారణలో మార్పు రావాలని అందుకు తల్లిదండ్రులు వారి ప్రవర్తన పట్ల శ్రద్ధ తీసుకోవాలని పలువురు టీచర్లు ఈ సమావేశంలో తల్లిదండ్రుల దృష్టికి తీసుకొచ్చారు. పాఠశాల సహోపాధ్యాయులు ప్రభాకర్ మాట్లాడుతూ కనీస వసతుల పట్ల స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకరావడం జరిగిందని,




సాధ్యమైనంత త్వరగా టాయిలెట్స్, మంచినీటి వసతి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. సమావేశాన్ని ఉద్దేశించి జియావుద్దీన్ ,సైదులు ,ఉదయ, రా%శీ%బాయమ్మ,గిరిజ, సంధ్య, వార్డెన్ మురలి.సీఆర్పి నాగేందర్ తదితరులు మాట్లాడగా విద్యార్థులు వివిధ ప్రక్రియల్లో సాదించిన ఫలితాల్ని పాఠశాల పని తీరును తల్లిదండ్రులకు వివరించడం జరిగింది.

## రైతు బీమాకు దరఖాస్తు చేయండి

### మండల వ్యవసాయ అధికారి ఎస్.వెంకన్న...

కొండమల్లేపల్లి,జూలై 20,ప్రజా జ్యోతి:

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని కొండమల్లేపల్లి మండల వ్యవసాయ అధికారి ఎస్ .వెంకన్న తెలిపారు. వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు కొత్తగా పాసుబుక్కులు వచ్చిన రైతులు గతంలో ,చేసుకొని వారు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. రైతులు 18- 59 సంవత్సరాల మధ్య వయసు గలవారు ఈ రైతు బీమాకు అర్హులని తెలిపారు. ఇదివరకు ఉన్న బాండులో నామిని వివరాలు మార్చుకునే అవకాశం కూడా కలదని ఆయన తెలిపారు. అలాగే రైతు బీమా దరఖాస్తు కు కావలసిన జిరాక్స్ కాపీల వివరాలు తెలుపుతూ భూమి పాసుబుక్కు, ఆధార్ కార్డు, దరఖాస్తు ఫారం, నామిని ఆధార్ కార్డు,జిరాక్స్ కాపీలను వ్యవసాయ విస్తరణ అధికారులకు (ఏఈఓ) అందజేయాలన్నారు. ఈ యొక్క రైతు బీమా చివరి తేదీ 31-7-2022 ఈ యొక్క అవకాశాన్ని కొండమల్లేపల్లి మండలంలోని రైతులు వినియోగించుకోవాలని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## దొంగతనాలు జరగకుండా

భువనగిరి,జులై 20 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసులతో క్రైమ్ రివ్యూ మీటింగ్,నిర్వహించిన డీసీపీ రాజేష్,చంద్ర ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా లో క్రైమ్,రేటును దొంగతనాలను నివారించుటకు పోలీసులకు ప్రత్యేక సూచనలు,చేసారు. అదే విధంగా,రాత్రి పూట గ్రామాలలో పట్టణాలలో రాత్రి పూట,గస్తీ పెంచాలని. అనుమానిత వ్యక్తులపైచర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పలు కేసులలో,కోర్టు కు హాజరు కాని వారు క్రమం తప్పకుండ కోర్టుకు హాజరు. కావాలని అన్నారు. కోర్టు కు హాజరు కాని వారిని మళ్ళీ జైలుకు,పంపించడం జరుగు తుందని హెచ్చరించారుకేసు విషయం లో ప్రజలు,పోలీస్ స్టేషన్ కి వస్తే వారితో మర్యాదగా ఉండాలని పూర్తిగా సహకరించి వారికి న్యాయం చేయాలనీ పోలీస్ అధికారులను ఆదేశించారు. దానితో,పాటు పోలీస్ స్టేషన్ లో పెండింగ్ లో కేసులను



కేసులను త్వరగా పూర్తి చేయాలనీ ఆదేశించారు. డ్యూటీ లో ఎక్కడైనా అలసత్వం వహిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో పలు పోలీస్ స్టేషన్ ల ఏసీపీ.లు సీఐ,లు ఎస్ ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి రైతు మృతి

రాజాపేట, జూలై 20 (ప్రజా జ్యోతి )
రాజాపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన రైతు నిమ్మల అనంతరెడ్డి (54) ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. శనివారం మృతుని కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ లో చేసిన ఫిర్యాదు ప్రకారం తన వ్యవసాయ భాయి వద్దకు శనివారం రోజు వెళ్లిన అనంతరెడ్డి రాత్రి వరకు తిరిగి రాకపోవడంతో వెళ్లి చూడగా వ్యవసాయ బాయిలో పడి అపస్మారక స్థితిలో ఉన్న ఆయనను వెంటనే చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించగా ఆయన చనిపోయినట్లు తెలిపారు. ఈ విషయంపై



ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ దర్యాప్తు చేసి కేసు నమోదు అనంతరం శవాన్ని పోస్టుమార్టం చేసిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## భవిష్యత్ తరాల కోసం భాద్యతగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

### - ఆర్డీఓ జి.శ్రీనివాసరావు

మిర్యాలగూడ, జులై 20,( ప్రజా జ్యోతి ) :
భవిష్యత్ తరాల బాగు కోసం ప్రతి మనిషి భాద్యతగా ఒక మొక్కను నాటాలని మిర్యాలగూడ ఆర్డీవో జి. శ్రీనివాసరావు అన్నారు. శనివారం



మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామంలో మేధా ఫౌండేషన్, మెగా డిస్టెన్స్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీల సంయుక్త ఆధ్వర్యంలో రెండువేల మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన తాహా సిల్దార్ హరిబాబు తో కలిసి పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ చెట్లు నరకడం వల్ల వాతావరణంలో పెను మార్పులు సంభవించి భవిష్యత్ తరాల వారికి ప్రమాదాలను అందించే వారమవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో స్వచ్ఛమైన గాలి దొరకడం కష్టమే అన్నారు. అందువల్ల ప్రతి మనిషి బాధ్యతగా భావించి రానున్న తరాల వారికి స్వచ్ఛమైన గాలి,ఆరోగ్యం అందించేందుకు మొక్కలను నాటి,వాటి సంరక్షణ బాధ్యతలను తీసుకోవాలని కోరారు. తాహాసిల్దార్ హరిబాబు మాట్లాడుతూ వృక్షజాతిని మనం కాపాడుకోలేకపోతే సమస్త మానవాళికి ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. సమాజ హితం కోసం మేధా ఫౌండేషన్ సభ్యులు చేస్తున్న సేవలుఅభినందనీయమన్నారు. అనంతరం గ్రామంలోని హై స్కూల్ తోపాటు ప్రధాన కూడలిలో వారు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు మేడ సురేందర్ రెడ్డి,తక్కెళ్ళపల్లి శ్రీను, హెచ్ఎం మంగ్యానాయక్, మిర్యాలగూడ బార్ అసోసియేషన్ లైబ్రరీ సెక్రెటరీ ధీరావత్ రవినాయక్, మెగా డిస్టెన్స్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ డైరెక్టర్లు సిహెచ్ రవికుమార్, అంజి,సభ్యులు వేణు, నాగరాజు,నాగేంద్రబాబు,కిరణ్ తదితరులు ఉన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు వచ్చేలోపే గ్రామాలల్లో జెండాలు

### ఆవిష్కరణలు చేయాలి -ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ చిన్న మాదిగ

నిడమనూరు,జూలై 20(ప్రజాజ్యోతి):

నిడమనూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ దిమ్మల నిర్మాణం,జె జెండా ఆవిష్కరణలు జరపాలని కోరుతూ మాన్య మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శనివారం నిడమానూరు మండలంలోని వల్లభాపురం ఎమ్మార్పీఎస్,గ్రామ కమిటీ సమావేశానికి ముఖ్య అతిధిగా ఎమ్మార్పీఎస్,ఎంఎస్ పి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ చిన్న మాదిగ హాజరై మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా అనేక సామాజిక మానవతా ఉద్యమాలతో



తెలుగు నేలను పున పాలకుల కుట్రలను చేదిస్తు, ఉద్యమ ద్రోహుల వెన్నుపోట్లను భరిస్తూ, స్వార్ధపరుల కల్పించే అడ్డంకులను ఎదుర్కొంటూ ఎమ్మార్పీఎస్ ,ఉద్యమం 30 ఏండ్లుగా సజీవంగా నిలబడిందంటే మంద కృష్ణ మాదిగ సమర్థవంతమైన నాయకత్వమే కారణమని అన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో సుదీర్ఘంగా నడుస్తున్న అతి పెద్ద ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ మాత్రమే, ఇన్ని ఏండ్ల పోరాటంలో మాదిగ జాతికి ఆత్మగౌరవం, అస్తిత్వం, గుర్తింపుతో పాటు మొదటి దశలో ఎస్సీ వర్గీకరణ సాధించడం ద్వారా 25 వేల ఉద్యోగాలను ఎమ్మార్పీఎస్ అందించిందని అన్నారు. అలాగే మానవతా దృక్పథంతో గుండె జబ్బుల చిన్నారుల కోసం, వికలాంగులు వృద్ధులు వితంతువుల కోసం, తెలంగాణ అమరవీరుల కోసం, హత్యలకు అత్యాచారాలకు గురైన మహిళల కోసం ఇలా ఎన్నో పోరాటాలు చేసి వారి సమస్యలు పరిష్కరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు. గోవిందు రమణయ్య, ఇరుగంటి శ్రీను ,బోయ రవి, బొల్లంపల్లి మైసయ్య, ఇరుగంటి లింగయ్య ,గోవిందు , బసవయ్య,తదితరులు, పాల్గొన్నారు

## భువనగిరి వ్యవసాయ మార్కెట్,కమిటీలో

### అమ్మకానికి డేటా,ఎంట్రీ ఆపరేటర్ పోస్ట్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు

భువనగిరి,జులై 20 (ప్రజాజ్యోతి)
భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ లో లో,గత కొద్ది రోజులుగా,డేటా ఎంట్రీ ఆపరేటర్,పోస్ట్ ఖాళీగా ఉంది. అట్టి,పోస్టును,జిల్లా,కలెక్టర్ కి మరియు,ఉపాధి కల్పన అధికారికి తెలియకుండా నే డేటా,ఎంట్రీ పోస్టును అమ్ముకునే,ఆలోచనలో పడ్డారు. అధికారులు. డేటా ఎంట్రీ ఆపరేటర్,పోస్ట్ భర్తీ సాఫీ గా భర్తీ చేస్తే డబ్బులు రావని



అడ్డదారుల్లో,ఈజీ గా డబ్బు, సంపాదించొచ్చు అనే వక్ర బుద్ధిని ఎంచుకున్నవ్యవసాయ మార్కెట్ కమిటీ భువనగిరిలో, గత కొద్ది రోజులుగా,పని చేస్తున్న,డీఈవో,రాక పోవడంతో,అతని స్థానంలో నిబంధనలకు,విరుద్ధంగా అక్రమంగా,డీఈఓ పోస్టును భర్తీ చేయడం జరిగింది. జిల్లా ఉపాధి,అధికారి గానీ జిల్లా కలెక్టర్,గాని మార్కెటింగ్ శాఖకు సంబంధించిన పై అధికారులు కానీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా,రెండు లక్షల,రూపాయలు తీసుకొని నియమించినట్టు సమాచారం కావున,ఇట్టి నియామకాన్ని రద్దుచేసి నిబంధనల ప్రకారం నియమించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించగలరని స్థానిక నిరుద్యోగ యువత డిమాండ్,

## ముప్పై నెలలు దాటిన పిల్లలు అందరినీ అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలి:

### -8వ వార్డు కౌన్సిలర్ చిలకబత్తిని సౌజన్య

హుజూర్ నగర్ జూలై 20 (ప్రజా జ్యోతి)
ముప్పై నెలలు దాటిన పిల్లలు అందరినీ అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలనీ 8వ వార్డు కౌన్సిలర్ చిలకబత్తిని సౌజన్య అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ హుజూర్ నగర్ వారి ఆధ్వర్యంలో గోవిందపురం 1 సెంటర్ అంగన్వాడి కేంద్రంలో 8వ వార్డు కౌన్సిలర్ చిలక బత్తిని సౌజన్య ప్రారంభించారు, ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ప్రతి 30 నెలలు దాటిన పిల్లలు అందరినీ అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని తల్లిదండ్రులకు సూచించారు, అంగన్వాడి కేంద్రాల్లో ప్రభుత్వం చేపడుతున్నటువంటి పౌష్టిక ఆహారాలను పిల్లలు మరియు గర్భిణీ స్త్రీలు వినియోగించుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గోవిందపురం సెక్టర్ 1 అంగన్వాడి టీచర్ సిహెచ్ శాంత అంగన్వాడీ హెల్పర్ దగ్గుపాటి రాణి మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత




**సిరికొండ,జూలై 20 ప్రజా జ్యోతి (ప్రతినిధి):**..బ్యాంక్ ఆఫ్ బరోడా 117 ఫౌండేషన్ డే (వార్షికోత్సవం) సందర్భంగా మండలంలోని కొండూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు బ్యాంక్ ఆఫ్ బరోడా సిరికొండ బ్రాంచ్ సీనియర్ మేనేజర్ జయ ప్రకాష్ నోటు పుస్తకాలు పరీక్ష అట్టలు డ్రాయింగ్ పుస్తకాలు అందజేయడం జరిగింది. అనంతరం మేనేజర్ మాట్లాడుతూ నేటి పిల్లలే భావితరాలకు మార్గదర్శకులు అవుతారని కాబట్టి విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా విని ఉన్నత చదువులు చదవాలని పరీక్షలు బాగా రాయాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా సీనియర్ మేనేజర్ జయప్రకాష్ సిబ్బంది సుధాకర్ ,(బిసి పాయింట్)బండి నరేష్ ,ఏ .నరేష్ ,బ్యాంకు కస్టమర్ రాజన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

### జాతీయ సంఘటన ప్రధాన
## కార్యదర్శిని కలిసిన జిల్లా బీజేపీ ఎమ్మెల్యేలు



**నిజామాబాద్ జూలై 20 ప్రజా జ్యోతి (బ్యూరో)** బిజెపి జాతీయ సంఘటన ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్ జీ ని శనివారం రోజున ఆయన నివాసంలో బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి పటేల్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు మోరెపల్లి సత్యనారాయణ లు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా యొక్క రాజకీయ పరిస్థితులు, అభివృద్ధి తదితర అంశాల పైన చర్చించారు జిల్లా అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

### నూతన భారతీయ చట్టాల గురించి న్యాయ సలహాలు
## అందించిన డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూటర్ లక్ష్మీ నర్సయ్య

– బదిలీపై వచ్చిన పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కి సన్మానం



**నిజామాబాద్ జూలై 20 ప్రజా జ్యోతి (బ్యూరో):** తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ జి వైజయంతి ఆదేశాల మేరకు శనివారం డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూటర్ లక్ష్మీ నర్సయ్య నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలలోని కోర్టులలో విధులు నిర్వహిస్తున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమీక్ష నిర్వహించారు. ఇట్టి సమావేశంలో భారతీయ న్యాయ సన్నిహిత 2023 భారతీయ సాక్ష అభినయం 2023 భారతీయ నాగరిక సురక్ష సంహిత 2023 చట్టాల గురించి క్లుప్తంగా వివరించారు ప్రతి పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన విధులను శ్రద్ధతో నిర్వహించి నూతన చట్టాలను అవలంబించి నేరస్తులకు శిక్ష పడేటట్లు కృషి చేయాలని కోరారు. అదేవిధంగా బదిలీపై వచ్చిన ఎండి రహీముద్దీన్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నిజామాబాద్ మరియు జీ రామకృష్ణ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రథమ శ్రేణి కోర్టు ఆర్మూర్ లను సత్కరించారు. ఈ సమావేశంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ బంటు వసంత్, శ్యామ్ రావు, డాక్టర్ సమ్మయ్య ఖాందేశ్ శ్రీనివాస్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు భూసారపు రాజేష్ గౌడ్, మహమ్మద్ రహీముద్దీన్, అశోక్, శివరాం నాయక్, చిదిరాల రాణి, జి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బోధన్‌లో ఘనంగా ఊర పండుగ

**బోధన్,జులై 20 (ప్రజా జ్యోతి) :** బోధన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ ప్రజలు శనివారం నాడు ఘనంగా ఊర పండుగను జరుపుకున్నారు.కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ గుడి,మర్రి మైసమ్మ, కందరి మైసమ్మ,మహాలక్ష్మి మందిరం చావిడి ప్రాంగణం నడివూరు హనుమాన్ మందిరం మీదుగా ఊరేగింపు నిర్వహించారు. అమ్మవార్లకు ధూప దీప నైవేద్యాలు,మంగళ హారతులతో భక్తులు మొక్కులు సమర్పించుకున్నారు. ఊరేగింపు డప్పు వాయిద్యాలతో పోతరాజు విన్యాసాలతో కొనసాగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### దారుగల్లి ప్రభుత్వ హైస్కూల్‌లో
## నెలకొన్న సమస్యలు పరిష్కారించాలని విద్యార్థులతో కలిసి ధర్నా




**నిజామాబాద్, జులై 20 ప్రజా జ్యోతి (బ్యూరో):** నగరంలో ఉన్న హమాల్ వాడి దారుగల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హమాల్ వాడి దారుగల్లి ప్రభుత్వ హై స్కూల్ లో పి.డి ఎస్.యూ ఆద్వర్యంలో సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులతో కలిసి నిరసన తెలపటం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వర్షాకాలం వచ్చిందంటే స్కూల్ ప్రాంగణంలో వర్షపు నీరు చేరి డ్రెయినేజీ కి వెళ్ళే దారి లేక అక్కడే నీళ్లు జమవుతున్నాయని , విద్యార్థులు క్లాస్ రూమ్స్ లోకి వెళ్ళాలన్న బయటకు రావాలన్న నీటి లో నుండి నడుచుకుంట రావాల్సిందేనని,చిన్న వర్షానికే ఇలా ఉంటే పెద్ద వర్షం పడితే పరిస్థితి ఊహించలేనిదని,స్కూల్ బిల్డింగ్ కి నీటి తడి వస్తుందని,100 కి పైగా ఉన్న విద్యార్థులకు 2 బాత్రూమ్‌లు మాత్రమే ఉన్నాయని,విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కూడా విజిట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.డి ఎస్. యూ నాయకులు మనోజ్, భరత్, అనిల్, రామ్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**బోధన్,జూలై 20 (ప్రజా జ్యోతి) :** అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని జిల్లా సహాయ కార్యదర్శి లవిశెట్టి ప్రసాద్ డిమాండ్ చేస్తూ మండల విద్య వనరుల కేంద్రం లోని ఏ ఓ సమతకు శనివారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతయ్య కమిషన్ ను ప్రైవేటు పాఠశాలలు పట్టించుకోవడంలేదని అన్నారు.అదేవిధంగా జీవో నెంబర్ 01,42,91 ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు విక్రయించడం, పాఠశాలలో స్కూల్ యూనిఫామ్స్,టై, బెల్ట్స్ అమ్మ వద్దని నిబంధనలు చెబుతున్న కార్పొరేట్ పాఠశాలలు పట్టించుకోవడంలేదని వాటిపైన చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ప్రైవేట్ పాఠశాలలు స్కూల్ ఫీజులు పెంచాలంటే పేరెంట్స్ కమిటీతో చర్చించి పెంచాలి. అంతేకానీ ఆ నిబంధనను ఉల్లంఘించి ఇష్టానుసారంగా ఫీజులు పెంచడం దారుణం అని అన్నారు.పాఠశాలల్లో ఫీజుల స్ట్రక్చర్ బోర్డు ని వెంటనే ఏర్పాటు చేసే విధంగా జీవో ఇవ్వాలని తెలిపారు. లేకపోతే భవిష్యత్తులో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రఘు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## నిర్లక్ష్యం బాధ్యతారాహిత్యం వల్లే రోడ్డు ప్రమాదాలు

- జిల్లా జడ్జి సునీత కుంచాల
- మైనర్లకు వాహనాలు ఇచ్చి శిక్షలకు గురికావద్దని తల్లిదండ్రులకు హితవు
- న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు
- పంద్రాగస్టు తర్వాత హెల్మెట్ నిబంధనను తప్పనిసరి చేస్తాం: సీపీ వెల్లడి






**నిజామాబాద్, జూలై 20 ప్రజా జ్యోతి (బ్యూరో) :** నిర్లక్ష్యం, బాధ్యతా రాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని నిజామాబాద్ జిల్లా జడ్జి సునీత కుంచాల, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా పోలీస్ శాఖ సౌజన్యంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం 'మైనర్ డ్రైవింగ్ – డ్రంకెన్ డ్రైవింగ్' అంశంపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో జిల్లా జడ్జి సునీత కుంచాల ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన ఆవశ్యకత గురించి నొక్కి చెప్పారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా అతివేగంగా వాహనాలు నడపడం,మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటివి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతున్నాయని అన్నారు. ముఖ్యంగా 18 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన మైనర్లు వాహనాలు నడుపుతూ ప్రమాదాలను కొని తెచ్చుకుంటున్నారని, వ్యక్తిగతంగా వారి కుటుంబాలతో పాటు సమాజానికి, ఇతరులకు కూడా తీరని నష్టం చేకూరుస్తున్నారని ఆందోళన వెలిబుచ్చారు. దీనిని నివారించాలని లక్ష్యంతో ప్రభుత్వం కఠిన చట్టాలను అమలులోకి తెచ్చిందని, మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులు కూడా నేరస్థులుగా పరిగణించబడతారని అన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే, వారితో పాటు తల్లిదండ్రులకు కూడా చట్ట ప్రకారం మూడేళ్ళ కారాగార శిక్ష, రూ. 25 వేల వరకు జరిమానా విధించబడుతుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎట్టి పరిస్థితుల్లోనూ మైనర్లకు వాహనాలు నడిపేందుకు అనుమతించకూడదని, లైసెన్స్ కలిగిన వారు మాత్రమే వాహనాలు నడపాలని జిల్లా జడ్జి హితవు పలికారు. నేటి సమాజంలో అత్యధికమంది యువకులు, విద్యార్థులు రోడ్డు ప్రమాదాల గురించి ఏమాత్రం పట్టింపులేనితనం ప్రదర్శిస్తున్నారని, ఇష్టారీతిన వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులై నిండు ప్రాణాలు కోల్పోతున్నారని, ఎదుటివారికి నష్టం చేకూరుస్తున్నారని అన్నారు. మనపై కుటుంబం ఆధారపడి ఉందని గమనించి బయటికి వెళ్ళేటప్పుడు తప్పక ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, లేకుంటే కుటుంబం మొత్తం చిన్నాభిన్నం అయ్యే దుస్థితి నెలకొంటుందని అన్నారు. దేశంలో రోడ్డు ప్రమాదాల వల్ల ప్రతి గంటకు 19 మంది మృత్యువాత పడుతున్నారని, ఇది ఎంతో ఆందోళన కలిగించే అంశమని, ప్రతి ఒక్కరు దీని గురించి ఆలోచించాలని హితవు పలికారు. ఎన్ని చట్టాలు వచ్చినా, ప్రభుత్వ యంత్రాంగం ఎంతటి కఠిన చర్యలు చేపట్టినా కూడా, మీ ఆలోచనా విధానాల్లో మార్పు రానంతవరకు రోడ్డు ప్రమాదాల పరిస్థితిలో మార్పు రాదని అభిప్రాయపడ్డారు. సమాజానికి మనవంతు బాధ్యతగా మనం ఏం చేస్తున్నాం అనేది ప్రతి ఒక్కరు ఎవరికివారు ఆత్మవిమర్శ చేసుకుని విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అతివేగం అనర్థదాయకమని జాగ్రత్తలు సూచించారు. రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోతే, తల్లిదండ్రులు పడే మానసిక క్షోభ వర్ణనాతీతమని అన్నారు. ఒకవేళ ప్రాణాలు దక్కినా, తీవ్ర గాయాలపాలై అచేతనావస్థకు చేరితే ఇతరులపై ఆధారపడి జీవితం గడపాల్సి రావడం ఎంతో దుర్భరంగా ఉంటుందని గుర్తు చేశారు. ప్రమాదాలను నిలువరించేందుకు ప్రతిఒక్కరు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ, తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హితవు పలికారు. ఇకపై మైనర్లు వాహనాలు నడిపినా, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోయినా చట్ట ప్రకారం కఠిన శిక్షలు అమలయ్యేలా చూస్తామన్నారు. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీటు బెల్టు ధరించకపోవడం, అతివేగం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, ఓవర్ టేక్ చేయడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, సామర్థ్యానికి మించి ఎక్కించుకోవడం, రాంగ్ సైడ్ వెళ్లడం, సిగ్నల్స్ జంప్ చేయడం తదితర కారణాల వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. నిజామాబాద్ జిల్లాలో గడిచిన ఏడాదిన్నర కాలంలోనే రోడ్డు ప్రమాదాలలో 550 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. దేశవ్యాప్తంగా చూస్తే, 2018 నుండి 2022 వరకు ఐదేళ్ల వ్యవధిలో 22.15 లక్షల వరకు రోడ్డు ప్రమాద ఘటనలు చోటుచేసుకుని, 8 లక్షల మంది అకాలమరణం చెందారని సీ.పీ ఆవేదన వెలిబుచ్చారు. జిల్లా కేంద్రమైన నిజామాబాద్ నగర జనాభా మూడున్నర లక్షలు కాగా, ప్రమాదాలలో అంతకు రెట్టింపు సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారంటే రోడ్డు ప్రమాదాల తీవ్రత ఏ స్థాయిలో ఉందనేది అర్థం చేసుకోవచ్చని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం ప్రమాదాల పెచ్చుమీరేందుకు కారణమవుతోందని ఆక్షేపించారు. మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమైతే కఠిన శిక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. ముఖ్యంగా యువత అతివేగాన్ని మానుకోవాలని, రోడ్డు భద్రతా నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎంతో అప్రమత్తతో వాహనాలు నడపాలని సీ.పీ హితవు పలికారు. ముఖ్యంగా ద్విచక్రవాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపే వారు విధిగా సీటు బెల్ట్ ధరించాలని సూచించారు. వచ్చే ఆగస్టు 15 తరువాత హెల్మెట్ నిబంధనను తప్పనిసరి చేస్తామని, హెల్మెట్ ధరించని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సులో టీ.జీ.ఎస్.పీ 7వ బెటాలియన్ కమాండెంట్ రోహిణీ ప్రియదర్శిని, ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, ఆర్మూర్ ఏ.సీ.పీ బస్వారెడ్డి, బోధన్ ఏ.సీ.పీ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ఆయా కళాశాలల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం




**రెంజల్ ప్రజా జ్యోతి జూలై 20 :** విధి నిర్వహణలో ఉద్యోగరీత్యా బదిలీలు కావటం సర్వసాధారణమైనని ఎంపీడీవో శ్రీనివాస్, కాంప్లెక్స్ హెచ్ఎం ఆంజనేయులు అన్నారు. శనివారం రెంజల్ మండలంలోని కూనేపల్లి ప్రభుత్వ మరియు ప్రైమరి పాఠశాలలోని ఉపాధ్యాయుల బదిలీపై వెళ్లడంతో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వారికి ఘనంగా సన్మానం చేపట్టారు. విధి నిర్వహణలో విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చి వారి భవిష్యత్తును బంగారు మయంగా తీర్చిదిద్దే ఘనత కేవలం ఉపాధ్యాయులైన అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, గ్రామ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు శ్రీనివాస్, లింగం, సాయిలు,మల్లేష్, రామ్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

### అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో
## విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి




**నిజామాబాద్, జులై 20 ప్రజా జ్యోతి (బ్యూరో):** రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని పి.డి.ఎస్.యూ ఆర్మూర్ డివిజన్ అధ్యక్షులు ప్రిన్స్ డిమాండ్ చేశారు. ధర్పల్లి మండల కేంద్రంలో పి.డి.ఎస్.యూ ఆర్మూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మరియు డిగ్రీ కళాశాల విద్యార్థులతో కలిసి ఎంఈఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్స్ మాట్లాడుతూ... గత పది సంవత్సరాల కాలంలో విద్యారంగాన్ని కెసిఆర్ ప్రభుత్వం భ్రష్టు పట్టించాడని, కాంగ్రెస్ ప్రభుత్వం అయినా విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్ లో 30 శాతం నిధులు కేటాయించాలని, పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ 8 వేల కోట్ల రూపాయలు విడుదల చేయాలని, విద్యాశాఖ మంత్రిని నియమించాలని , అసెంబ్లీ సమావేశలలో శ్రీ చైతన్య నారాయణ విద్యాసంస్థలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు మరియు అసెంబ్లీ ముట్టడి లాంటి కార్యక్రమాలు కూడా చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంశీ,షాభాజ్, నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమా పథకానికి దరఖాస్తులు స్వీకరణ

**నాగిరెడ్డిపేట్,జులై 20(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని ఆయా గ్రామాల రైతులు జూన్ 28 ,2024 నాటికీ కొత్తగా పట్టా పాస్ బుక్ పొందిన రైతులు రైతు బీమా పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి విజయ్ శేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు .రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకునేందుకు గాను వయో పరిమితి 18ఏండ్ల నుంచి 59ఏండ్ల వయసు ఉన్న రైతులు అర్హులని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసే అభ్యర్థులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు వివరాలతో రైతు బీమా దరఖాస్తు ఫారం నింపి సంబందిత ఏఈఓ లకు అందజేయలని ఆగస్ట్ 5వ తేది వరకు దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి విజయ్ శేఖర్ కోరారు. సవరణలు ఉంటె చేసుకోవచ్చు. రైతు భీమా పథకంకు ఇదివరకే నమోదు చేసుకున్న రైతులు ఏమైనా సవరణలు ఉంటే సరి చేసుకోవాలని ప్రమాదవశాత్తు నామినీ చనిపోయినా కొత్త నామినీ మార్పు కోరకు వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గర దరఖాస్తు చేసుకోవాలని పట్టాదార్ పాసుబుక్ ఉండి ఇదివరకు నమోదు చేసుకొని రైతులు కూడా పూర్తి వివరాలతో సంబంధిత ఏఈఓలకు సంప్రదించాలని అయన తెలిపారు.



## న్యాక్ కేంద్రంను సందర్శించిన రురల్ ఎమ్మెల్యే

**నిజామాబాద్ ,జులై 20 ప్రజా జ్యోతి (బ్యూరో):** జిల్లాకేంద్రంలోని రురల్ పరిధిలో గలా న్యాక్ (నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్) కేంద్రంను శనివారం రురల్ శాసనసభ్యులు డాక్టర్ ఆర్ భూపతి రెడ్డి సందర్శించారు. అనంతరం అక్కడ నిరుద్యోగ యువకులకు ఇస్తున్న ఉచిత శిక్షణ మరియు ఉపాధి కల్పన కొరకు నిర్వహిస్తున్న కోర్సులను పరిశీలించారు.శిక్షణ పొందిన వారికి కల్పిస్తున్న ఉపాధి అవకాశాల గూర్చి తెలుసుకున్నారు.శిక్షణ తీసుకునే విద్యార్థులు, నిరుద్యోగులు శ్రద్ధగా నేర్చుకోవాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన
## కామారెడ్డి శాసన సభ్యుడు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూలై 20.** కామారెడ్డి నియోజకవర్గ పరిధిలో ముఖ్య మంత్రి సహాయ నిది సిఎంఆర్ఎఫ్ కింద దరఖాస్తు చేసుకున్న వారిలో అసెంబ్లీ ఎన్నికల అనంతరం మొదట దరఖాస్తు చేసుకున్న 35 మందికి చెక్కులు కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు శాసనసభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత తన కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారిలో 35 మందికి మొదటి విడతగా చెక్కులు వచ్చాయని అన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా దరఖాస్తు చేసుకునే వారు నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అన్ని పత్రాలు అందజేస్తే సాధ్యమైనంత వరకు ప్రభుత్వం నుండి, ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి డబ్బులు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని అన్నారు. ఇక పై వచ్చే సీఎంఆర్ఎఫ్ చెక్కులను మండలాల వారీగా వచ్చి మండల కేంద్రాల్లో ఇస్తామని అన్నారు.

## శాసనసభ్యులను, ఆగ్రో చైర్మన్‌ని సన్మానించిన గ్రామస్తులు



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి (బాన్సువాడ) జులై 20.** శనివారం హైదరాబాద్ లోని మాజీ మంత్రివర్యులు మాజీ సభాపతి ప్రస్తుత శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి నివాసంలో బుడిమి ముఖ్య నాయకులు మరియు గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలిసి శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి కి మరియు తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు ని సన్మానించడం జరిగింది.

## నేడు దత్తగిరిలో గురు పౌర్ణమి వేడుకలు



జహీరాబాద్, జులై 21(ప్రజా జ్యోతి న్యూస్) నియోజకవర్గ ఝరాసంగం మండల పారిధిలో గల బర్దిపూర్ లో ఆదివారం బర్దిపూర్ దత్త గిరి మహారాజ్ ఆశ్రమంలో నిర్వహిస్తున్న గురు పౌర్ణమి ఉత్సవాలను విజయవంతం చేయాలని దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ 108 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహరాజ్ భక్తులకు విజ్ఞప్తి చేశారు. గురు పౌర్ణమి సందర్భంగా ఉదయం సుప్రభాత సేవ, గణపతి పూజ, శ్రీ దత్తాత్రేయ స్వామి అభిషేకం, సాముహిక అనఘా దేవి వ్రతం, గురుచరిత్ర పారాయణం, రుద్ర సహిత దత్త యజ్ఞం, పూర్ణాహుతి, రథోత్సవం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం పేర్కొన్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా పూర్తి ఏర్పాట్లు చేసినట్లు వారు వివరించారు.

## బొడ్మట్ పల్లిలో అమ్మ మాట - అంగన్ వాడి బాట



టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి): మండల పరిధిలోని బొడ్మట్ పల్లిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ దీపిక మాట్లాడుతూ పిల్లలకు మంచి ఆహారాన్ని, వసతులను అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వం అందిస్తుందని ఈనెల 15 నుంచి అమ్మ మాట- అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలంగాణలో రెండున్నరేళ్లు దాటిన చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లోని ప్రీప్రైమరీ పాఠశాలల్లో చేర్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని వారు తెలిపారు. ఇందుకోసం కొత్తగా ప్రీ ప్రైమరీ సిలబస్ను సిద్ధం చేసింది. చిన్నారుల్ని గుర్తించి ప్రీప్రైమరీ పాఠశాలల్లో చేర్పించేందుకు ఈనెల 15 నుంచి 20 వరకు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహిస్తారని చివరి రోజున సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వంట మనుషులకు ఇంటర్వ్యూలు



జగదేవపూర్, జులై20( ప్రజాజ్యోతి): జగదేవపూర్ మండల కేంద్రంలో గల మోడల్ పాఠశాల బాలికల వసతి గృహంలో సహాయ వంట మనుషుల పోస్టుల ఎంపిక కోసం ఇంటర్వ్యూల శనివారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో మండల అభివృద్ధి అధికారి యాదగిరి, మండల విద్యాధికారి ఉదయ భాస్కర్ రెడ్డి,స్పెషల్ ఆఫీసర్ ఉమా మహేశ్వరి, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ యం.దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ కేటగిరి రాష్ట్రస్థాయి సాధించిన సాయి వరుణ్




చిన్నకోడూర్, జూలై 20 (ప్రజా జ్యోతి): రామునిపట్ల గ్రామానికి చెందిన సాయి వరుణ్ ఎన్ఎంఎంఎస్ ఓపెన్ కేటగిరీలో రాష్ట్ర స్థాయి సాధించిన. రాముని పట్ల జెడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థి మ్యడ సాయి వరుణ్ కు రైటింగ్ ప్యాడ్ చైర్ పంపిణీ చేశారు . ఈ సందర్భంగా అక్షర సేద్యం ఫౌండేషన్ అధ్యక్షులు బైతి దుర్గయ్య, ప్రధాన ఉపాధ్యాయురాలు రాజశ్రీ మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలి ఇంకా మరి ఎన్నో పై చదువులు చదివి అవార్డులను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలచైర్మన్ ,ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య ,అనందరెడ్డి, ఉమారాణి, బాల్ లింగం ,మైపాల్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి , నసిరోద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమీల ప్రభాకర్ వారి సౌజన్యంతో స్కూల్ బ్యాగులు పంపిణీ

చిన్నకోడూర్, జులై 20 (ప్రజాజ్యోతి): మండల పరిధి రామంచ ప్రాథమిక పాఠశాలలో ప్రమీల ప్రభాకర్ వారి సౌజన్యంతో స్కూలు బ్యాగులు విద్యార్థులకు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈవో శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా పాఠశాలకు అందరూ రావాలని విద్యార్థులకు సూచించారు .ప్రైవేటు పాఠశాల దిట్టుగా గవర్నమెంట్ పాఠశాలనే సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ షరీఫ్, ఉపాధ్యాయులు సురేష్ ,వాణి ,హరిపురి ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

- సెల్ ఫోన్లకు దూరం ఉంచాలి
- పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తయ్య



జగదేవపూర్, జులై20(ప్రజాజ్యోతి): ఇంటి వద్ద పిల్లలు ఎలా చదువుతున్నారు ఉపాధ్యాయులు ఇచ్చిన హోంవర్క్ పూర్తి చేస్తున్నారా తదితర అంశాలపై పిల్లల తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని అప్పుడే పిల్లల్లో విద్య ప్రమాణాలు మెరుగుపడుతాయని తిగుల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తయ్య అన్నారు. శనివారం పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా విద్యార్థులతో చదివి వినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాథమిక విద్య నుంచే పిల్లలకు చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టే విధంగా చూసుకునే బాధ్యత ఇటు ఉపాధ్యాయులు అటు తల్లిదండ్రులపై ఎంతైనా ఉందన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను చక్కగా చదువుతున్నారా లేదా అనేది ఉపాధ్యాయుల బాధ్యత అయితే ఇంటికి వెళ్లిన తర్వాత పిల్లలకు చదువుపై హోంవర్క్ పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనన్నారు. ముఖ్యంగా పిల్లలకు సెల్ ఫోన్ దూరంగా ఉంచాలని సెల్ ఫోన్ ఇవ్వడం వల్ల పిల్లలు చెడు వ్యసనాలకు అలవాటు పడటంతో పాటు విద్యకు దూరమవడం జరుగుతుందన్నారు. పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు పాఠశాలలో వివిధ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యమని అదే విధంగా ఉన్నత స్థాయికి ఎదగడానికి విద్యనే అవసరమన్నారు. ప్రతినెల విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల చదువుపై చర్చించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నందిని, సంధ్య, అమృతమ్మ, భాస్కర్ బాల్ రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 44వ జాతీయ రహదారిపై కారు బోల్తా పడి ఘోర రోడ్డు ప్రమాదం



మనోహరాబాద్, జూలై 20 ( ప్రజా జ్యోతి ) మెదక్ జిల్లా మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోగల కళ్ళకల్,గ్రామం బంగారమ్మ ఆలయం వద్ద హైదరాబాద్,నుండి ఆజా రావు అనే మహిళ యొక్క కుటుంబ సభ్యులు బాసరకు దర్శనం కోసం. వెళ్లుచుండగా యాక్సిడెంట్ అయి అజారావు అనే మహిళ అక్కడికి అక్కడే మృతిచెందగా ఆ వెహికల్ లో ఉన్న భాస్కరరావు,మనోజ్ కుమార్, మీన ధనలక్ష్మి,ఇతర కుటుంబ సభ్యులు వెల్లుచున్నరు. కారులో 7 గురు పెద్దవారు 4 గురు చిన్న పిల్లలు ఉన్నారు. బంగారమ్మ గుడి వద్ద మని కుమార్ ఎక్సెలో వెహికల్ ని జాగ్రత్తగా నడిపి డివైడర్ కు ఢీకొట్టగా అదుపుతప్పి రోడ్డు ప్రక్కన గల గుంతలో బోల్తాపడి ఆ వెహికల్ లో ఉన్న ఆజారావు వయస్సు 55 అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందినది ఘటన శనివారం 44వ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది.మిగతా గాయపడిన వారందరినీ తూప్రాన్ ప్రభుత్వాసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స కై తరలించారు. ఈ ఎస్ ఐ హాస్పిటల్ ఎర్రగడ్డకు తరలించగా భాస్కర్ రావు వయస్సు 57 అనే వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు మిగతా వారందరికీ స్వల్ప గాయాలు అయినవి మృతురాలి కొడుకు మంగవెళ్లి శిబూకుమార్ రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుభాష్ గౌడ్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి బాడీలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరుగుతుంది. పోలీసులు తెలిపారు.

## ఆట పాటలతో పిల్లలకు విద్యాబోధన

* ఐసిడిఎస్ నర్సాపూర్ ప్రాజెక్టు సీడీపీఓ హేమా భార్గవి



శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 20: అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు ఆట పాటలతో విద్య నేర్పించడం జరుగుతుందని ఐసిడిఎస్ నర్సాపూర్ ప్రాజెక్టు సిడిపివో హేమ భార్గవి అనారు.అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా శనివారం శివ్వంపేట మండలం దొంతి లోని ఒకటవ అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం చేసి మొక్కలు నాటారు.పిల్లలకు బ్యాగులు,పలకలు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా సిడిపిఓ హేమ భార్గవి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు ఉచితంగా పలకలు, బ్యాగులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు,పిల్లలకి ఆహ్లాదకరమైన వాతావరణంలో అమ్మను మరిపించి ఆట పాటల ద్వారా విద్య బోధన చేస్తున్నట్లు చెప్పారు.పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లలకు గ్రామానికి చెందిన తాటి లక్ష్మి కొడుకు పుట్టినరోజు సందర్భంగా బ్యాగులు,యూత్ సభ్యులు పలకలు పంపిణీ చేశారు అని తెలిపారు,ఈ కార్యక్రమం లో దొంతి గ్రామ స్పెషల్ ఆఫీసర్ సంతోష, శివ్వంపేట,నర్సాపూర్ సూపర్వైజర్లు వసుమతి, సరళ, పంచాయతీ కార్యదర్శి శంకర్,అంగన్వాడీ టీచర్లు... తదితరులు పాల్గొన్నారు.

## దళితుల సంక్షేమం,అభివృద్ధి,రక్షణలపై అసెంబ్లీలో చర్చించాలి

డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి




రాయపోల్ జూలై 20 (ప్రజా జ్యోతి) ఈ నెల 23 నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో దళుతుల సంక్షేమం, అభివృద్ధి, రక్షణల పై చర్చించాలని శనివారం నాడు ఒక ప్రకటనలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా చేవెళ్ళ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను అమలు చేయలన్నారు.గత ప్రభుత్వం అమలు చేసిన దళిత బందు పథకం 10 లక్షలకు బదులు అంబేద్కర్ అభయహస్తం పథకం కింద 12 లక్షలు ఇస్తానన్న హామీ ని నిలబెట్టుకోవడానికి మార్గదర్శకాలను రూపొందించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కమీషన్ ను విడదిసి ఎస్సీ కమీషన్,ఎస్టీ కమీషన్ లను ఏర్పాటు చేస్తాననే హామీ నిలబెట్టుకొవాలన్నారు. గత 10 సంవత్సరాల నుండి నూతన రేషన్ కార్డులు రాకపోవడం వలన ప్రభుత్వ పరంగా వచ్చే పథకాలకు దళిత,బహుజనులు అనర్హులుగా మిగిలిపోతున్నారు గనుక వెంటనే రేషన్ కార్డు జారిప్రక్రియ కొనసాగే విధంగా చేయలన్నారు.రైతు రుణమాఫీ ప్రక్రియలో ఎటువంటి నిబంధనలు పెట్టకుండా ప్రతి రైతుకు పాసు బుక్ ప్రామాణికంగా అమలుచేయలన్నారు.బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయంలో 29.144 కొట్లు మాత్రమే రుణమాఫీ చేశారు కాని కాంగ్రెస్ ప్రభుత్వం 8 మాసాలలోనే 31 వేల కొట్లు రుణ మాఫీ చేశారని చెబుతున్న ప్రభుత్వం గత ప్రభుత్వానికి అదర్శంగా ఉండాలంటే రుణమాఫీని శరతులు లేకుండా అమలు చేయాలని కొరుతున్నాం.రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ లపై రొజుకొ దగ్గర దాడులు,దౌర్జన్యాలు కొనసాగుతు న్నందున, నిరుద్యోగ సమస్యలు పరిష్కరించడానికి,శాంతి బద్రతలకు అటంకం లేకుండా ఉండటానికి సాంఘీక సంక్షేమ మంత్రిని, విద్యాశాఖ మంత్రిని,హోం మంత్రిలను కేటాయించాలన్నారు.ఈ కార్యక్రమం లో సినియర్ దళిత నాయకులు చంద్రం పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి స్థలం పరిశీలించిన జిల్లా కలెక్టర్



20 ఎకరాలు భూమికి ప్రతి పాదనలు సిద్ధం చేయండి

మెదక్ ప్రజాజ్యోతి : జులై-20, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణానికి 20 ఎకరాల ప్రభుత్వ భూమికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.శనివారం రామాయంపేట లో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అన్ని జిల్లాల్లో నియోజకవర్గాల్లో రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలని ఆదేశించిన మేరకు స్థల పరిశీలనలో భాగంగా రావడం జరిగిందని చెప్పారు. రామాయంపేట మున్సిపాలిటీలో మూ డు లొకేషన్లలో స్థల పరిశీలన చేయగా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టిన నేషనల్ హైవే పక్కన, మరొకటి కోమటిపల్లి రోడ్డు దగ్గరలో ఉన్న భూమికి సంబంధించి పరిశీలించినట్లు చెప్పారు 20 ఎకరాలు అవసరం ఉన్న మేరకు ఎక్కడ అనువుగా ఉంటే ఆ స్థలానికి సంబంధించి సంబంధిత తహ సిల్దార్ రజని, ఆర్ అండ్ బి ఈ . ఈ సర్దార్ సింగ్ను.ప్రతిపాదన సిద్ధం చేసి అందించా లని అన్నారు. బీసీ ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అన్ని సంక్షేమ శాఖలు విద్యార్థులకు ఒకే చోట ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టినట్లయితే భేద భావన అభిప్రాయం పోతుందని సౌకర్యాలు కల్పన కూడా సులభతరం అవుతాయని ప్రభుత్వ సూచనల మేరకు స్థల పరిశీలన చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ ఈ సర్దార్ సింగ్ తహసిల్దార్ రజని సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణ మాఫీ పై హర్షం వ్యక్తం

* కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రాంపూర్ ప్రకాష్



జహీరాబాద్, జులై 20(ప్రజా జ్యోతి న్యూస్)రుణమాఫీ పై హర్షం వ్యక్తం చేసిన ఝరాసంఘం మండల ఎస్సీ సెల్ ఉపాధక్షులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలసమయంలో ఇచ్చిన హామీ ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీ లో భాగంగా లక్ష రూపాయల రుణ మాఫీకి చర్యలు తీసుకోవడంపై ఝరాసంఘం మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రాంపూర్ ప్రకాష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఝరసంఘం మండల ఎస్సీ సెల్ నాయకులు ప్రకాష్ మాట్లాడుతూ.. గత భారాస ప్రభుత్వం 10 ఏళ్లపరిపాలనలో రైతులకుఇచ్చిన హామీలను నెరవేర్చ లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనేరైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి..మొదటి విడతగా రూ. లక్షలోపు రుణమాఫీకి శ్రీకారం చుట్టారని హర్షం వ్యక్తం చేశారు.

## రైతు భీమాకి దరఖాస్తు సద్వినియోగించుకోవాలి

* ఏఈఓ ఆఫీసర్ ఆర్ సుకుమార్

జహీరాబాద్,జులై 20(ప్రజా జ్యోతి న్యూస్) రైతు బీమా కోసం తేదీ 28 6 2024 నాటికి రిజిస్ట్రేషన్ అయిన వారి డేటా ధరణి పోర్టల్ నుండి వ్యవసాయ శాఖకి అందిందని ఝరాసంగం మండల ఈదులపల్లి గ్రామ ఏఈఓ ఆఫీసర్ ఆర్ సుకుమార్ తె లియజేశారు. కావున మీ వయసు 18 - 59 (14-8-1965) (14-8-2006) సంవత్సరాల మధ్య ఉన్నట్లైతే ఆగస్టు 4వ తేదీలోగా మీ క్లస్టార్ వ్యవసాయ విస్తరణ అధికారిని రైతు వేదికలో కలిసి రైతు భీమాకి దరఖాస్తు చేసుకోగలరని దరఖాస్తుకు కావలసిన పత్రాలు రైతు బీమా దరఖాస్తు ఫారం పట్టా పాస్ బుక్ జిరాక్స్ ఆధార్ కార్డు జిరాక్స్ నామిని ఆధార్ కార్డు జిరాక్స్ పట్టాదారు స్వయంగా మీ వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ కి సంప్రదించి రైతు బీమా కొరకు దరఖాస్తు చేసుకోగలరని అన్నారు.

## రామకోటి రామరాజు నిరంతర రామసేవ అమోఘం

* భక్తిరత్న జాతీయ పురస్కారం రావడం గర్వకారణం
* సిద్దిపేట జిల్లా యోగా గురువు నాగేష్ జీ



రాయపోల్ జూలై 20 (ప్రజాజ్యోతి) శ్రీరామ నామాన్ని తను లిఖిస్తూ నేడు లక్షల మంది భక్తులచే లిఖింపజేయడం వల్ల రామకోటి రామరాజు కృషి పట్టుదలకు గాను నేడు భక్తిరత్న జాతీయ గౌరవ పురస్కారం రావడం చాలా ఆనందంగా ఉందని సిద్దిపేట జిల్లా యోగా గురువు నాగేష్ జీ గారు అన్నారు. శనివారం గజ్వేల్ లో రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా యోగా గురువు నాగేష్ జీ మాట్లాడుతూ భక్తులకోసం శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థను స్థాపించి రామకోటి పుస్తకాలను అందిస్తూ గత 25సంవత్సరాల నుండి భక్తి పరమైన ధార్మిక కార్యక్రమాలు, మరియు సామాజిక కార్యక్రమాలు ఎన్నో నిర్వహించడం రామకోటి రామరాజు భక్తికి నిదర్శనం అన్నారు. రామకోటి రామరాజు గారు అందించిన నామలేఖన పుస్తకాలలో మా నాన్న బొందుగుల గురుపాదం కోటి రామనామాలు లిఖించారన్నారు. నాక్కూడా రామనామాలు లిఖించే భాగ్యం ఆ స్వామి వల్లే కలిగిందన్నారు. లక్షల మందిని భక్తి మార్గంలో నడపడం అందకి సాధ్యం కాదన్నారు. రామకోటి రామరాజు కృషి, పట్టుదలతోనే నేడు సాధ్యం అయ్యిందన్నారు.

## తిప్పారం పాఠశాలలో గోరింటాకు సందడి



ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక/ కుకునూరు పల్లి : కుకునూరు పల్లి మండలం తిప్పారం ప్రాథమిక పాఠశాలలో ఆషాడ మాసం సందర్భంగా శనివారం గోరింటాకు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి గోరింటాకు పెట్టుకున్నారు. గోరింటాకు విశిష్టతను విద్యార్థులకు తెలిపారు. పండగ వాతావరణంలో గోరింటాకు సందడి చేశారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్ పర్సన్ రేణుక, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రవి, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, మాధురి విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాయపోల్ మండల కేంద్రంలో ఘనంగా పీర్ల పండుగ



రాయపోల్ జులై 20 (ప్రజా జ్యోతి) రాయపోల్ మండల కేంద్రంలోని శనివారం భక్తిశ్రద్ధలతో పీర్ల పండుగ ను ఘనంగా నిర్వహించారు. పూలమాలలతో అందంగా తీర్చిదిద్ది, దట్టి లు కట్టి డప్పు చప్పుళ్ల మధ్య గ్రామంలోని వీధి వీధికి పీర్లను తింపుతూ పీర్ల పండుగను ఘనంగా నిర్వహించారు. భక్తులు పీర్లకు దట్టీలు కట్టడానికి ఆసక్తి చూపారు. యువకులు, విద్యార్థులు, మహిళలు పల్లెల్లో పీర్ల పండుగ ఉత్సవాలను చూసేందుకు బారులు తీరారు.గత వారం రోజుల క్రితం నిలబెట్టిన పీర్లను రోజు వారీగా లేపి వురెగెంచగా శనివారం పీర్లను ఊరేగింపు నిర్వహించారు. సాయంత్రం పీర్ల ను లేపి అల్వా చుట్టూ తిరుగుతూ డప్పు చప్పుళ్లతో ఆల్వా ఆడారు. గ్రామమంతా తిరుగుతూ గ్రామ మజీద్ వద్ద తల్లి పీర్లు, పిల్ల పీర్లు కలుసుకున్నాయి. గ్రామస్తులు పాల్గొని పీర్లకు మొక్కులు చెల్లించుకున్నారు షర్బత్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి రఫిక్ ఎండి ఇసాక్ ఎండి షాదుల్ ఎండి బాబు ఎండి షఫీ ఎండి జాంగిర్ ముస్లిం సోదరులు ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజ్ ను తనిఖీ చేసిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ



సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి: సిద్దిపేట మెడికల్ కాలేజ్ ని శనివారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు చేశారు . కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ. ఈ సందర్భంగా ఆయన క్యాంటీన్ ను సందర్శించారు. విద్యార్థులను అడిగి సమస్యను తెలుసుకున్నారు. విద్యార్థులు పలు సమస్యలు నియోజవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని విద్యార్థులకు మనో ధైర్యాన్నీ ఇచ్చారు.

## పిల్లలు రోజు బడికి వచ్చేవిదంగా చూడాలని ఎంఈఒ హరిచందర్

పరిగి, జూలై 20 (ప్రజాజ్యోతి):
ప్రాథమిక పాఠశాల సయ్యద్ మల్కాపూర్ లో శనివారం పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమానికి మండల విద్యాధికారి హరిచందర్ పాల్గొని మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలలోని పిటియం మీటింగ్స్ నిర్వహించడం జరిగిందని



తెలిపారు. అలాగే వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గ్రామ విద్యార్థుల తల్లిదండ్రులతో వారి పిల్లలు రోజు బడికి వచ్చేవిదంగా చూడాలని, ఇంటిదగ్గర హోంవర్క్ తోపాటు చదువుకోవటంలో శ్రద్ధ చూపించే విధంగా ప్రోత్సాహించాలని చెప్పారు. ప్రభుత్వ బడులలో టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, యండియం మధ్యాహ్న భోజనం, ఉచిత యూనిఫాం కూడా ఇస్తుందని, విద్యార్థులను బడికి పంపించడానికి అందరు సహకరించాలని అన్నారు. పిల్లల చదువులో ఎదుగుదల ఎలా ఉందో కూడా చూడాలని, ఎవరైతే విద్యార్థులు చదువులో వెనకబడిఉన్నట్లయితే ఉపాధ్యాయులకు సూచించాలని ఎంఈఒ హరిచందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చౌడాపూర్ మండల బి.ఆర్.ఎస్ పార్టీయువ నాయకులు విక్కీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కే.టీ.ఆర్

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జులై 20 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల బి.ఆర్.ఎస్ పార్టీ యువ నాయకుడు శనివారం రోజు తెలంగాణ భవన్ లో చౌడపూర్ మండల బి.ఆర్.ఎస్ యువ నాయకుడు విక్కీ నాయక్ తెలంగాణ భవన్లో కే.టీ.ఆర్ కు విక్కీ నాయక్ పుట్టినరోజు సందర్భంగా మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా కే.టీ.ఆర్,బి.అర్.ఎస్ యువ నాయకుడు విక్కీ నాయక్ కీ జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా విక్కీ మాట్లాడుతూ కే.టీ.ఆర్ కు కలవడం చాలా సంతోషంగా ఉంది అని అదేవిదంగా కే.టీ.ఆర్ ఆశీర్వాదం ఎప్పడికి కావాలి అని తెలియజేయడం జరిగింది.



## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

-ఉపాధ్యాయ వృత్తికే వన్నె తేవాలి
-పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మృత్యుంజయ స్వామి
-మాజీ ఎంపీపీ రామలింగారెడ్డి

తాండూర్ జులై 20 ప్రజా జ్యోతి :- తాండూర్ మండలం జిన్గుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తో పాటు ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు





బదిలీపై వెళ్లడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మృత్యుంజయ స్వామి, నాగప్ప, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి అదే పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సహ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎంపీపీ రామలింగారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మృత్యుంజయ స్వామి, నాగప్ప లు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాలలో విధులు నిర్వహిస్తూ ఉపాధ్యాయవృత్తికే వన్నె తెచ్చే విధంగా బాధ్యతతో పనిచేయడం గర్వకారణం అన్నారు. విద్యార్థులను క్రమశిక్షణతో కూడిన వారగా మార్చడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. ఇక్కడ విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు అదేవిధంగా బదిలీపై ఈ పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులు కూడా వారి వారి బాధ్యతలను నిర్వర్తించడంలో ఆదర్శంగా ఉండాలని పేర్కొన్నారు . విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దరంతోనే ఉత్తములౌతారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, పి రాములు,శామప్ప, నర్సింలు, శేఖర్, గోవిందు, పాఠశాల ఉపాధ్యాయులు, రవీందర్, నారాయణ గౌడ్, చంద్రశేఖర్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కొంపల్లి లోని ఏఎమ్ఆర్ గార్డెన్ లో రెడ్డి జాగృతి విస్తృతస్థాయి సమావేశం

**రెండోసారి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రెడ్డి జాగృతి అధ్యక్షుడిగా చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి**

కూకట్ పల్లి, జులై 20 (ప్రజా జ్యోతి) :
కొంపల్లి లోని ఏఎంఆర్ గార్డెన్ లో శుక్రవారం సాయంత్రం జరిగిన రెడ్డి జాగృతి విస్తృత స్థాయి సమావేశంలో రెడ్డి లలోని పేద రెడ్ల అభివృద్ధి, పలు అంశాల పై



చర్చించారు. అదేవిధంగా రెడ్డి జాగృతి రాష్ట్ర స్థాయి, జిల్లాల అధ్యక్షులను, వివిధ కమిటీల ను ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు బుట్టేము మాధవ రెడ్డి, కొట్టం రెడ్డి సమక్షంలో తెలంగాణ రాష్ట్ర రెడ్డి జాగృతి అధ్యక్షులు ఎడ్ల ఉప్పల్ రెడ్డి చేతుల మీద మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రెడ్డి జాగృతి అధ్యక్షునిగా రెండోసారి చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ని తన సేవలను గుర్తించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మరోసారి రెడ్డి జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.రెడ్డిల సంక్షేమం,అభివృద్ధి కోసం నా సాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. నాపై నమ్మకంతో రెండోసారి పదవి బాధ్యతలు అప్పగించినందుకు వారి నమ్మకాన్ని బొమ్మ కాకుండా రెడ్డి సంక్షేమ సంఘానికి అహర్నిశలు పాటుపడతానని అన్నారు.

# రైతు బాంధవుడు రేవంత్ రెడ్డి

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ .. కొందుర్గు మండలంలో రైతు రుణమాఫీ సంబరాలు**

**సంబరాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి తదితరులు**

నందిగామ, జూలై 20(ప్రజాజ్యోతి):
ఇచ్చిన మాట ప్రకారం ప్రతిపక్షాలు అనే విధంగా అనుకున్న సమయంలో కన్నా ముందే రైతులు రుణమాఫీ ప్రక్రియ ప్రారంభించడం ఎంతో సంతోషకరమని తెలంగాణ రాష్ట్ర రైతాంగం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి



ఎల్లవేళలా రుణపడి ఉంటారని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి తదితరులు అన్నారు.
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండలంలో రైతు రుణమాఫీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, మాజీ ఎంపిపి శివ శంకర్ గౌడ్, మైనార్టీ యువ నాయకుడు అక్రమ్, సింగిల్ విండో చైర్మన్ దామోదర్ రెడ్డి తదితర మాజీ ఎంపీటీసీలు సర్పంచులు పార్టీ శ్రేణులు తదితరులు భారీ ఎత్తున హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే శంకర్ చిత్రపటాలకు రైతులు పాలాభిషేకం చేశారు. అనంతరం ఏర్పాటు

చేసిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 4 కోట్ల ప్రజల కోసం సోనియాగాంధీ ఆరు గ్యారెంటీలను ప్రకటించడం జరిగిందని, ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ సభలో రాహుల్ గాంధీ 2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పినట్లుగానే నేడు రుణ మాఫీ



చేశారన్నారు. రైతు బాంధవుడు, రైతు సమస్యలు ఎరిగిన వాడు.. రైతు కష్టాలను దగ్గరుండి చూసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు సంబందించిన పంట రుణాలను అది కూడా ఏకకాలంలో రూ.2లక్షల రుణ మాఫీ చేసి రైతు బాంధవుడిగా మారిన నాయకుడు రేవంత్ రెడ్డి ఒక్కరేనన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే కొన్నీ గ్యారెంటీలను అమలు చేశామని అన్నారు. ప్రతి రైతు కళ్లల్లో ఆనందం చూడాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. ముందుగా రూ.లక్ష వరకు రుణ మాఫీ చేయడం జరిగిందని, ఈ నెలాఖరు వరకు 1.5 లక్షలు, ఆగస్టు 15 నాటికి మొత్తం 2 లక్షల రుణ మాఫీ చేయడం జరుగుతుందన్నారు. రుణ మాఫీ చేసిన సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, సీఎం రేవవంత్ రెడ్డిలకు రాష్ట్ర ప్రజలంతా రుణ పడి ఉంటారని అన్నారు.

## రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యవర్గ సమావేశంలో కొండ విశ్వేశ్వర్ రెడ్డి

శేరిలింగంపల్లి, జూలై20 (ప్రజాజ్యోతి):
శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ క్రిస్టల్ గార్డెన్స్ లో నిర్వహించిన రంగారెడ్డి(అర్బన్) జిల్లా కార్యవర్గ సమావేశం, శేరిలింగంపల్లి నియోజకవర్గ కృతజ్ఞత సభలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు సామా రంగారెడ్డి మరియు కంటెస్టెంట్ ఎమ్మెల్యే అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్,అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్రరావు,కో కన్వీనర్ మణి భూషణ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్రరావు, శ్రీనివాస్ రెడ్డి,భాస్కర్ రెడ్డి ,నరేష్ ,నరేందర్ రెడ్డి , ప్రేమ్ మహేందర్ రెడ్డి ,రవీందర్ గౌడ్ , పవన్ సీనియర్ నాయకులు అశోక్,నాగులు గౌడ్ ,వసంత్ యాదవ్ రామరాజు.మారం వెంకట్,అరుణ్ నవతారెడ్డి,వినయ,పద్మ డివిజన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో ముందుగా భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించి ముఖ్య నాయకుల చేత జ్యోతి ప్రజ్వలన గావించిన అనంతరం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుల వారి సమక్షంలో పలు తీర్మానాలను, ఆమోదించి భారతీయ జనతా పార్టీకి చెందిన సీనియర్ నాయకులతో తీర్మానాలను బలపరిపింపజేసి తరువాత పార్టీ తీసుకోవాల్సిన భవిష్యత్ కార్యాచరణ గురించి కార్యకర్తలను ఉపన్యాసించారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ కృతజ్ఞత సభలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ,భారతదేశ ఖ్యాతిని పెంపొందించడానికి మోడీ నిరంతరం కృషి చేస్తున్నారని వారి శ్రమ,పట్టుదల వలనే ఎన్నో సాధ్యం కానీ గొప్ప గొప్ప పనులు సుసాధ్యం అయ్యాయని కొనియాడుతూ నన్ను భారీ మెజార్టీతో గెలిపించిన శేరిలింగంపల్లి ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు సభాముఖంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. సభను ఉద్దేశించి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ.. మనము ఈ కార్యవర్గ సమావేశంలో ప్రవేశపెట్టిన తీర్మానాలలో ముఖ్యమైనవి 1, రాజకీయ తీర్మానం 2,జిహెచ్ఎంసి సమస్యలపై తీర్మాన%శీ% 3,ఇందిరమ్మ ఇండ్లపై తీర్మానం 4,రేషన్ కార్డులు, 5,మహిళా తీర్మానం ,సంతాప సభలు 6,మండల కార్యవర్గ సమావేశాలు ఎలా జరుపుకోవాలో పలు విషయాలపై చర్చించుకుని ఎప్పటికప్పుడు సమస్యలపై ప్రజా పోరాటం చేస్తామని తెలుపుతూ రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ గెలవాలంటే నాయకుల మధ్య, కార్యకర్తల మధ్య సమన్వయ లోపం



లేకుండా ఈర్ష బేదాలకు పోకుండా అందరూ కలిసికట్టుగా పని చేసినట్లయితే నూటికి నూరు శాతం విజయం సాధిస్తామని తెలుపుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం లో కొండా విశ్వేశ్వర్ రెడ్డి అత్యధిక మెజార్టీ రావడానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకులు, మహిళా మోర్చా యువ మోర్చా డివిజన్లో వారి అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## హెరాయిన్ డ్రగ్స్ పట్టుకున్న మాదాపూర్ శంషాబాద్ ఎస్ ఓ టి పోలీసులు

శేరిలింగంపల్లి, జూలై 20 (ప్రజాజ్యోతి):
ఎస్ఓటి శంషాబాద్ బృందం,మాదాపూర్ పోలీసులు నలుగురు హెరాయిన్ పెడ్లర్లను పట్టుకున్నారు. 1 కిలోల హెరాయిన్ డ్రగ్, 04 స్మార్ట్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.విలువ రూ.7 కోట్లు విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఓటి శంషాబాద్ బృందం,మాదాపూర్ పోలీసులు



సంయుక్తంగా తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో సహాయంతో మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శిల్పారామం సమీపంలో 04 మంది డ్రగ్స్ వ్యాపారులను పట్టుకున్నారు.01 కిలోల హెరాయిన్ (ఒక్కొక్కటి 250 గ్రాముల నాలుగు ప్యాకెట్లు) 04 స్మార్ట్‌ను స్వాధీనం చేసుకున్నారు. రూ. విలువ చేసే ఫోన్లు.7,00,00,000/-కేసు వివరాలు: సి ఆర్.నెం. 974/2024, యు/ఎస్ 8 (సి) ఆర్/డబ్ల్యూ 22 (సి) యొక్క ఎన్ డి పి ఎస్ చట్టం,మాదాపూర్ పోలీస్ స్టేషన్.ధీనం చేసుకున్న సొత్తు1. హెరాయిన్ (బ్రౌన్ కలర్ పౌడర్) - 1 కేజీ. విలువ రూ.7,00,00,000/-2. స్మార్ట్ ఫోన్లు- 4 (రూ. 40,000/- విలువ)రూ.కోటి విలువైన సొత్తు స్వాధీనం7, 00,40,000/-కేసు వాస్తవాలు: రాజస్థాన్ రాష్ట్రంలోని నాగౌర్ జిల్లాకు చెందిన నేమి చంద్ భాటి, నర్పత్ సింగ్ %తీ/శీ% రాథోరి కువా. నేమి చంద్ ప్రస్తుతం జోధ్‌పూర్ జైలులో ఉన్న ఒక ప్రధాన డ్రగ్ పెడ్లర్ అయిన సంతోష్ ఆచారి నుండి హెరాయిన్ ఎండిఎంఏ పొందాడు,అవసరమైన కస్టమర్‌లు, ఇతర పెడ్లర్‌లకు డ్రగ్‌ను విక్రయించేవాడు.నేమి చంద్ 2 నెలల క్రితం తన సోదరుడు అజయ్ భాటి వద్దకు హైదరాబాద్‌కు వచ్చి హెరాయిన్, ఎం డి ఎం ఏ అమ్మకం గురించి చర్చించి భారీ డబ్బును పొందేందుకు అతను %డ% అతని స్నేహితుడు హరీష్ సిర్వి అంగీకరించారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో మంచి ధరకు పారవేయాలని అంతా ప్లాన్ చేసుకున్నారు.వారి ప్లాన్ ప్రకారం నేమీ చంద్, నర్పత్ సింగ్ ఒక కేజీ హెరాయిన్ (నాలుగు ప్యాకెట్లు ఒక్కొక్కటి 250 గ్రాములు ఉంటాయి)తో హైదరాబాద్‌కు వచ్చి అజయ్ భాటి, హరీష్ సిర్విని కలిసి



హైదరాబాద్‌లో డ్రగ్ విక్రయిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు ఒక కేజీ హెరాయిన్‌తో పాటు వారిని పట్టుకున్నారు.నిందితుల వివరాలు:1.నేమిచంద్ భాటి గ్రామము: రాథోడ్ కువా, కొత్వాలి,నాగోర్ జిల్లా, రాజస్థాన్ రాష్ట్రం (ప్రధాన పెడ్లర్)2. నార్పట్ సింగ్ గ్రామము టయాగి మార్కెట్ బ్యాక్ సైడ్, నాగౌర్ పట్టణం, రాజస్థాన్ రాష్ట్రం.(పెడ్లర్)3. అజయ్ భాటి ఏ లాలు ఎన్/ఓ గల్లి, నయదర్వాజ, కొత్వాలి,నాగోర్ జిల్లా, రాజస్థాన్ రాష్ట్రం. గ్రామము అబ్దుల్లాపూర్మెట్ రంగారెడ్డి జిల్లా. (అమ్మకంలో సహాయం)4.హరీష్ శిరివి ఎన్/ఓ నెంబెరకలా పాలి జిల్లా,రాజస్థాన్ రాష్ట్రం.గ్రామము ముత్యాలమ్మ దేవాలయం, మల్కాపూర్, చౌటుప్పల్ రంగారెడ్డి జిల్లా, తెలంగాణ. (అమ్మకంలో సహాయం)5. సంతోష్ ఆచార్య ఆచార్య, గ్రామము రాథోడెకువ,రాజస్థాన్ రాష్ట్రం యొక్క నాగోర్ జిల్లా.(ప్రధాన సరఫరాదారు ఎన్డి.పి.ఎస్ కేసులో రాజస్థాన్ పోలీసులచే అరెస్టు చేయబడి జోధ్‌పూర్ జైలులో ఉంచబడ్డాడు)డ్రగ్స్/గంజాయి సరఫరాదారులకు సంబంధించిన ఏదైనా సమాచారాన్ని డయల్ 100 ద్వారా లేదా సైబరాబాద్ వాట్సాప్ నంబర్ 9490617444 ద్వారా పోలీసులకు తెలియజేయాలని పోలీసులు కోరారు

# నూతన పై ఓవర్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

**పై ఓవర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**

శేరిలింగంపల్లి, జూలై 20 (ప్రజాజ్యోతి):
శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని గచ్చిబౌలి డివిజన్ లోగల గోపన్ పల్లి తాండ లో సుమారు రూ.28 కోట్ల వ్యయంతో వై ఆకారంలో నిర్మించిన %=ఒదీ% రేడియేల్ రహదారి పై ఓవర్ ను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ తదితర డివిజన్ ల కార్పొరేటర్ లతో కలిసి లాంఛనంగా ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.



ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి వేద పండితులచే నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని అనంతరం రిబ్బన్ కట్ చేసి పై ఓవర్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సుమారు రూ.28 కోట్ల వ్యయంతో వై ఆకారంలో నిర్మించిన పై ఓవర్ గచ్చిబౌలికి వెళ్లే ఐటీ ఉద్యోగులతో పాటు గోపన్‌పల్లి, తెల్లాపూర్, నల్లగండ్ల, కొల్లూరు వాసుల ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి అని అన్నారు.రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో పీవీరావ్ నిర్మాణ సంస్థ ఈ వంతెన నిర్మాణం చేపట్టిందని పేర్కొన్నారు.వై ఆకారంలో ఒకవైపు వెళ్లేందుకు మాత్రమే వీలుండే విధంగా ఈ వంతెన నిర్మాణం చేపట్టారని అన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు, మూసి రివర్ మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టబోతున్నామని వివరించారు.అలాగే శేరిలింగంపల్లి నియోజకవర్గంను అభివృద్ధి పథం లో నిలుపుతామని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తదితర డివిజన్ ల కార్పొరేటర్ లు,డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్,మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,రవి యాదవ్,కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్,రాజు, నయీమ్, రవీందర్, సురేష్, వినయ్,తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నే ఉన్నతమైన విద్య బోధన

కల్చర్/. నిజాంపేట్. జులై 18 ( ప్రజా జ్యోతి )
ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని సమగ్ర శిక్ష సీఎమ్ఓ వెంకటేశం అన్నారు ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల సమావేశంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి పుస్తకములు నోటు బుక్స్ మరియు స్కాలర్షిప్ సౌకర్యము ఉచిత బస్సు సౌకర్యం తదితర సౌకర్యాలు ఉచితంగా దొరుకుతాయి కావున తల్లిదండ్రులు




ప్రవేట్ పాఠశాలలో వేలకు వేలు ఖర్చు చేసి కూడా నాయనమైనా విద్య అందించడంలో పలు ప్రైవేట్ పాఠశాలలు విఫలం చెందుతున్నాయి ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి చదువుకున్న విద్యార్థులు పెద్ద పెద్ద ఉద్యోగాలలో ఇస్రో వైద్యరంగంలో తదితర ప్రభుత్వ రంగాలలో ప్రభుత్వ పాఠశాల నుంచి చదివి వచ్చిన విద్యార్థులే. కావున తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ విద్యార్థులకు విద్యాబోధన అందించాలని తెలియజేశారు మండలం నిజాంపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల . సమావేశంలో ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాథోడ్ తదితర ఉపాధ్యాయులు ఉపాధ్యాయినీలు, సమావేశంలో పాల్గొన్నారు

## నారాయణఖేడ్ ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు పూడ్చివేత

కల్చర్ నారాయణఖేడ్ జూలై 20( ప్రజా జ్యోతి )
మంగళ పేట్ నారాయణఖేడ్ జంట పట్నం లైన ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను మున్సిపల్ అధికారులు జేసీబీ ద్వారా పూడ్చివేతకు చర్యలు చేపట్టారు. రోడ్డుపై ఏర్పడిన గుంతల వల్ల వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు నెలకొంటున్నాయని స్థానిక ప్రజలు పలు ప్రమాదాలకు గురికవ్వడం హైదరాబాద్కు వెళ్లే ప్రధాన బస్సులు ఇదే



రహదారిపై రావడం మరియు మార్కెట్ యార్డ్ ప్రజలకు అవసరం ఉన్న ప్రధాన కార్యాలలో పట్టణ నడిబొడ్డులో ఉండడం రోడ్డుకు మధ్యలో డివైడర్ నిర్మించడం రోడ్ వెడల్పు తగ్గడం అలాగే భారీ వాహనంలో వెళ్లడం వర్షాకాలంలో చిన్న గుంతలు పెద్ద కావడం వలన సమస్యలు ఏర్పడుతున్నాయని మున్సిపల్ చైర్ పర్సన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్, మరియు కమిషనర్ జగ్జీవన్ దృష్టికి తీసుకెళ్లగా, వారు స్పందించి తగు చర్యలు తీసుకొని పనులు చేపట్టడం జరుగుతుంది సిబ్బంది చేస్తున్న పనులను చూసి స్థానిక ప్రజలు సమస్య తీరినందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

## వారంలో రెండు రోజులు మోటార్ వెహికల్ శాఖ సౌకర్యం : ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి

కల్చర్/, నారాయణఖేడ్ జూలై 20 ( ప్రజా జ్యోతి ):
నారాయణఖేడ్ నియోజకవర్గంలోని వాహనదారుల సౌలభ్యం కోసం వారానికి 2రోజులు నారాయణఖేడ్ పట్టణంలో రవాణా శాఖ క్యాంపు క్యాంప్ ఆఫీస్ త్వరలో ఏర్పాటు చేస్తామని శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో రవాణా శాఖ సేవలు లేక, అసౌకర్యానికి గురి అవుతున్న వాహనదారుల కొరకు డ్రైవింగ్ లైసెన్సులు, వాహనాల రిజిస్ట్రేషన్, రెన్యువల్స్, ఫిట్నెస్ కోసం జహీరాబాద్కు వెళ్లాల్సి వస్తుందన్నారు. ఈ విషయంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లగా, మంత్రిగారు స్పందించి కమిషనర్కు ఆదేశాలు ఇవ్వడం జరిగింది తెలిపారు.



## శేరిలింగంపల్లి నియోజకవర్గనికి విచ్చేసిన కేటీఆర్ ని కలసిన రవీందర్ యాదవ్

శేరిలింగంపల్లి, జూలై 20 (ప్రజాజ్యోతి):
శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని చందానగర్ లో ఒక ప్రవేట్ హాస్పిటల్ కు విచ్చేసిన మాజి మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ని మర్యాదపూర్వకంగా కలసిన తెరాస రాష్ట్ర నాయకులు రవీందర్ యాదవ్. ఈ సందర్భంగా కేటీఆర్ తో శేరిలింగంపల్లి నియోజకవర్గం



లో పస్తుత పార్టీ పరిస్థితి గురుంచి వివరించిన రవీందర్ యాదవ్. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎంతమంది పార్టీ మారిన ఉద్యమకారులు టిఆర్ఎస్ నాయకులు చాలామంది టిఆర్ఎస్ తోనే ఉన్నారని కేటీఆర్ కు ఆయన వివరించారు. కొంతమంది స్వార్ధపరులు తమ స్వలాభం కోసం పార్టీ మారారని తాము మాత్రం టిఆర్ఎస్ తోనే ఉంటామని ఆయన వివరించారు.

## నీటితో ఇబ్బందులు ఎదురైతే సమాచారం అందించండి



మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు

**సుల్తానాబాద్ జూలై 20 (ప్రజా జ్యోతి)** వర్షం నీరు రోడ్డు పైకి చేరి రాకపోకలకు ఇబ్బందులు సమాచారం అందించండి మున్సిపల్ చైన్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మున్సిపల్ పరిధిలోని సుభాష్ నగర్ లో రోడ్లు జలమయం కావడంతో తక్షణమే చైర్పర్సన్ చేరుకొని జెసిబి సహాయంతో రోడ్డుపై ఉన్న నీరును ప్రక్కల కు కచ్చా డ్రైన్ తీసి నీరు రోడ్డుపై విలువకుండా చర్యలు చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా రహదారులపై అలాగే కాలనీలలో ఇండ్లకు నీరు చేరితే తక్షణమే మున్సిపల్ కు సమాచారం అందించాలని పేర్కొన్నారు వర్షంలో ప్రజలు ఎవ్వరు ఇబ్బందులు ఎదుర్కోవద్దని ముందస్తు చర్యలు చేపడుతున్నామని వర్షాకాలంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వివిధ రకాల రుగ్మతలు దరి చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా మంచినీరు విషయంలో అధిక జాగ్రత్తలు పాటించాలని, శిధిలావస్థకు చేరిన ఇండ్లలో ఎవరు నివసించవద్దని వర్షాల కారణంగా అవి కూలిపోయే ప్రమాదం ఉంటుందని సూచించారు. వారి వెంట మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్ తో పాటు సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## కోతిరాంపూర్‌లో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం

– చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** కరీంనగర్‌లోని కోతి రాంపూర్ అన్నమనేని గార్డెన్‌లో శనివారం స్త్రీ, మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మ మాట-అంగన్ వాడీ బాట కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు సామూహికంగా అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ స్వయంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రాల బోధన పరికరాలను పరిశీలించారు. ఆట వస్తువులు, పుస్తకాలను పర్య వేక్షించారు. చిన్నారులకు గర్భిణీలకు అందించే పోషకాహారం ప్రదర్శనను తిలకించారు. కలెక్టర్‌తో పాటు అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో ఘనంగా అంతర్జాతీయ చెస్ దినోత్సవ వేడుకలు



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** ప్రపంచంలో చెస్ క్రీడకు ప్రత్యేమైన స్థానం ఉన్నదని,ఈ క్రీడను ఆడడానికి చాలా మంది ఆసక్తి చూపుతున్నారని పాఠశాల నిర్వాహకులు స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో అంతర్జాతీయ చెస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించి నటువంటి చెస్ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల పట్ల యువత చాలా శ్రద్ధ వహిస్తున్నదని,చెస్లో నైపుణ్యం పొందడానికై చాలా ఆసక్తి ప్రదర్శిస్తున్నారని చెప్పారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చెస్లో ఎన్నో విషయాలు నేర్చుకునేవి ఉంటాయని ప్రత్యేకంగా ఏకాగ్రత ద్వారా విజయాలను సాధించే విధానాలను తెలుసుకుంటామని చెప్పారు. చెస్ క్రీడ ద్వారా లభించే లాభాలు మరే ఇతర క్రీడల్లో సాధ్యం కాదని చెప్పారు. ఈ క్రీడ ద్వారా ప్రత్యేకంగా విద్యార్థులకు పోటీతత్వంతో పాటు సత్సంబంధాలు ఏర్పరిచే విధంగా ఉంటాయని తెలుపుతూ ప్రతి విద్యార్థి చెస్లో పాల్గొని వాటిలోని విషయాలను సముచితంగా తెలుసుకొని వివిధ పోటీలలో పాల్గొనాలని వారు సూచించారు. చెస్ ద్వారా కలిగే విశిష్ట లాభాలవలన పాఠశాల విద్యా ప్రణాళికలో భాగంగా విద్యార్థులను వివిధ పోటలకు ఎంపిక చేయడమే కాకుండా అందులో విజయాన్ని సునాయాసంగా అందు కోవడానికై ప్రోత్సాహాన్ని అందిస్తున్నామని చెప్పారు. వేడుకలలో భాగంగా 6,7 తరగతి విద్యార్థులకు పోటీలను స్నేహపూర్వకంగా నిర్వహించి అత్యుత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు బహుమతులతో పాటు పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలను తెలిపామని చెప్పారు. ఈ పోటీలలో సుమారు 200 మందికి పైగా పాల్గొని వారి మేధాశక్తిని, సృజనాత్మకతను ప్రదర్శించారు. పోటీలు చాలా ఉత్కంటగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, పోటీ నిర్వాహకులు, వ్యాయామ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రుణమాఫీ లిస్టులో పేరు లేదని రైతుల ఆందోళన

– లక్ష లోపు ఉన్న పూర్తిస్థాయిలో కానీ రుణమాఫీ

**సుల్తానాబాద్ జూలై 20 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 6 గ్యారంటీ పథకాలలో భాగంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ పథకంలో భాగంగా మూడు విడతలుగా నిధులను విడుదల చేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించగా అందులో భాగంగా గురువారం లక్ష రూపాయల లోపు రుణమాఫీ ప్రక్రియను లాంఛనంగా ప్రారంభించారు అయితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు కుటుంబ సభ్యుల యొక్క ప్రాముఖ్యతను గుర్తించేందుకు రేషన్ కార్డును పరిగణంలోకి తీసుకోవాలని పట్టా పాస్ బుక్ ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ వర్తిస్తుందని ప్రభుత్వం పలుమార్లు చెప్పిన కానీ మండలంలోని వివిధ గ్రామాలలో పూర్తి స్థాయిలో లక్ష లోపు ఉన్న రైతు రుణాలు మాఫీ కాలేదు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ అధికారులు సంబంధిత అధికారులు ఇప్పటికీ మండలంలోని గ్రామాలలో లక్షలోపు ఉన్న రుణమాఫీ ప్రక్రియ లిస్టును గ్రామాల్లోకి పంపించగా అందులో తమ పేరు లేదంటూ కొంతమంది రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు లక్ష లోపు ఉన్న రుణమాఫీ ప్రక్రియను పూర్తిస్థాయిలో రైతులకు అందే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పలువురు రైతులు వేడుకుంటున్నారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– అత్యవసరం ఉంటే తప్ప వర్షానికి బయటకు వెళ్లదు

– ఎస్ఐ శ్రావణ్ కుమార్



**సుల్తానాబాద్ జూలై 20 (ప్రజాజ్యోతి)** సుల్తానాబాద్ మానేరు పరిసర ప్రాంత గ్రామాలైన గొల్లపల్లి,గర్రేపల్లి,బొంతకుంటపల్లి,నీరుకుల్లా,గట్టేపల్లి ,కదంబాపూర్, తొగర్రాయి, మంచిరామి లో గత రెండు రోజులుగ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మత్స్యకారులు ఎవరు వేటకు వెళ్ళవద్దని ఎస్సై శ్రవణ్ కుమార్, సూచించారు. శనివారం మండలంలోని పలు లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు నిండుగా ప్రవహిస్తున్న మానేరు వాగు తో పాటు చెరువులు కుంటలను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని వర్షాల వల్ల నీరు నిలిచిన గుంతల వద్ద జాగ్రత్తలు పాటించాలని నీటి అడుగున గుంత లోతు ఎక్కువ ఉండటం వల్ల గానీ, భూమి తడిసి మెత్తగా ఉండటం వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంద న్నారు ఇంటి వద్ద, పని ప్రదేశాల్లో కరెంట్ వైర్లతో, తడిసిన స్విచ్ బోర్డులతో జాగ్రత్తగా ఉండాలని వర్షంతో గోడలు తడిసి ఉండటం వల్ల ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువ ఉంటాయని నిత్యం మీరు గమనించే పరిసరాలే అయినా.వానలు పడుతున్నందున మరింత అప్రమత్తంగా ఉండాలని . ముఖ్యంగా బర్ల కాపర్లు జాలర్లు ఎట్టి పరిస్థితుల్లో లోతట్టు ప్రాంతాల్లో పర్యటించ వద్దని సూచించారు రైతులు వ్యవసాయ బావులు కుంటలను జాగ్రత్తగా పరిశీలించి వ్యవహరించాలని సూచించారు. అవసరం ఉంటే తప్ప వర్షంలో బయటకి రావద్దని కోరారు. వర్ష కాలంలో తగిన జాగ్రత్తలు తీసుకొని ఎలాంటి ప్రమాదాలకు తావు లేకుండా ప్రజలందరూ సహకరించాలని అన్నారు.ఇంకా రానున్న రెండు మూడురోజులు బారీగా వర్షం కురిషే అవకాశం ఉందని పేర్కున్నారు.

# కాంగ్రెస్ పార్టీ మాటిస్తే తప్పదు ఇచ్చిన హామీలు నెరవేర్చి తీరుతాం

– ఎలాంటి అవినీతి లేకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తాం

– అధికారులు ప్రజలు మెచ్చేలా పనిచేయాలి: నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

– ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**సుల్తానాబాద్ జూలై 20 (ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఎస్.వి.ఆర్ గార్డెన్ లో శనివారం పట్టణంలోని,మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 59 మంది కళ్యాణ లక్ష్మి, 9 షాది ముబారక్ 68,07,888 /- లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు .చింతకుంట విజయరమణ రావు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిర్విరామంగా ప్రజల కోసం పనిచేస్తుందని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు పరుస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు ఐదు లక్షలు రూపాయలు ఉన్న ఆరోగ్యశ్రీ ని 10 లక్షల రూపాయలకు పెంచామని 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ను అందిస్తున్నామని త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల ఇందిరమ్మ గృహాలు అర్హులైన ప్రతి ఒక్క నిరు పేదకు అందిస్తామని స్పష్టం చేశారు పది సంవత్సరాల కాలంలో హామీలే తప్ప అమలు చేసింది లేదని ఇండ్లు ఇచ్చిన పాపాన పోలేదని ప్రస్తుతం ఓ ఎమ్మెల్యే రైతు రుణమాఫీ పై అవాక్కులు చేవాక్కులు పేల్చడాని ఇప్పుడేమని సమాధానం చెప్తారని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా 31 వేల కోట్ల రూపాయల రుణమాఫీ ఏకకాలంలో చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దే అన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో ప్రతి పేదవారికి ఇల్లు నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని గత ప్రభుత్వం తమ కార్యకర్తలకే పథకాలను అందించిందని కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తుందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఇసుకను నిలిపివేసామని తెలిపారు. మాటలు చెప్పే ప్రభుత్వం కాదని చేతల్లో చేసి చూపిస్తామని అన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని ఎక్కడ ఎవరికి ఏ ఆపద వచ్చినా తమకు ఫోన్ చేస్తే స్పందిస్తామని గ్రామాలలో సైతం తమ నాయకులు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందిస్తారని పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కౌన్సిలర్లు మమ్మద్ నిషాద్ రఫీక్, చింతల సునీత రాజు, దున్నపోతుల రాజయ్య, ఆర్డీవో గంగయ్య, తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి మినపల ప్రకాష్ రావు అంతటి అన్నయ్య గౌడ్ సాయిరి మహేందర్ చిలుక సతీష్ వేగోళం అబ్బాయి గౌడ్ కల్లేపల్లి జానీ దామోదర్ రావు పొన్నాల రాములు మండల రమేష్ పొన్నం చంద్రయ్య గౌడ్ దాసరి సతీష్ పులి వెంకటేశం శ్రీనివాస్ తోపాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లతో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో కరీంనగర్‌కి ఐఐటీ మంజూరు చేయాలి

– విభజన హామీల అమలుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషి చేయాలి

– ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** కేంద్ర ప్రభుత్వం 23న ప్రవేశపెట్టే కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ కి రావాల్సిన విభజన హామీలు అమలు జరిగేలా కేంద్ర మంత్రి బండి సంజయ్ కేంద్రం పై ఒత్తిడి తేవాలని, విభజన హామీ చట్టం ప్రకారం కరీంనగర్ లో ఐఐటీ ఏర్పాటు చేయాలని విభజన హామీ చట్టంలో ఉన్న పది సంవత్సరాలు అయిన ఇప్పటికీ కరీంనగర్ లో ఐఐటీ ఏర్పాటు కాలేదని, కరీంనగర్ జిల్లాకి రావాల్సిన ట్రిపుల్ ఐటీ గతంలో కర్ణాటక రాయచూరుకి మంజూరు చేశారని, ఈ బడ్జెట్ లో కరీంనగర్ లో ఐఐటీ మంజూరు చేయాలని, గతంలో కరీంనగర్ జిల్లాకు సైన్స్ సెంటర్, స్థలం కూడా మంజూరు అయిన నిర్మాణ పనులు ఇప్పటికీ ప్రారంభం కాలేదని, శాతవాహన యూనివర్సిటీ కి న్యాక్ గుర్తింపు లేదని, శాతవాహన యూనివర్సిటీ కి 200కోట్ల నిధులు తీసుకురావాలని, పార్లమెంట్ పరిధిలో స్కిల్ డెవలప్ సెంటర్ ఏర్పాటు చేయాలని, కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని విద్యార్థి, నిరుద్యోగ యువతకు విద్య ,ఉపాధి అవకాశాలు స్థానికంగా దక్కేలా కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థలు, చిన్న, పెద్ద తరహా కంపెనీలు, పరిశ్రమలు కరీంనగర్ లో పార్లమెంటు పరిధిలో ఏర్పాటు అయ్యేలా బడ్జెట్ కేటాయింపుల్లో మంజూరు అయ్యేలా కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవ తీసుకోవాలని , తెలంగాణ విభజన హామీ చట్టం ప్రకారం తెలంగాణలో ప్రతి జిల్లాకో నవోదయ పాఠశాల, కేంద్రీయ విద్యాలయం, ఐఐటీ, ఐఐఎం లాంటి అనేక ఉన్నత విద్యాసంస్థల కేటాయింపులు చేయాలని విభజన హామీ చట్టం చెప్పిన ఇప్పటికీ అమలు కాలేదని విభజన హామీల అమలు జరిగేలా కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషి చేయాలని,కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో విద్యకు 10% నిధులు కేటాయించాలని, కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ విద్యార్థి,యువతకు న్యాయం చేయాలని మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు.

## నూతన ఎస్సై గణేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ముస్తాబాద్ కాంగ్రెస్ నాయకులు



**ముస్తాబాద్ జూలై 20(ప్రజాజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రానికి నూతనంగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై గణేష్ ని శనివారం ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. పుష్ప గుచ్ఛాన్ని అందించి శాలువాతో సన్మానం చేసినట్లు మండల పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు తెలిపారు. ముస్తాబాద్ మండలంలో శాంతి భద్రతలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ తరఫున అన్ని రకాలుగా పోలీస్ శాఖ వారికి సహకరిస్తామని, పార్టీలకు అతీతంగా న్యాయబద్ధంగా పనిచేయాలని మండల కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ సందర్భంగా ఎస్సై గణేష్ మాట్లాడుతూ న్యాయ పరిరక్షణకు మీ అందరి సహకారం అందించాలని వారికి తెలిపారు.నూతన ఎస్సై ని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు,కేకే వ్యవస్థాపక అధ్యక్షులు అరుట్ల మహేష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొమురయ్య,బీసీ సెల్ మండల అధ్యక్షులు శీల ప్రశాంత్,ఎన్ఎస్ యుఐ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ మిడిదొడ్డి భాను, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ విజయ్ రెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్ ఎదునూరి భానుచందర్, సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి,శ్రీను, పట్టణ ఉపాధ్యక్షుడు ఎద్దండి మహేందర్ రెడ్డి,బంధనకల్ గ్రామ అధ్యక్షుడు రంజిత్,ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ దేవాలయంలో గోరింటాకు వేడుకలు





**కోరుట్ల జులై 20 (ప్రజాజ్యోతి)** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ దేవాలయంలో ఆషాడ మాసం సందర్భంగా మహిళలందరూ గోరింటాకు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తమ పిల్లలు, పట్టణ ప్రజలు, ప్రతి ఒక్కరు ఆరోగ్యపరంగా, కుటుంబ పరంగా అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి మచ్చ కవిత, 33 వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి రుద్ర సుజాత,మధురిమ,కటుకం కవిత, చాప వందన, చింత రూపలత,అంజలి, లీలావతి, శశి కళ,ఆడేపు గీత,మమత, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూలో ట్రాలీ అసోసియేషన్ డ్రైవర్ల చేరిక

● జిల్లా అధ్యక్షుని సమక్షంలో 200 మంది చేరిక



**జమ్మికుంట,జూలై20( ప్రజా జ్యోతి):** జమ్మికుంట మండలంలోని ట్రాలీ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్ 200మంది సిఐటియు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పున్నం రవి సమక్షంలో చేరగా వారికి సిఐటియు కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పున్నం రవి మాట్లాడుతూ ట్రాలీ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్ కి ఓనర్స్ అభివృద్ధికి సిఐటియు తోడు ఉంటుందని భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం నుండి రోడ్డు టాక్సీ మినహాయింపులో ఇతర ట్రాన్స్పోర్ట్ టాక్సీ మినహాయింపులు పొందే విదంగా కలిసి పనిచేస్తామని తెలిపారు..ఈ కార్యక్రమంలో జమ్మికుంట ట్రాలీ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు మౌటమ్ రఘు, ఉప అధ్యక్షులు బత్తుల సతీష్, కుక్కల సతీష్,ప్రధాన కార్యదర్శి పులవేని కుమార్,క్యాషియర్ పర్లపల్లి పవన్, మాజీ అధ్యక్షుడు బండ మల్లయ్య, సలహాదారులు మాచినపల్లి రాజు,తిరుపతి, పోనగంటి విజయ్,పుదారి శ్రీధర్ లతో పాటు 200మంది డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ ఉపాధ్యాయురాలను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్



**సిరిసిల్ల: జూలై 20(ప్రజా జ్యోతి)** అధికారికంగా అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన ఓ ఉపాధ్యాయినిని సస్పెండ్ చేశారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు పరిశీలించారు. సెలవు విషయమై అధికారికంగా అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన రాధారాణి స్కూల్ అసిస్టెంట్(మ్యాథ్స్) టీచర్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు..

## పాఠశాలల పనివేళల మార్పును స్వాగతించిన ఉపాధ్యాయులు



**సిరిసిల్ల:జూలై 20(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత పాఠశాలల పనివేళలు ఉదయం 9 నుండి 4:15 వరకు మార్చడాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ పక్షాన స్వాగతిస్తున్నాం. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో ఒకే పనివేళల లు ఉండటం వల్ల విద్యార్థులకు, తల్లిదండ్రులకు చాలా అనుకూలంగా ఉంటుంది.ఒకే గ్రామంలో ఉన్న పి ఎస్, యు పి ఎస్, హై స్కూల్ లలో ప్రస్తుతం ఉన్న పనివేళల వల్ల తల్లిదండ్రులు, విద్యార్థులు చాలా ఇబ్బందులు పడేవారు. నూతన టైం టేబుల్ వల్ల పట్టణ ప్రాంతాల్లో ,రద్దీగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు కూడా ఉండవు. ఉదయం పూట 30 నిమిషాలు ముందుగా బడులు ప్రారంభం కావడం వల్ల విద్యార్థుల అభ్యసన స్థాయి మెరుగవుతుంది.ప్రభుత్వ నిర్ణయాన్ని టీఎస్ యుటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ పక్షాన స్వాగతిస్తున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాకాల శంకర్ గౌడ్ గుండమనేని మహేందర్ రావు.జిల్లా బాధ్యులు అంబటి రమేష్, పర్కాల రవీందర్, ఆడేపు శివకుమార్,పోలాస మల్లేష్,నసీరుద్దీన్, సమ్మయ్య ఉన్నారు.

## నిరుపేదలకు అండగా సీఎంఆర్ఎఫ్: డాక్టర్ మట్టా

393 మందికి 1.46కోట్లు పంపిణీ

సత్తుపల్లి జులై20 ప్రజా జ్యోతి ఆర్ సి.
నిరుపేదలకు అండగా సీఎంఆర్ఎఫ్ అండగా ఉందని కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. శనివారం క్యాంపు కార్యాలయం లో ఆయన నియోజకవర్గంలోని సత్తుపల్లి, వేంసూర్, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండలాల్లోని ప్రవేట్ హాస్పిటల్ వైద్యం



చేయించుకున్న 393 మందికి రూ 1.46 కోట్ల రూపాయలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలైన వాళ్ళు కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకుంటే వారికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని, నిరుపేదలను అన్ని విధాలు ఆదుకునేందుకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్కరు ఇబ్బంది పడకుండా ఉండేందుకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఒకేసారి పెద్ద మొత్తంలో పేదలకు చెక్కులు అందించడం ఎంతో ఆనందంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో చల్లగుండ్ల నరసింహారావు, కొప్పుల రమేష్, పువాళ్ల ఉమా, గాదె చెన్నారావు, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, వినుకొండ కృష్ణ, దోమ ఆనంద్, జక్కుల ప్రభాకర్, చల్లారి వెంకటేశ్వరరావు, పల్లె రామకృష్ణ, బేతిని శ్రీనివాసరావు, కమల్ పాష, లబ్ధిదారులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విపత్తుల పట్ల అప్రమత్తంగా ఉండండి: తాసిల్దార్

సత్తుపల్లి జులై20 ప్రజా జ్యోతి ఆర్ సి
విపత్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల అధికారులతో డిజాస్టర్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో సమావేశాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యోగేశ్వరరావు మాట్లాడుతూ గత



వారం నుంచి కురుస్తున్న వర్షాలకు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగాకుండా చూడాలన్నారు. ప్రతి అధికారి ఆయా శాఖల్లో ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, ట్రాన్స్ కో ఏఈలు శరత్, సుజాత, పంచాయతీ రాజ్ ఏఈ వెంకటేశ్వర్లు%ఓ% మున్సిపల్ కమిషనర్ రవిబాబు, ఎంపీవో కృష్ణ ,ఆర్ ఐ లు నరేష్, జానీ మియా తదితరులు ఉన్నారు.

## గిరిజన కుటుంబాలకు అండగా.... డాక్టర్ మట్టా,మధుబాబు.

సత్తుపల్లి జులై20 ప్రజా జ్యోతి. ఆర్.సి.
గత వారం రోజుల నుంచి ఎడతెరిపిలేని వర్షం కారణంగా మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల లోతట్టు ప్రాంతమైన గట్టు బజార్ లో ఉన్నటువంటి యానాదుల 10 కుటుంబాలు నీటి మునిగి ఇబ్బందులు పడుతుంటే చరవాణి ద్వారా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయా నంద్ కు సమాచారం ఇవ్వటంతో వెంటనే వారు దాసరి మధుమోహన్ రెడ్డి కి (మధుబాబు)సమాచారం



అందించారు. స్పందించిన మధుబాబు కాంగ్రెస్ యువసేన ఆధ్వర్యంలో ఆ కుటుంబాలకు రక్షణగా ఉండేందుకు ఎస్సీ హాస్టల్ వార్డెన్ కృష్ణ తో మాట్లాడి వారికి వర్షాభావం తగ్గేవరకు వారికి పునరావాసం కల్పించాలని కోరాగా వెంటనే అంగీకరించారు. ఆ కుటుంబాలను హాస్టల్లో ఉంచి వారికి ఏం కావాలన్నా అండగా నేను ఉంటానని మధుబాబు వారికి కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ గంగారం గ్రామంలో ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడవద్దని అందరికీ అండగా నేనుంటాను, కాంగ్రెస్ యువసేన ఉంటుందని ఎటువంటి ఇబ్బంది వున్నా సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన సభ్యులు ఉన్నారు.

## ఆర్మీ జవాన్ కు అధికారిక లాంచనాలతో అంత్యక్రియలు వైరా ఎమ్మెల్యే ఘన నివాళి

కారేపల్లి జులై 20 ప్రజాజ్యోతి:
అనారోగ్యంతో మృతి చెందిన ఆర్మీ జవాన్ తేజవత్ బాలాజీ అంత్యక్రియలు శనివారం స్వగ్రామైన సింగరేణి మండలం భాగ్యనగర్ తండాలో జరిగాయి.పారా మిలిటరీ ఇన్స్పెక్టర్ జి.దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో 10మంది హెడ్ కానిస్టేబుల్,5గురు కానిస్టేబుల్ లతో 15మంది జవాన్లు అధికారిక లాంచనాలతో వీడ్కోలు పలికారు.జవాన్ అంతక్రియల్లో ప్రజలు అత్యధికంగా పాల్గొని,వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భరతమాతకు సేవ చేసిన జవాన్ కు ఘనంగా వీడ్కోలు పలికారు.కాగా అంతకుముందు బాలాజీ మృతదేహాన్ని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సందర్శించి,పూల మాలలు వేసి,ఘన నివాళు లర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి,తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల ఎమ్మార్వో ఎస్. సంపత్ కుమార్,టిపిసిసి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల,మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్,సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, హీరోలాల్,నాయకులు రామ్మూర్తి నాయక్,భీముడు నాయక్,పెద్ద బోయిన ఉమాశంకర్,ధరావత్ వినోద్ నాయక్,ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి ప్రతాప్,ఎస్సీ అధ్యక్షుడు గోపాల్ నాయక్,మేదరి రాజా,స్థానిక,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నష్ట నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి.. ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు ..

క్షేత్ర స్థాయిలో అధికారయంత్రాంగం పనిచేయాలి..: ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు .

కొత్తగూడెం, జులై 20 , ప్రజాజ్యోతి :
వర్షాలు, వరదలతో ఎలాంటి నష్టం వాటిల్లకుండా, ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సూచించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా, నియోజకవర్గ స్థాయి, మండలస్థాయి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో వర్షాలు, వరదలపై శనివారం సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు పొంగి అనేక గ్రామాలకు రాకపోకలు స్తంభించే పరిస్థితి ఏర్పడిందని యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తంగా వ్యవహరించాలని, మున్సిపల్ శాఖ, పంచాయతిరాజ్ శాఖలు పారిశుద్ధ్యంపై ప్రత్యేక ద్రుష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ వైద్యశాలల్లో కావాల్సిన మందులు అందుబాటులో ఉంచాలని, ఆస్పత్రుల్లో విద్యుత్తు, నీటి సరఫరా, పారిశుధ్యం నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేదిలేదన్నారు. రోడ్ల వెంట నీరు నిల్వకుండా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ స్తంబాలు, వైర్లు నేల కూలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, శిథిలావస్థకు చేరిన స్తంభాల స్థానాల్లో కొత్త స్తంబాలు ఏర్పాటు చేయాలనీ, ప్రమాదాలు చోటుచేసుకోకుండా తక్షణమే చెట్లను తొలగించాలని





సూచించారు. వర్షాలకారణంగా నిర్వాసితులుగా మారిన కుటుంబాలు తదాచుకునేందుకు అన్ని సౌకర్యాలతో కూడిన పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని కోరారు. విద్యార్థులు రోగాలపాలుకాకుండా ప్రభుత్వ విద్యాసంస్థల ప్రాంగణాల్లో పారిశుద్ధ్యం మెరుగుపర్చాలని, మరుగుదొడ్లు, స్వచ్ఛమైన త్రాగునీరు ఏర్పాటు చేయాలని, పిల్లల తల్లిదండులతో సమావేశాలు నిర్వహిచి పరిశుభ్రతపై అవగాహనా కల్పించాలని సూచించారు. రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులకు సంబంధించి జరుగుతున్న పనులను వెంగవంతగా పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితిలో ఆత్యవసరంగా కావాల్సిన నిధులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసి సంబంధిత ఉన్నతాధికారులకు అందించాలని, నిధుల మంజూరుకు కృషిచేస్తానని చెప్పారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు లభిస్తాయని, సమస్యలను అధిగమించగలుగుతాయన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజలకు భరోసా కల్పించాలని సూచించారు. సమీక్ష సమావేశంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, డిఎస్పీ రెహామాన్, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, పి ఆర్ ఈ ఈ ఎస్ శ్రీనివాస్, డీఈవో వెంకటేశ్వర చారి, విద్యుత్శాఖ డిఈ నందయ్య, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివోలు, తహసీల్దార్లు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# రైతులందరికీ బేషరతుగా రుణమాఫీ చేయాలి

- వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాధం

పాల్వంచ, జూలై 20, ప్రజాజ్యోతి :
రాష్ట్రంలో వ్యవసాయ రుణం తీసుకున్న ప్రతి రైతుకి బేషరతుగా రుణమాఫీ చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాధం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం చంద్ర రాజేశ్వరరావు భవన్ లో జరిగిన రైతు సంఘం జిల్లా ఆఫీసు బ్యారర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చి అదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీని బ్యాంకులలో రుణం తీసుకున్న ప్రతి రైతుకూ వర్తింప చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు మంజూరు చేసి వారికి కూడా రుణమాఫీ చేయాలని, అలాగే రీషెడ్యూల్ చేసిన రుణాలకు కూడా మాఫీ వర్తింప చేయాలని కోరారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ చెప్పిన విధంగా రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి రైతన్న అప్పులు



ఊబిలోకి కూరుకోకుండ కాపాడాలి అన్నారు. అంబ సత్రం భూములు సాగు చేస్తున్న రైతులకు, పోడు భూముల రైతులు అందరికీకూడా వర్తింప చేయాలని, వ్యవసాయ ఉత్పత్తులను భద్రపరుచుకోవడానికి విస్తృతంగా వ్యవసాయ గిడ్డంగులని ఏర్పాటు చేయాలని, రైతుబంధు 15 ఎకరాల వరకు రైతులందరికీ వర్తింపజేయాలని, ఎరువుల ధరలు తగ్గించి రైతులను ఆదుకోవాలని కోరారు. యంత్ర లక్ష్మి పథకాన్ని పునరుద్ధరించి రైతులందరికీ సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లను తక్కువ రేటుకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. రెండు లక్షల పైన రుణం ఉన్న రైతులకు ముందుగా ఎక్కువగా ఉన్న రుణం చెల్లించమనే నిభందన ఎత్తివేయాలని కోరారు.జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా రైతు సంఘం గౌరవ అధ్యక్షులు ఏపూరి బ్రమ్మం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్, సలిగంటి శ్రీనివాస్, జిల్లా నాయకులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, గుగులోత్ రామచందర్, సపావత్ రవికుమార్, బొల్లోజు వేణు, కోటి నాగేశ్వరావు, భానోత్ నెహ్రూ, వాడే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్ష సూచన నేపథ్యంలో పోలీసు అధికారులు,సిబ్బంది ప్రజలను అప్రమత్తం చేస్తూ ఉండాలి : ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జులై 20, ప్రజాజ్యోతి:
తెలంగాణ వ్యాప్తంగా రాబోయే రెండు రోజుల్లో భారీ వర్ష సూచన




నేపథ్యంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని లోతట్టు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ వర్షాల కారణంగా వరదలు సంభవించే అన్ని ప్రదేశాలలో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. ఆజిల్లా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు వారిని అప్రమత్తం చేస్తూ ఉండాలని తెలియజేసారు.ఎగువన కురుస్తున్న అధిక వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది క్రమేపి పెరుగుతుందని, పరీవాహక ప్రాంతాల్లోని ముంపు ప్రభావిత లోతట్టు ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఇతర శాఖల సమన్వయంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో వరద నీటి ఉధృతితో రాకపోకలకు ఆటంకాలు కలుగుతున్న రహదారుల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి అట్టి ప్రదేశాలలో గస్తీని ముమ్మరం చేయడం జరిగిందన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దని విజ్ఞప్తి చేశారు.వర్షాల కారణంగా రోడ్లపై గుంతలు ఏర్పడి నీటితో నిండటం వలన,వాహనాల టైర్లు జారి రోడ్డు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుందని సూచించారు.విపత్తుల కాలంలో ప్రజలకు సేవలందించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉ ంటుందని తెలియజేసారు. ఆపదలో ఉన్నవారు డయల్ 100కు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను వినియోగించుకోవాలని కోరారు.ప్రజాహితార్థం పోలీసు వారు చేపట్టే చర్యలకు జిల్లా ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపు


ఆరు గ్యారెంటీ పథకాల అమలే ప్రభుత్వ లక్ష్యం.

సీతారామ ప్రాజెక్టు నీళ్లు సింగరేణి మండలనికి వస్తాయి.

గ్రామాలలో పరిశుభ్రత పాటించాలి.

వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్.

కారేపల్లి జూలై 20 ప్రజా జ్యోతి:
అర్హులైన ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ వర్తించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ రైతులకు



సమకూరుస్తుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో శనివారం మండల తాసిల్దార్ సంపత్ కుమార్ అధ్యక్షతన 14 మంది లబ్ధిదారులకు 14 లక్షల1624 రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి పది సంవత్సరాల్లో దశలవారీగా కొద్దిమందికే వర్తించిన ఆహామీ తీసుకున్న రుణాలు వడ్డీలకే సరిపోయిందని అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీని చేస్తుందని తెలిపారు. ఎవరైనా రైతులు భూములకు సంబంధించి సర్వే నెంబర్లలో స్వల్ప తేడాలు ఉంటే వాటిని గుర్తించి అందరి రైతులకు రుణమాఫీ వర్తించేలా చూడాలని ఎమ్మార్వో ,వ్యవసాయ అధికారులకు సూచించారు. ఇకపోతే పోడు భూములకు సంబంధించి బోర్లు వేసుకున్న రైతులకు ఆయా పంచాయతీలలో తీర్మానాల ఆమోదించి విద్యుత్తు మోటార్ల ఏర్పాటుకు సహకరించాలని అధికారులను కోరారు. ప్రభుత్వమే విద్యుత్ సౌకర్యంతో పాటు మోటార్లు అందజేస్తుందని గుర్తు చేశారు. ఇందిరమ్మ రాజ్యం అందించే క్రమంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతోపాటు సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రజలు తమకున్న ఇబ్బందులను పరిష్కరించుకునే క్రమంలో అధికారుల వద్దకు వస్తే సంయమనం పాటించి వాటిని పరిష్కరించే విధంగా ఉండాలని సూచించారు. అధికారులు ఎవరైనా టిఆర్ఎస్ సానుభూతి పనులు ఉంటే స్వచ్ఛందంగా ఈ మండలం నుంచి బదిలీ చేయించుకొని వెళ్లచ్చని సూచించారు. ఈ సమావేశంలోసీతారామ ప్రాజెక్టు నీళ్లు సింగరేణి మండలానికి రావాలి అని సొసైటీ డైరెక్టర్ సీనియర్ నాయకులు అడ్డగోడు ఐలయ్య ఎమ్మెల్యేకు సూచించారు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి సింగరేణి మండలానికి నీరు అందేలా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. వర్షాకాలం మొదలైంది గ్రామాలలో పంచాయతీ సెక్రటరీలు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాలలో శుభ్రత పాటించే విధంగా ప్రజలను చైతన్యం చేస్తూ గ్రామ పరిసర ప్రాంతంలో శుభ్రంగా ఉంచి అంటువ్యాధులు ప్రబలకుండా కృషి చేయాలని కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఎంపీపీ మాలోత్ శకుంతల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, ఎంపీటీసీ ఇమ్మడి రమాదేవి, ఇమ్మడి తిరుపతిరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, అడ్డగోడ ఐలయ్య, బానోతు రామ్మూర్తి నాయక్, మల్లెల నాగేశ్వరరావు, ధారావత్ వినోద్, మేధర (తోని) వీర ప్రతాప్, రాజా, ఎమ్మార్వో ఎస్. సంపత్ కుమార్, ఇన్చార్జ్ ఎంపీడీవో రమేష్, కారేపల్లి ఎస్సై ఎన్ రాజారాం, ఆర్ ఐ జార్జ్, ఎంపీ ఓ పర్వీన్ ఐసర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరికీ రుణాలు మాఫీ చేయాలి.

సొసైటీ చైర్మన్ దుగ్గినేనీ శ్రీనివాసరావు.


కారేపల్లి జూలై 20 ప్రజా జ్యోతి: సింగరేణి మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ సమావేశ మందిరంలో శనివారం మండల పరిధిలోని అర్హులైన కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో



చేక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కారేపల్లి సొసైటీ చైర్మన్ దుగ్గిని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సొసైటీ డైరెక్టర్లు తో కలిసి సింగరేణి మండల పరిధిలోని వ్యవసాయం చేసుకుంటు బ్యాంకులలో అప్పున్నటువంటి ప్రతి రైతు రుణం మాఫీ చేయాలని, పాసుబుక్కు ప్రామాణికంగా రైతుల రుణమాఫీ ప్రస్తుతం ప్రభుత్వం చేస్తుంది, దాని వలన పాసుబుక్కులు లేని రైతులు ఎందరో నష్టపోతున్నారని వారి రుణాలు మాఫీ కాక ఆందోళన చెందుతున్నారు. అందుకు వెంటనే ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని బ్యాంకులలో అప్పు ఉన్న ప్రతి రైతు రుణమాఫీ పథకం వర్తింపచేయాలని వారు ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఈ విషయం ప్రభుత్వ దృష్టి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

## ధరణి సహాయ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి జులై 20 ప్రజా జ్యోతి.
జిల్లాలోని రైతులకు ఇబ్బంది లేకుండా ధరణి సంబంధిత సమస్యల పరిష్కారం కోసం ధరణి సహాయ కేంద్రంను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ధరణి సహాయ కేంద్రమును శనివారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫిర్యాదు దరఖాస్తు



నమోదు పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వారం ప్రజావాణిలో భూ వివాదాలకు సంబంధించి, ధరణి సంబంధిత సమస్యల పైనే ఎక్కువ మంది బాధితులు వస్తుండడంతో వాటిని పరిష్కారించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. కలెక్టరేట్ లో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి ధరణిలో తమ సమస్యలకు సంబంధించి రైతులు దరఖాస్తు చేసుకునే సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సహాయ కేంద్రం లో సమాచారం అందిస్తామని తెలిపారు. రైతు సమస్య ను తెలుసుకొని, దానికి ఏఏ పద్దతిలో అప్లై చేయాలి, ఏయే ఆధారాలను అందించాలనే విషయాన్ని సిబ్బంది వివరిస్తారు. అలాగే అప్లికేషన్ రిజెక్ట్ కాకుండా రైతులు ప్రతి చిన్న పనికి పదే పదే అధికారుల చుట్టూ తిరగకుండా ఈ విధానాన్ని అమలుచేస్తున్నామని చెప్పారు. మీ సేవా కేంద్రాల ద్వారా రైతులు సరైన నమూనా లో దరఖాస్తు చేసుకోకపోవడం, దరఖాస్తుకు సంబంధించి సరైన ఆధారాలను చూపించక పోవడం వలన అధికారులు పరిశీలన సమయంలో వాటిని తిర్కరిస్తున్నారని దీంతో రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సి వస్తోందని, అందుకోసం దరఖాస్తు చేసే సమయంలోనే రైతులను సహాయం అందించేందుకు హెల్ప్ డెస్క్ లు ఉపయోగ పడుతాయని వివరించారు. ధరణి సహాయ కేంద్రంలో రైతులకు అందుబాటులో ఉండేలా కంప్యూటర్ ఆపరేటర్ ను నియమించామని, అప్లై చేసుకునే విధానంతో పాటు, దరఖాస్తు చేసుకున్న తర్వాత అప్లికేషన్ల స్థితిగతులను ను కూడా తెలుసుకోవచ్చని అన్నారు ఒకవేళ అప్లికేషన్ రిజెక్ట్ అయితే, ఎందుకు రిజెక్ట్ అయిందనే కారణం కూడా సిబ్బంది చెప్పుతారని కలెక్టర్ తెలిపారు.

## భాజాపా నిజాంపేట కమిటీల ఏర్పాటు

కుత్బుల్లాపూర్ జులై 20(ప్రజా జ్యోతి )

నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని నిజాంపేట కమిటీ మెంబర్లను నిజాంపేట అధ్యక్షుడు బిక్షపతి యాదవ్ ప్రకటించడం జరిగింది నిజాంపేట జనరల్ సెక్రెటరీగా



శ్రీనివాస్ పోలిశెట్టి ,సచిన్ మాలిక్ సెక్రెటరీగా కౌశిక్ నాయుడు, వంశీకృష్ణ ,జాయింట్ సెక్రెటరీగా బాబు చౌదరి ,బీజేవైఎం ప్రెసిడెంట్ నరసింహారెడ్డి ,మహిళా మోర్చా అధ్యక్షురాలుగా గాజుల సుజాతను ప్రకటించడం జరిగింది ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ పార్టీ నియమ నిబంధనలను అనుసరించి నిజాంపేటలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి అందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ అధ్యక్షుడు నరేంద్ర చౌదరి, బాచుపల్లి అధ్యక్షుడు ప్రసాద్ రాజ్ ,జిల్లా అధికార ప్రతినిధి చక్రధర్ ,బిల్డర్ సెల్ కన్వీనర్ పద్మ ప్రసాద్, ఓబిసి మోర్చా కార్యదర్శి రవి యాదవ్ మరియు ఇతర నాయకులు అశోక్ నాయక్ ,సంతోష్ గౌడ్ , ఉదయ్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

## నేడు ఉజ్జయినీ మహంకాళి బోనాలు

మొదటిపేజీ తరువాయి..

ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహిస్తుందని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే నగరవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో చెక్కుల పంపిణీ పూర్తయిందని, గతంలో ఎన్నడూ లేని విధంగా 10 శాతం అదనంగా కేటాయించినట్లు చెప్పారు. ఈనెల 28న లాల్‌దర్వాజా సింహవాహిని ఆలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాలిబండ అక్కన్న మాదన్న ఆలయంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, భాగ్యలక్ష్మి ఆలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయంలో మంత్రి దామోదర రాజనర్సింహ, మీరాలం మండి మహంకాళి ఆలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, సబ్జిమండి నల్లపోచమ్మ ఆలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సరూర్‌నగర్



ఎన్టీఆర్ నగర్‌లోని ఖిలా మైసమ్మ ఆలయంలో మంత్రి సీతక్క, నాచారం ఉప్పల్ మహంకాళి సహిత మహా కాళేశ్వర స్వామి ఆలయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని పేర్కొన్నారు. సికింద్రాబాద్ మహాకాళి బోనాల ఉత్సవాలకు హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని నిర్వాహకులు ఆహ్వానించారు. మహాకాళి జాతరకు ఏర్పాట్లు పూర్తయ్యాయని డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్ శుక్రవారం తెలిపారు. సుమారు 1500 మందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 400 సీసీ కెమెరాలతో పాటు మహాకాళి ఠాణాలో ప్రత్యేక జాయింట్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ఉజ్జయినీ మహాకాళి బోనాల ఉత్సవాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్టు గ్రేటర్ ఆర్టీసీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఆది, సోమవారాల్లో 24 డిపోల నుంచి సికింద్రాబాద్‌కు మొత్తం 175 బస్సులను నడుపుతున్నట్టు వెల్లడించింది. భక్తుల కోసం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశామని, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ – 99592 26147, జేబీఎస్ – 99592 26143, ఎంజీబీఎస్ – 99592 26130 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని వివరించారు.సికింద్రాబాద్‌లో ఈ నెల 21న బోనాల వేడుకల్లో పాల్గొనాలని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ ఆహ్వానించారు.ఈ మేరకు ఆయన ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌ను కలిశారు.

## 23నుంచి బడ్జెట్ సమావేశాలు

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. బ్జడెట్ సెషన్‌లో గ్యాప్ లేకుండా చూసేందుకు సీనియర్ అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర వార్షిక బ్జడెట్‌ను ఈ నెల 25న ప్రవేశపెట్టనున్నట్లు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు తెలిపారు. నోట్ ఆన్ డిమాండ్ రూపొందించి బ్జడెట్‌ను సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు, ముఖ్య కార్యదర్శులు సందీప్‌కుమార్



సుల్తానియా, నవీన్ మిట్టల్, శైలజా రామయ్యర్, కార్యదర్శులు రఘునందన్‌రావు, బుద్ధ ప్రకాష్ జ్యోతి, వి కరుణ, లోకేష్ కుమార్, సిఐపిఆర్ హనుమంతరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ నెల 23న ఉదయం 11 గంటలకు అసెంబ్లీ ప్రారంభం కానుంది. సభ ప్రారంభమైన వెంటనే ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ సీపీ రాధాకృష్ణణ్ ప్రసంగిస్తారు. మరోవైపు మండలి సమావేశాలు ఈ నెల 24న ప్రారంభం కానున్నాయి. మరోవైపు. ఈ నెల 25న తెలంగాణ కేబినెట్ భేటీ జరుగనుంది. అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఉదయం 9 గంటలకు కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో కేబినెట్ బ్జడెట్‌కు ఆమోదం తెలపనుంది. ఈ నెల 23 నుంచి ప్రారంభం కానున్న బ్జడెట్ సమావేశాలకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. శాసనసభ్యులు లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచరంతో సమాధానాలు పంపాలని ఆమె అధికారులను ఆదేశించారు. బడ్జెట్ సెషన్‌లో సమన్వయ లోపం గ్యాప్ లేకుండా చూసేందుకు సీనియర్ అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని సీఎస్ తెలిపారు. రాష్ట్ర వార్షిక బ్జడెట్‌ను ఈ నెల 25న ప్రవేశపెట్టనున్నట్లు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలిపారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనుంది. నోట్ ఆన్ డిమాండు మరియు రూపొందించి బ్జడెట్‌ను సిద్ధంగా ఉంచాలని, తద్వారా సభ్యులు దానిని పరిశీలించడానికి.. చర్చకు సంబంధించిన విషయాలను లేవనెత్తడానికి తగిన సమయం ఉంటుందని ఆయన అధికారులను కోరారు.

# వరద ఉధృతి

మొదటిపేజీ తరువాయి..

నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి 18,275 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. శ్రీరాంసాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 1091 అడుగులుకాగా ప్రస్తుతం 1066 అడుగుల వరకు నీరు చేరింది. ఎడతెరిపి లేకుండా కురుస్తోన్న కుండపోత వానలకు వాగులు, వంకలు పొంగిపొర్లు తున్నాయి. ప్రాజెక్టులు నిండు కుండలా మారాయి. నిన్న రాత్రి నుంచి వర్షం కురుస్తోనే ఉంది. అయితే ఈ వారాంతంలో తెలంగాణ రికార్డు వర్షపాతాన్ని నమోదు చేసింది. రెండ్రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించారు.

భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. పలు ప్రాంతాల్లో రోడ్లపై వరద నీరు ప్రవహిస్తుండడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోయింది. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ములుగు జిల్లాలోని వెంకటాపురంలో అత్యధికంగా 109 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చర్లలో 96.8 మి.మీ. వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఖమ్మం, మహబూబ్‌నగర్, మహబూబాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, కరీంనగర్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో 40 నుంచి 80 మి.మీ. వర్షపాతం నమోదైంది. వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ప్రధానంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, భూపాలపల్లి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. రాబోయే 18 గంటల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. భారీ వర్షాలపై వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు.

ఉత్తర తెలంగాణా లోని 11 జిల్లాలలో ఈనెల 20 , 21 తేదీలలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిందన్నారు.జూలై 20, 21 తేదీలలో 11 జిల్లాలకు ఆరంజ్ అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్లతో సీఎస్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి, కరీంనగర్, ములుగు, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, హన్మకొండ, జగిత్యాల, ఖమ్మం,కొత్తగూడెం, నిర్మల్ జిల్లాల్లో ఈరోజు, రేపు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ జిల్లాల కలెక్టర్లు ఏవిధమైన ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా సంబంధిత ప్రభుత్వ విభాగాలతో కలసి ముందు జాగ్రత చర్యలు తీసుకోవాలని తెలియచేశారు.

ప్రధానంగా వాగుల వద్ద తగు బందోబస్తును ఏర్పాటు చేసి, ప్రమాదకరంగా ప్రవహించే వాగులను ప్రజలు దాటకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ 11 జిల్లాల కలెక్టరేట్లలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలని, పోలీస్ తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలన్నారు. ఏ విధమైన సహాయం కావాలన్న రాష్ట్ర రాజధానికి ఏ సమయంలోనైనా సంప్రదించవచ్చునని ఆమె అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పెద్ద వాగుకు వచ్చిన ఆకస్మిక వరదల వల్ల చిక్కుకుపోయిన దాదాపు 40 మందికి ఏవిధమైన అపాయం జరుగకుండా వివిధ శాఖల సమన్వయంతో కాపాడినందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ను శాంతి కుమారి అభినందించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాకలో బానరి రాజు అనే వ్యక్తి వాగులో చేపల వేటకు వెళ్లి గల్లంతైనట్లు తెలుస్తోంది. పడవల సహాయంతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. పలుచోట్ల పత్తి, వరి చేళ్లు మునిగిపోయాయి. వరంగల్,



హన్మకొండ, జనగామ, మహబూబాబాద్ జిల్లాలో చెరువులు, కుంటలు వర్షపు నీటితో నిండిపోతున్నాయి. భారీ వర్షాలతో పెద్దపల్లి జిల్లా సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. రామగుండం రీజియన్ లో నాలుగు ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. దీంతో రోజుకు 80 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి బ్రేక్ పడింది. మంచిర్యాలలోని ఓపెన్ కాస్ట్ బొగ్గు గనులలో ఉత్పత్తి నిలిచిపోయింది. శ్రీరాంపూర్, ఇందారం, ఆర్కేపీ, మందమర్రి, ఖైరీగూడ గనుల్లోకి వర్షపు నీరు చేరడంతో 60వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి కి విఘాతం ఏర్పడింది. సంస్థకు 10 కోట్ల మేర నష్టం ఏర్పడినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగిపోర్లుతున్నాయి. పలు ప్రాజెక్టులకు వరద పోటెత్తింది. దీంతో ప్రాజెక్టులన్నీ నిండుకుండలా మారాయి. ఈ క్రమంలో ఆయా ప్రాజెక్టుల పరిధిలోని లోతట్టు ప్రాంతాలను అధికారులు అప్రమత్తం చేశారు.

భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుపోతోంది. ప్రస్తుతం గోదావరి నీటిమట్టం 31.5 గా ఉంది. దీంతో అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను అలర్ట్ చేశారు. మరోవైపు తాళిపేరు ప్రాజెక్టు 20 గేట్లు ఎత్తి 66,900 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ ప్రాంతాలైన తాళి పేరు ప్రాజెక్టు, పెరూరు వైపు నుంచి వరద నీరు రావడంతో నది నీటిమట్టం ఇంకా పెరుగుతుందని అధికారులు తెలుపుతున్నారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు జాలారులు నదివైపు వెళ్లొద్దని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ హెచ్చరికలు జారీ చేశారు. జిల్లాతో పాటు ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరికి వరద పోటెత్తింది. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేశారు. వరద ఇలాగే కొనసాగితే లోతట్టు ప్రాంతాలకు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం కనిపిస్తుంది. అల్పపీడన ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వచ్చే నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద నీరు చేరుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టు 1091 అడుగులు కాగా ప్రస్తుతం 1066.30 అడుగులుగా ఉంది. ఎస్సారెస్పీ నీటి నిల్వ సామర్థ్యం 80.5టీఎంసీలు అయితే వరద ప్రవహానికి ప్రస్తుతం 17.662 టీఎంసీలుగా ఉంది. ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలో శనివారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. చెరువులు, కుంటలు, ప్రాజెక్టుల్లోకి వరద నీరు చేరుతుంది. విద్యార్థులు పాఠశాలలకు , ఉద్యోగులు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పద్దారు.

జిల్లాలో ప్రధానమైన ముత్తడి వాగు ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరడంతో ప్రాజెక్టు నీటిమట్టం 275.85 మీటర్ల కు చేరింది. మరో రెండు మీటర్లు నీరు చేరితే ప్రాజెక్టు నిండుతుందని ఏఈ హరీష్ తెలిపారు. చర్ల మండలంలోని తాలిపేరు మధ్య తరహా ప్రాజెక్టులోకి శనివారం భారీగా వరద నీరు వచ్చి చేరింది. ఎగువ ప్రాంతమైన ఛత్తీస్‌గఢ్‌తోపాటు తెలంగాణలో కురిసిన భారీ వర్షాలకు ఈ జలాశయంలోకి వరద పోటెత్తింది. మరోవైపు.. ప్రాజెక్టు ఎగువ చింత వాగు, రొటింత వాగులు ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. దీంతో తాలిపేరులోకి వరద ప్రవాహం భారీగా పెరుగుతోంది. ప్రాజెక్టు 20 గేట్లు ఎత్తి దాదాపు 69 వేల క్యూసెక్కుల వరదను దిగువకు విడుదల చేస్తున్నారు. మరోపక్క పగిడివాగు ఉధృతంగా ప్రవహిస్తూ గోదావరికి పరుగులు పెడుతోంది. భారీ వర్షంతో మన్యంలో వాగులు వంకలు పొంగుతుండటంతో కీకారణ్య గ్రామాల నుంచి రాకపోకలు నిలిచిపోయాయి. గత మూడు రోజులుగా రామచంద్రపురం గ్రామం జలదిగ్బంధంలో చిక్కుకుంది. తాలిపేరు ప్రాజెక్టులో వరద పరిస్థితిని డీఈ తిరుపతి, ఏఈ ఉపేందర్ పర్యవేక్షిస్తున్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాలతో సీఐ రాజు వర్మ తాలిపేరు ప్రాజెక్టును సందర్శించి లోతట్టు ప్రాంతాల్లో వరద పరిస్థితిని సమీక్షిస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో గత రెండు రోజులుగా వర్షం కురుస్తోంది. హైదరాబాద్‌కు అతి భారీ వర్ష సూచన నేపథ్యంలో జీహెచ్ఎంసీ అప్రమత్తమైంది. నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జీహెచ్ఎంసీ అధికారులను అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాల్లో డీఆర్ఎఫ్‌టీంలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. శిధిలావస్థలో ఉన్న భవనాలలో ఉన్న వారిని తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్న చోట ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరం అయితేనే బయటకు వెళ్లాలని నగర వాసులకు విజ్ఞప్తి చేశారు. వర్షాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ డీఆర్ఎఫ్ టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేశారు.

## నిరుద్యోగ భృతిపై మోసం

మొదటిపేజీ తరువాయి..

పూర్తి చేయలేదో చెప్పాలి. గతంలో ప్రజల తీర్పును కాలరాసి కేసీఆర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను భారాసలో చేర్చుకున్నారు. రాష్ట్రంలో కేవలం జెండా మాత్రమే మారింది. ప్రజావాణి వినిపించడంలో భాజపా కృషి చేస్తుంది. గ్రూప్ 1 మెయిన్స్‌కు 1:50 కాకుండా 1:100 నిష్పత్తిలో ఎంపిక చేయాలి. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు గ్రూప్ 2లో 783 పోస్టులను 2000కు పెంచాలి. 1365 గ్రూప్ 3 పోస్టులను 3000కు పెంచాలి. హామీ ఇచ్చినట్లుగా 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ పక్రియను వెంటనే చేపట్టాలి. మెగా డీఎస్సీలో భాగంగా 25 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలి. నిరుద్యోగులకు వెంటనే రూ.4 వేల భృతిని విడుదల చేయాలి‘ అని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.




## నేడు ఢిల్లీకి సిఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి..

అధ్యక్షుడి ఎంపికపై హైకమాండ్‌తో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొన్ని నామినేటెడ్ పదవుల పంపకం పూర్తవ్వడంతో.. మిగిలిన పదవులు ఎవరెవరికి కేటాయించాలి.. పదవులు దక్కని సీనియర్లను ఎలా గౌరవించాలనే విషయంపై కూడా అధిష్టానంతో రేవంత్ చర్చించనున్నారు. మరోవైపు వరంగల్‌లో ఏర్పాటుచేయబోయే భారీ సభకు రాహుల్ గాంధీని ఆహ్వానించనున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతు రుణమాఫీ అమలు చేయడంతో రాహుల్‌తో సభ పెట్టిస్తే బాగుంటుందనే ఉద్దేశంలో రాష్ట్ర నాయకులు ఉన్నారు. ఈ విషయాన్ని హైకమాండ్‌కు రేవంత్ తెలియజేయనున్నారు. రెండు రోజుల పర్యటనలో పలువురు కేంద్రమంత్రులను



రేవంత్ రెడ్డి కలవనున్నారు. విభజన హామీల అమలుతో పాటు.. కొత్త రుణాలు, ప్రాజెక్టుల మంజూరుపై వివిధ శాఖల మంత్రులతో సమావేశమవుతారు. రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసే అవకాశం ఉంది. మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పలు ప్రాజెక్టులపై చర్చించనున్నారు. పెండింగ్ ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయాలని కోరనున్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున్ ఖర్గేతో పాటు రాహుల్ గాంధీని కలవనున్నారు. పార్టీకి సంబంధించిన అంశాలపై ఆయన చర్చించనున్నారు. ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడుస్తుండటంతో మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్‌తో చర్చించి.. ఎవరిని కొత్తగా మంత్రి వర్గంలోకి తీసుకోవాలనేదానిపై రేవంత్ చర్చలు జరిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులను వివరించడంతో పాటు.. చేరికల అంశం ఈ సమావేశంలో చర్చకు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా పీసీసీ చీఫ్ ఎంపికపై ప్రస్తుత ఢిల్లీ పర్యటనలో క్లారిటీ వచ్చే ఛాన్స్ ఉంది. గత ఢిల్లీ పర్యటనలోనే పీసీసీ చీఫ్ ఎంపికపై ఓ నిర్ణయానికి వచ్చినప్పటికీ.. పార్టీలో ఏకాభిప్రాయం రాకపోవడంతో పీసీసీ చీఫ్ ఎంపిక వాయిదాపడింది. ఈసారి మాత్రం కొత్త పీసీసీ చీఫ్ ఎంపికపై స్పష్టత రానున్నట్లు తెలుస్తోంది.

## మైక్రోసాఫ్ట్ విండోస్ సమస్యపై" స్పందించిన సత్యనాదెళ్ల

మొదటిపేజీ తరువాయి..

అప్‌డేట్ కారణంగా ప్రపంచ వ్యాప్తంగా కంప్యూటర్లలో సాంకేతిక సమస్య తలెత్తిందని తెలిపారు. సమస్యను గుర్తించి, దీనికి సంబంధించి క్రౌడ్ స్ట్రైక్ తో కలిసి పనిచేస్తున్నామన్నారు. వినియోగదారులకు అవసరమైన సాంకేతిక సహాయం, మద్దతు సమకూర్చేలా,సిస్టంలను సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని సత్య నాదెళ్ల వివరించారు. కాగా, మైక్రోసాఫ్ట్365 యాప్స్అండ్ సర్వీసెస్‌లో తలెత్తిన సాంకేతిక సమస్యకారణంగా ప్రపంచవ్యాప్తంగా విమానా శ్రయాలు, బ్యాంకులు, మీడియా సంస్థల కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. వివిధ దేశాల్లో మైక్రోసాఫ్ట్ 365ను ఉపయోగిస్తున్న అనేక సంస్థలకు తమ కంప్యూటర్లను యాక్సెస్ చేసే వీలు లేకుండా పోయింది. ఫలితంగా శుక్రవారం కార్యకలాపాలన్నీ నిలిచిపోయాయి.

### టెలికమ్యూనికేషన్,బ్యాంకింగ్ మీడియా రంగాలపై ఈ ప్రభావం

విమానయాన సంస్థలు, టెలికమ్యూనికేషన్, బ్యాంకింగ్, మీడియా రంగాలపై ఈ ప్రభావం ఎక్కువగా ఉంది. అమెరికన్ ఎయిర్‌లైన్స్, డెల్టా వంటి విమానయాన సంస్థలతోపాటు వీసా, ఏడీటీ సెక్యూరిటీ, అమెజాన్ వంటి దిగ్గజ సంస్థలుమైక్రోసాఫ్ట్ సర్వర్లలోసాంకేతిక సమస్యకారణంగా ఇబ్బందిపడ్డాయి. ఆస్ట్రేలియాలో ప్రధాన మీడియా సంస్థలైన ఏబీసీ, స్కై న్యూస్ టీవీ, రేడియో ప్రసారాలు కూడా నిలిచిపోయాయి. ప్రపంచవ్యాప్తంగా వేర్వేరు విమానాశ్రయాల్లో ప్రయాణికులకు బోర్డింగ్ పాస్‌లు జారీ సహా ఇతర సేవలు అందించడానికి వీలు లేకుండా పోయింది. ఫలితంగా మాన్యువల్‌గా బోర్డింగ్ పాస్‌లు జారీ చేయాల్సి రాగా, ప్రయాణాలు ఆలస్యమయ్యాయి. భారత్ లోని విమానాశ్రయాల్లోనూ ఇదే పరిస్థితి కనిపించింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో నెటిజన్లు విండోస్ సమస్యపై మీమ్స్ చేస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రముఖ వ్యాపారవేత్తలు కూడా ఈ సమస్యపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

## రుణమాఫీపై ఆందోళన వద్దు

మొదటిపేజీ తరువాయి..

రుణమాఫీపై రైతులకు ఎవరికి అనుమానాలు ఉన్నా క్లార్టీ÷ ఇస్తామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం జూలై 18న రూ.లక్ష వరకు రుణమాఫీ చేసిన సంగతి తెలిసిందే. రేషన్ కార్డుతో సంబంధం లేకుండా అర్హులైన 11 లక్షల 50 వేల మంది రైతులకు 6098 కోట్లు రైతుల ఖాతాలో జమ చేసింది. లక్షన్నర వరకు జూలై 30 వరకు లక్షన్నర నుంచి రెండు లక్షల రుణాలు ఉన్న రైతులకు ఆగస్టు 15 లోపు రుణమాఫీ పూర్తి చేస్తామని సీఎం రేవంత్ చెప్పిన సంగతి తెలిసిందే.



## పాఠశాల పనివేళల్లో మార్పులు

మొదటిపేజీ తరువాయి..

ఉన్నత పాఠశాలలు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు పని చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ స్కూల్స్ యథావిధిగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు కొనసాగుతాయని విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారు. ఇక హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో కూడా యథావిధిగా ఉదయం 8.45 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పాఠశాలల నిర్వహణ కొనసాగనున్నట్లు స్పష్టం చేశారు.



## కులగణనతో సామాజిక విభజన

### ఇందులో అనేక సమస్యలు ఉన్నాయి

### కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్

న్యూఢిల్లీ,జూలై20: దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన నిర్వహించాలని కొంతకాలంగా ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే కులగణనపై స్పందించిన కేంద్రమంత్రి, లోక్ జనశక్తి పార్టీ అధ్యక్షుడు చిరాగ్ పాసవాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దేశంలో కులగణన చేపట్టేందుకు మద్దతు తెలిపారు. కానీ, అది సమాజ విభజనకు దారి తీస్తుందన్నారు. అందుకే వాటి సమాచారాన్ని బహిర్గతం చేయకూడదని హెచ్చరించారు. కమ్యూనిటీ ఆధారిత అభివృద్ధి పథకాలకు నిధుల కేటాయింపు కోసం నిర్దిష్ట డేటా తరచూ అవసరమవుతోంది. న్యాయపరమైన సమస్యలను పరిష్కరించడంలోనూ ఈ డేటా ఉపయోగపడుతుంది. కులగణన నిర్వహించడం అవసరమే. కానీ, ఇందులో కొన్ని సమస్యలు కూడా ఉన్నాయి. కులగణన ద్వారా సమాజంలో విభజన ఏర్పడే అవకాశం లేకపోలేదు. కాబట్టి ఈ గణాంకాలను బయటకు తీసుకురావడం అంత మంచిది కాదు. ఎన్డీయే ప్రభుత్వంలో దీనిపై ఇప్పటివరకు ఎలాంటి చర్చ జరగలేదని విలేకరుల సమావేశంలో చిరాగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని భారత్‌లో చూడవచ్చు. కానీ, ఛత్తీస్‌గఢ్‌లో కనుక చూస్తే కొందరు ఆదివాసీలు వీటికి దూరంగా ఉంటున్నారు. అలాంటి వారందరినీ ఒకే గొడుగు కిందకి తీసుకురాగలమా? కులగణనకు ముందు ఒక ముసాయిదా తీసుకురావాల్సి ఉంటుంది. దాన్ని పరిశీలించి కీలక నిర్ణయాలు తీసుకోవాలి. అది వచ్చేంత వరకు నేనేమీ మాట్లాడలేను అని పేర్కొన్నారు. దేశంలో కులగణన చేపట్టాలని ప్రతిపక్షాలు కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై ఇంతవరకు మోదీ సర్కార్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ క్రమంలోనే కేంద్రమంత్రి చిరాగ్ పాసవాన్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967